
'ప్రతి రైతూ వాణిజ్యవేత్తగా మారాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 253

ఆదివారం 4-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించి
రాష్ట్రపతి హోదాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలిసారిగా విచ్చేస్తున్న

భారత రాష్ట్రపతి
గౌరవ శ్రీమతి. ద్రౌపది ముర్ము గారికి
స్వాగతం.. సుస్వాగతం..!


గౌరవ శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి


గౌరవ శ్రీమతి. ద్రౌపది ముర్ము
భారత రాష్ట్రపతి

డిసెంబర్ 4-5 తేదీల్లో
విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి లలో
గౌరవ రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము గారి పర్యటన..

పౌర సన్మానం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా పోరంకిలో మురళీ కన్వెన్షన్ హాల్ నందు
4 డిసెంబర్, 2022 ఉ॥ 11.30 గంటలకు గౌరవ రాష్ట్రపతి గారికి పౌర సన్మానం..

విశాఖపట్నంలో 4 డిసెంబరు, 2022 సా॥ 4.40 గం॥ నుండి 6.20 గం॥ వరకు
నౌకాదళ విన్యాసాలు తిలకించడంతో పాటు వర్చువల్ విధానంలో వివిధ ప్రాజెక్టుల
ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేయనున్న గౌరవ రాష్ట్రపతి ..

ప్రారంభోత్సవాలు

కర్నూలు జిల్లాలో నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్ (NOAR)

NH-340 పై 60 కి.మీల మేర రాయచోటి - అంగల్లు సెక్షన్ జాతీయ రహదారి

NH-205 పై నాలుగు లేన్ల ఆర్వోబీ మరియు అప్రోచ్ రోడ్డు

NH-44 పై కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో స్లిప్ రోడ్లు,
సర్వీస్ రోడ్లతో పాటు ఆరు లేన్ల ఫ్లై ఓవర్ల నిర్మాణాలు..

4 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్
(ఈస్ట్ గోదావరి-2, వెస్ట్ గోదావరి-1, విజయనగరం-1)

శంకుస్థాపన

NH-342 (ముదిగుబ్బ - పుట్టపర్తి) రహదారి విస్తరణ (రెండు లైన్ల) పనులకు భూమి పూజ

విశాఖపట్నం తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో
4 డిసెంబర్, 2022 సా॥ 6.30 గంటలకు జరిగే
నౌకాదళ దినోత్సవంలో ముఖ్య అతిథిగా గౌరవ రాష్ట్రపతి..

తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 5 డిసెంబర్, 2022
ఉ॥ 10.50 గంటలకు విద్యార్థులు, అధ్యాపకులు, పొదుపు సంఘాల
మహిళలు, మహిళా విజేతలతో గౌరవ రాష్ట్రపతి ముఖాముఖి..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గమనిక: ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

భారతదేశంలో అత్యంత శక్తిమంతమైన మహిళల్లో ఒకరుగా పేరొందారు భైరవి జానీ. లాజిస్టిక్ సప్లై చైన్ వ్యవస్థాపకురాలైన భైరవి జానీ దేశం అంతటా పద్ధెనిమిది వేల కిలోమీటర్లకు పైగా పర్యటించి, తన అనుభవాలతోపాటు, ఎంతోమంది అభిప్రాయాలను పొందుపరిచి, 'హైవే టు స్వదేశ్' పేరుతో పుస్తకంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన భైరవి జానీ మనదేశంలోనే సూపర్ శక్తి ఉందంటూ తన పర్యటన విశేషాలను, అనుభవాలను పంచుకున్నారు.



మనలోనే సూపర్ శక్తి

''భారతదేశపు నాగరికతపై దృష్టి సారించినప్పుడు మనవారిలో ఉన్న సూపర్ పవర్స్ ఏంటో అర్థమైంది. నాగాలాండ్‌లోని మారుమూల ప్రాంతాల నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు, దక్కన్ పీఠభూమిలోని వివిధ ప్రాంతాలన్నీ 51 రోజుల పాటు 18,181 కిలోమీటర్లు ప్రయాణించాను. వీటితోపాటు రెండు దశాబ్దాల కాలంలో దేశవ్యాప్తంగా చేసిన వివిధ ప్రయాణాలలో పరిశీలనల విశ్లేషణ కూడా ఇందుకు దోహదపడింది.

స్వయంగా తెలుసుకుని...

2014లో ఒక రోజు రోడ్ ట్రిప్‌లో ఉన్నప్పుడు దేశ ఆర్థికాభివృద్ధిపై సమగ్ర పుస్తకం తీసుకురావాలనే ఆలోచన వచ్చింది. అప్పటి నుంచే నా వ్యాపార పనులతో పాటు రోడ్ ట్రిప్స్ కూడా ప్లాన్ చేసుకునేదాన్ని. అన్ని చోట్లా ప్రజల జీవన స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నాను. చాలా భిన్నమైన పరిస్థితులు, అతి సాధారణ విషయాలు కూడా స్వయంగా చూసి తెలుసుకున్నాను.



అలాగే, పెద్ద యెత్తున వ్యాపారాలు చేస్తున్న వారినీ కలిశాను. హిమాలయాల్లో ఉన్న భిన్న కమ్యూనిటీ ప్రజలను కలుసుకున్నాను. వారి సామాజిక, ఆర్థిక, అభివృద్ధి స్థితిగతులన్నింటిపైన ఒక అవగాహన తెచ్చుకున్నాను. కోవిడ్ లాక్‌డౌన్ టైమ్‌లో ఈ పుస్తకం రాయడం ప్రారంభించాను.

హైదరాబాద్ విషయాలనూ ఇందులో పొందుపరిచాను. ఇక్కడి వంటకాలు, దుస్తులు, భాష,. సాహిత్యం, కళలు, ఆర్కిటెక్చర్, పండగలు, వ్యాపారం.. ప్రతిదీ సమ్మేళన సంస్కృతిగా ఉంటుంది. పాత నగరం నుంచి ఇప్పుడు ఆధునిక మహానగరంగా టెక్నాలజీ హబ్‌గా మారింది. ఇదంతా ప్రజల విజ్ఞానశక్తి, వ్యాపార శక్తిని సూచిస్తుంది. 'హైవే టు స్వదేశ్' అనేది భారతదేశంలోని పన్నెండు సూపర్ పవర్‌లకు అద్భుతమైన ప్రతిబింబం అని చెప్పవచ్చు.

1896లో స్థాపించిన ఎస్.సి.ఏ. గ్రూప్ ఆఫ్ కంపెనీలకు దశాబ్ద కాలం నుంచి చైర్‌పర్సన్‌గా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందిస్తోంది భైరవి. ఈ క్రమంలో అనేక వెంచర్లను ప్రారంభించడంతో పాటు వాటిని అభివృద్ధి చేస్తూ వచ్చారు. ముంబై వాసి అయిన భైరవి జానీ యుఎస్‌ఎలో చదివి, అక్కడే వ్యాపారలావాదేవీలు కొనసాగించి 2001లో తన స్వంత వెంచర్‌ను ప్రారంభించేందుకు భారతదేశానికి తిరిగి వచ్చారు. దేశ, విదేశాల్లో బిజినెస్ ఉమన్‌గా తన సత్తా చాటుతున్నారు. శిక్షణ పొందిన శాస్త్రీయ నృత్యకారిణిగానూ ఆమెకు పేరుంది. హిమాలయాల్లో ఉన్న వివిధ కమ్యూనిటీ ప్రజలకు స్థిరమైన జీవనోపాధిని సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

సమయపాలన

చాలా మంది 'మీరు 20 వేర్వేరు కంపెనీలలో బోర్డు మెంబర్‌గా ఉండి, ట్రావెలర్‌గా, రచయితగా సమయాన్ని ఎలా సర్దుబాటు చేసుకుంటున్నారు' అని అడుగుతుంటారు. ఏదైనా పని ప్రారంభించాలనుకున్నప్పుడు, ఆ పని పూర్తిచేయనిదే నాకు నిద్ర పట్టదు. నేను తిరిగిన నేల, అక్కడి ప్రజల అనుభవాలను తెలుసుకుంటున్నప్పుడు జరిగింది అదే. టైమ్ విషయంలో చాలా కచ్చితమైన నిర్ణయం ఉంటుంది. రాజు అయినా కూలీ అయినా మనకు ఉండేది 24 గంటలు మాత్రమే. అందుకనే సమయాన్ని పనులవారీగా విభజించుకొని, ప్లాన్ చేసుకుంటాను. ముందుగా ఏ పని ముఖ్యమో దానిపైనే దృష్టి పెడతాను. ప్రతి విషయంలో ముందే ప్లానింగ్‌తో ఉంటాను. అనుకున్న సమయానికల్లా పనులు పూర్తి చేస్తాను. కుటుంబం, వ్యాపారం, రచనలు .. ఇలా టైమ్‌ని విభజించుకుంటాను.

రోడ్ ట్రిప్స్..

మన దేశం చాలా అందమైనది. ఎంతో విజ్ఞానం ఇక్కడ ప్రజల మధ్య, సంస్కృతుల్లో భాగంగా ఉంది. ప్రతిచోటా ఆసక్తికరమైన కథనాలెన్నో. ఈ దేశంలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం, కంపెనీ, ఏదో ఒక దానిపైన ఆధారపడకుండా ప్రజలు తమ మధ్య ఉన్న సూపర్ పవర్స్‌పై నమ్మకంతో ముందడుగు వేయాలి. మనకి మనమే ఒక అద్భుతమైనవారిగా విశ్వసిస్తే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చు. రోడ్డు ట్రిప్స్‌లో పాల్గొనాలి. జనంతో మాట్లాడాలి. దేశం అభివృద్ధికి సంబంధించి లోతైన విశ్లేషణ చేసి, అందులో మనకున్న కలల సాధనకు కృషి చేయాలి' అని వివరించారు భైరవి జానీ.

– నిర్మలారెడ్డి

హెయిర్ టిప్

కీర దోసకాయను తొక్కతీసి సన్నగా తురిమి జ్యూస్ తియ్యాలి. జ్యూస్‌ను జుట్టు కుదుళ్ల నుంచి చివర్లవరకు పట్టించి మర్దన చేయాలి. గంట తరువాత సాధారణ షాంపుతో కడిగేయాలి. కీరా జ్యూస్‌లోని యాంటీ ఆక్సి డెంట్స్,



విటమిన్ కే జుట్టు రాలడాన్ని తగ్గించి, పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. విటమిన్ ఏ సెబమ్ ఉత్పత్తిని పెంచి జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతుంది. పొటాషియం, జింక్, మ్యాంగనీస్, పాంతోనిక్ యాసిడ్స్ కురులను దృఢంగా మారుస్తాయి.

కిచెన్ టిప్స్



- కర్బూజ లేదా మస్క్ మిలన్ విత్తనాలను పడేసి ముక్కలు తింటుంటాం. ఈ గింజల్లో ఖనిజ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గింజలను కడిగి ఎండబెట్టి పొడి చేసి కూరల్లో గ్రేవీకోసం వాడుకోవచ్చు. ఇలా వాడుకోవడం వల్ల గింజలు వ్యర్థం కావు. శరీరానికి మంచి పోషకాలు అందుతాయి.



- మైక్రోవేవ్ లోపల రకరకాల ఆహార పదార్థాలు అంటుకుని ఉంటాయి. అవి తొందరగా పోవు. వాటికో చిట్కా ఉంది. ఒకటిన్నర కప్పు నీటిలో పదిహేను చుక్కలు లెమన్ ఆయిల్ వేయండి. ఈ మిశ్రమాన్ని మైక్రోవేవ్ సేఫ్ బౌల్‌లో వేసి పది నిమిషాలు మైక్రోవేవ్ చేయండి. ఆ స్టీమ్‌ని మైక్రోవేవ్ లోపలి గోడలి మీద తగిలేవరకు ఉంచి ఆ తర్వాత ఓవెన్ ఆఫ్ చేసేయండి. లోపల అతుక్కుని ఉన్న ఆహార పదార్థాల తునకలు ఇప్పుడు మెత్తగా అవుతాయి. ఆ తరువాత మామూలుగా స్పాంజ్‌తో క్లీన్ చేసేయవచ్చు.

ప్రపంచంలో ఉచితంగా దొరికే విలువైన ఔషధం ఏమిటో తెలుసా? నవ్వు! నవ్వా?! అని హాశ్చర్యపడకండి. ఇది నిజం. ఒక్కసారి నవ్వి చూడండి. మీలో ఉన్న 'టెన్షన్' 'ఒత్తిడి' 'బాధ' అనే మహా సముద్రాలు చుక్క నీరు లేకుండా ఎండిపోతాయి. మనసు హాయిగా ఆకాశంలో తేలిపోతుంటుంది. వెయ్యి ఏనుగుల బలం ఉచితంగా మన ఒంట్లోకి వచ్చి చేరుతుంది. నవ్వే వాళ్లు-నవ్వించే వాళ్లు అనేది ఒకప్పటి మాట. అయితే చెన్నైలోని 'ది హిస్టీరికల్'లాంటి క్లబ్‌లు ఇద్దరి మధ్య ఉన్న రేఖను తొలగించాయి. ఇక్కడ అందరూ నవ్వించేవాళ్లే. నవ్వులను హాయిగా ఆస్వాదించేవాళ్లే!

స్వజన

ఒక్కసారి నవ్వండి ఇక నవ్విస్తూనే ఉంటారు!



నవరత్నాల గనులు: 'ది హిస్టీరికల్ క్లబ్' సభ్యులు

చెన్నైలోని ఫస్ట్ ఆల్–ఉమెన్ ఇంప్రొవైజేషన్ థియేటర్ 'ది హిస్టీరికల్' ప్రత్యేకత ఏమిటంటే ప్రేక్షకులు నవ్వడంతోపాటు నవ్వించేలా చేయడం. ప్రేక్షకులు ఒక ఐడియా చెబితే దాని నుంచి ఆశువుగా హాస్యాన్ని పుట్టిస్తారు. ఇది మాత్రమే కాదు ఫన్–యాక్టివిటీస్ కూడా ఉంటాయి. ఉదా: స్పిన్ ఏ యాన్–ఒక పదం చెబితే దాన్ని నుంచి సన్నివేశాలను, హాస్యాన్ని సృష్టించడం. జిప్ జాప్ జోప్–ప్లేయర్స్ తమలో అపారమైన శక్తి ఉందని నమ్ముతుంటారు. దాన్ని ఇతరులకు పంచి, ఇలా చెయ్యి... అని చెబుతుంటారు. డబుల్ ఎండో మెంట్–మూజో ప్లేయర్‌కు ఏం చెప్పాలనేది ఇద్దరు ప్లేయర్స్ రహస్యంగా మాట్లాడుకుంటారు.

'ది హిస్టీరికల్ క్లబ్' అనేది శాలిని విజయకుమార్ మానసపుత్రిక. ఒకప్పుడు చెన్నైలోని 'హాఫ్–బాయిల్డ్ ఇంక్' ఇంప్రూవ్ కామెడీ గ్రూప్‌లో పనిచేసింది. ఆ గ్రూపులో తానొక్కరే మహిళ.

'కామెడీ ఫీల్డ్‌లోకి ఎంతో మంది మహిళలు రావాలనే కోరికతో ది హిస్టీరికల్ క్లబ్‌ను ప్రారంభించాను. స్త్రీలలో సహజంగా నవ్వించే గుణం ఉంటుంది. అయితే ఆ ప్రతిభను తమ సన్నిహితుల దగ్గర మాత్రమే ప్రదర్శిస్తారు. అంతర్జాతీయ, దేశీయ క్లబ్‌ల నుంచి స్ఫూర్తి పొంది ప్రారంభించిన 'ది హిస్టీరికల్' మా నమ్మకాన్ని నిలబెట్టింది' అంటుంది శాలిని.

శాలిని మొదట తన ఐడియాను నటుడు కార్తీక్‌తో పంచుకున్నప్పుడు 'బాగుంటుంది' అని ప్రోత్సహించాడు. ఆ తరువాత అమృత శ్రీనివాసన్‌తో కలిసి, మన దేశంలోనే పెద్దదైన 'ఇవమ్' స్టాండప్–కామెడీ మూమెంట్ సహకారంతో 'ఫీల్ ఫ్రీ టూ బీ ఫన్నీ' కామెడీ క్యాంపెయిన్ ప్రారంభించింది. దీని ద్వారా 'ది హిస్టీరికల్ క్లబ్'కు అవసరమైన పదమూడుమంది మహిళలను ఎంపిక చేసుకున్నారు.

> మనసుకు ఉల్లాసాన్ని ఇచ్చిన కార్యక్రమం ఇది. ఎలాంటి ఒత్తిడి లేకుండా మన ఐడియాలు పంచుకోవచ్చు. అవి నవ్వుల పువ్వులవ్వడం చూడవచ్చు.

'ఇంప్రొవైజేషనల్ థియేటర్ లేదా ఇంప్రూవ్ అనేది కామెడీలోని సబ్ జానర్. చిన్న స్టోరీ లైన్ చెబితే అప్పటికప్పుడు హాస్యాన్ని పుట్టించే కళ. మనలోని సృజనాత్మకశక్తులను ప్రదర్శించడానికి వేదిక' అంటుంది 'ది హిస్టీరికల్' సభ్యులలో ఒకరైన జిక్కీ నాయర్.

'నవ్వేపోదాం' అని ప్రేక్షకులుగా వచ్చిన వాళ్లు ఇతరులను నవ్వించడం అనేది అంత తేలిగ్గా ఏమీ జరగదు. మొదట బిడియ పడతారు. వాతావరణానికి అలవాటుపడతారు. ఆ తరువాత ఆత్మవిశ్వాసంతో తమలోని సృజనకు రెక్కలు ఇస్తారు. హాయిగా నవ్విస్తారు.

'ఇప్పుడు ఉన్న సభ్యులతో మాత్రమే సంతృప్తి పడడం లేదు. ఇంకా ఎక్కువమంది సభ్యులు భాగమయ్యేలా కృషి చేస్తాం' అంటుంది శాలిని.

'ది హిస్టీరికల్ లక్ష్యం ఒకటే... ఇందులో చేరిన సభ్యులు తమలోని బిడియాలు, భయాలను పక్కనపెట్టి సౌకర్యంగా ఉండాలి. నవ్వడంతో పాటు నవ్వించాలి కూడా' అంటుంది జిక్కీ నాయర్.

'మనసుకు ఉల్లాసాన్ని ఇచ్చిన కార్యక్రమం ఇది. ఎలాంటి ఒత్తిడి లేకుండా మన ఐడియాలు పంచుకోవచ్చు. అవి నవ్వుల పువ్వులవ్వడం చూడవచ్చు' అంటుంది 'ది హిస్టీరికల్' కార్యక్రమంలో పాల్గొన్న సుచిత్ర శంకరన్.

హెల్త్

ఆల్కహాలిక్ లివర్ డిసీజెస్!



ఆల్క హాల్!

ఇటీవల చాలా మంది యువత ఆల్కహాలిక్ లివర్ డిసీజ్ బారిన పడుతోంది. ఆల్కహాల్ ఓ రిస్కీ ఫ్యాషన్ అనే అవగాహన వారిలో లోపించింది. ఫలితంగా చాలామంది ఫ్యాటీలివర్, లివర్ ఇన్‌ఫ్లమేషన్, స్కార్‌డ్ లివర్, లివర్ సిర్రోసిస్ లాంటి 'ఆల్కహాలిక్ కాలేయ వ్యాధుల' బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆల్కహాలిక్ లివర్ డిసీజెస్‌పై ఓ అవగాహన కథనం.

కాలేయం చాలా కీలకమైన అవయవం. జీర్ణక్రియకు దోహదం చేయడంతో జీర్ణప్రక్రియకు అవసరమైన కొన్ని ఎంజైములను స్రవింపజేస్తుంది. దేహంలోకి ప్రవేశించిన విషాలను విరిచేసి, వాటిని బయటకు పంపడానికి శ్రమించే అవయవం కాలేయం. ఆల్కహాల్ దాదాపు విషంతో సమానం. దాన్ని నెలలు, ఏళ్ల పాటు తీసుకుంటుంటే కాలేయం కొన్ని మార్పులకు లోనవుతుంది. ఫ్యాటీలివర్, లివర్ ఇన్‌ఫ్లమేషన్, సిర్రోసిస్, కొన్నిసార్లు కాలేయంపైన ఓ గాటు పడ్డట్టుగా స్కారింగ్ జరిగి, కాలేయం ఫెయిలవుతుంది. ఇది ప్రాణాపాయానికి, మరణానికి దారితీసే పరిణామం. ఆల్కహాల్ కారణంగా కాలేయానికి వచ్చే ఫ్యాటీలివర్, ఇన్‌ఫ్లమేషన్, సిర్రోసిస్‌ల గురించి తెలుసుకుందాం.

ఫ్యాటీలివర్

ఆహారంలో చక్కెర మోతాదు పెరుగుతున్న కొద్దీ అవి కాలేయంలో నిల్వ అవుతాయి. శక్తిగా మార్చుకున్న చక్కెర మినహా మిగతాది కొవ్వుగా మారుతుంది. ఆల్కహాల్ తీసుకునేవారిలో ఈ చర్య బాగా వేగవంతమవుతుంది. దాంతో కాలేయ కణాలు కొవ్వు పేరుకున్నట్లుగా అయిపోతాయి. ఈ కండిషన్‌ను ఫ్యాటీలివర్ అంటారు. ఫ్యాటీలివర్‌లో మూడు దశలుంటాయి.

- **మొదటి దశ :** ఈ దశలో కాలేయ కణాల మధ్య కొద్దిగా కొవ్వు పేరుకుంటుంది. ఇది మొదటి దశ.
- **రెండో దశ:** ఈ దశను నాష్ (ఎన్ఏఎస్‌హెచ్) అంటారు. ఇందులో కాలేయం కొద్దిగా గాయపడటంతో పాటు కాలేయ కణాలు కొన్ని నశిస్తాయి. కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేషన్ (వాపు)కూ గురయ్యే అవకాశం ఉంది. కాలేయం గాయపడటంతో దానిపై ఓ మచ్చ (స్కార్) ఏర్పడవచ్చు.
- **మూడో దశ :** ఈ దశలో సిర్రోసిస్ వస్తుంది. అంటే కాలేయం పూర్తిగా తన స్వరూపాన్ని కోల్పోతుంది. కణాలు పూర్తిగా దెబ్బతింటాయి. కాలేయ మార్పిడి తప్ప వేరే గత్యంతరం ఉండని పరిస్థితి వస్తుందన్నమాట.

లివర్ స్కార్

ఆల్కహాల్ అలవాటు మితిమీరిన కొందరిలో కాలేయం వాపు రావచ్చు. దాన్ని కాలేయం పెరగడం (లివర్ ఎన్‌లార్జ్‌మెంట్‌గా) పేర్కొంటారు. ఇలాంటివారిలో ఆ గాయం తీవ్రమై కాలేయం మీద మచ్చ (స్కార్) రావచ్చు. ఇది కూడా క్రమంగా ప్రాణాపాయానికి దారితీసే అంశమే.

లివర్ సిర్రోసిస్

హెపటైటిస్–ఏ, హెపటైటిస్–బి, హెపటైటిస్–సి, హెపటైటిస్–డి, హెపటైటిస్–ఇ వంటి కాలేయ ఇన్ఫెక్షన్లు ముదరడం వల్ల కూడా లివర్ సిర్రోసిస్ రావచ్చు. అయితే ఆల్కహాల్ కారణంగా కాలేయంలో కొవ్వు పెరిగి (ఫ్యాటీలివర్), అది కొన్నిసార్లు రక్తప్రవాహానికీ అడ్డురావచ్చు. దాంతో కాలేయం దెబ్బతింటుంది. అప్పుడు కాలేయం ఆకృతి, దాని స్వాభావికమైన రంగు దెబ్బతినవచ్చు. అది జిగురుగా, పచ్చటి రంగుకు మారవచ్చు. ఆ కండిషన్‌నే సిర్రోసిస్ అంటారు. దేహంలో ఇతరత్రా విషాలు పెరగడం వల్ల కూడా ఈ పరిణామం చోటుచేసుకునే అవకాశమున్నా... ఆల్కహాల్ కూడా విషం కావడం వల్ల ఒక దశ తర్వాత ఆ ముప్పు మరింత ఎక్కువ. సిర్రోసిస్ వచ్చిన వారిని పరిశీలించినప్పుడు వారిలో 95% మంది డయాబెటిస్, స్థూలకాయం ఉన్నవారే కావడంతో అలాంటి ముప్పు ఉన్నవారికి ఆల్కహాల్ తీసుకునే అలవాటుంటే సిర్రోసిస్ అవకాశాలు మరింతగా పెరిగి ప్రాణాలకే ముప్పు చేకూరుతుంది. కొందరిలో మద్యం అలవాటు కాలేయ క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. ఇది ఇంకా ప్రమాదకరమైన పరిస్థితి.

ఫ్యాటీలివర్ దశలోనే జీవనశైలి మార్పులో జాగ్రత్తపడటం చాలా మేలు. అయితే... పరిస్థితి లివర్ సిర్రోసిస్ దశకు చేరాక కాలేయ మార్పిడి మినహా మరే చికిత్సా సాధ్యం కాదు. అందుకే ఫ్యాటీ లివర్ దశలో ఉన్న సమయంలోనే జాగ్రత్తపడి ఆల్కహాల్ పూర్తిగా మానేయడం చాలా మంచిది.

ఫ్యాటీలివర్ డిసీజ్ లక్షణాలు

- మొదట్లో ఫ్యాటీలివర్ రోగుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించుకున్నవారిలో ఫ్యాటీలివర్ తెలుస్తుంది.
- కొందరికి కుడివైపు పొట్ట పైభాగంలో (రిబ్‌కేజ్ కింద) పొడుస్తున్నట్లుగా నొప్పి వస్తుంటుంది. కాలేయం పెరగడం వల్ల ఈ నొప్పి వస్తుంది.

ఫ్యాటీలివర్ వల్ల పరిణామాలు

- తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే కాలేయం పూర్తిగా దెబ్బతిని పోయే సిర్రోసిస్ లేదా లివర్ క్యాన్సర్ వంటి పరిణామాలకు దారితీయవచ్చు.
- ఫ్యాటీ లివర్ మొదటిదశ నుంచి క్రమంగా రెండో దశ అయిన ఎన్ఏఎస్‌హెచ్‌కూ, అక్కడి నుంచే క్రమంగా మూడో దశ అయిన సిర్రోసిస్‌కు దారి తీస్తుందనుకోడానికి వీల్లేదు. చాలా సందర్భాలలో మొదటి దశ నుంచి నేరుగా మూడో దశ అయిన సిర్రోసిస్‌కు దారితీయవచ్చు. అందుకే ఫ్యాటీలివర్ తొలిదశ నుంచే జాగ్రత్త వహించాలి.

ఫ్యాటీ లివర్‌కు చికిత్స

- ఆల్కహాల్ అలవాటు లేనివారిలో దీని చికిత్సకు నిర్దిష్టంగా ఒక ప్రొటోకాల్ లేదుగానీ, ఆల్కహాల్ వల్లనే ఇది వచ్చిందని తేలితే... లేదా ఇది వచ్చిన వారిలో ఆల్కహాల్ తీసుకునే అలవాట్లు ఉన్నట్లయితే వెంటనే మానేయాలి. జీవనశైలిలో మార్పులు, ఆహారంలో మార్పులు, వ్యాయామం వంటి మార్గాలను డాక్టర్లు సూచిస్తారు.
- చాలా కొద్దిమందిలో మందులు, శస్త్రచికిత్స అవసరం కావచ్చు.

నిర్ధారణ పరీక్షలు

ఫ్యాటీలివర్ మొదలుకొని, స్కారింగ్, లివర్ సిర్రోసిస్ వరకు కాలేయానికి వచ్చే ముప్పులను తెలుసుకోడానికి ఈ కింది వైద్య పరీక్షలు దోహదపడతాయి.

- అల్ట్రాసౌండ్ అబ్డామిన్ స్కానింగ్‌తో చాలా వరకు ఫ్యాటీ లివర్ డిసీజ్ తెలుస్తుంది.
- ఫ్యాటీలివర్ మొదలుకొని మిగతా అన్ని కాలేయ సమస్యలకు లివర్ ఫంక్షన్ పరీక్ష (ఎల్ఎఫ్‌టీ) అవసరం. దాంతో ఏవైనా ఎంజైములు స్రవించడం వల్ల కాలేయం దెబ్బతిన్నదా అన్న విషయం తెలుస్తుంది.
- డయాబెటిస్, కొలెస్ట్రాల్ స్థాయులు, ట్రైగ్లిజరైడ్ స్థాయులు ఏమైనా పెరిగాయా అన్నది కూడా పరిశీలించాలి.
- కొందరిలో లివర్ బయాప్సీ అవసరం పడవచ్చు.



డాక్టర్ కిశోర్ రెడ్డి
కన్సల్టెంట్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అండ్ హెపాటో పాంక్రియాటో బిలియరీ సర్జన్

వెనక్కు నడవండి... ఆరోగ్యం పొందండి!

వెనక్కు నడవడం లెక్కకు తిరోగమన సూచనగా కనిపిస్తుందేమోగానీ... హెల్త్‌కు చాలా మంచిది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనకలవాటైన నడక కంటే వెనక్కు నడిచే ప్రక్రియ మరింత సవాలుగా మారుతుంది. మెదడుకు మరింత ఎక్కువ పని పడుతుంది. బ్యాలెన్స్ చేయడం, నడిచేప్పుడు కాళ్లు సరిగ్గా పడటం, పక్కలకు సరిగా తిరగడం వంటి వాటి నియంత్రణ మరింత కష్టమవుతుంది. దాంతో దేహానికీ, మెదడుకూ శ్రమ పెరిగి, శారీరక కదలికలు చురుకుగా మారడానికి, మెదడుకు మరింత పదును పెరగడానికి అవకాశముంటుందంటున్నారు అధ్యయనవేత్తలు. మామూలు నడకతో పోలిస్తే వెనక్కు నడవడంలో 40 శాతం శక్తి ఎక్కువగా వినియోగమవుతుందని, దాంతో అంతే సమయంలో మరింత ఎక్కువ వ్యాయామం సమకూరుతుందనీ, లంగ్స్‌కు ఆక్సిజన్ కూడా పెరుగుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.



వెనక్కి నడక వల్ల ఆస్టియోఆర్థరైటిస్ నివారితం కావడం, కాలి కండరాల బలం, సామర్థ్యం పెరగడం, కీళ్ల ఆరోగ్యం పెంపొందడం, ప్లాంటార్ ఫేసియైటిస్‌తో వచ్చే మడమల నొప్పి తగ్గడం, దీర్ఘకాలిక నడుమునొప్పితో బాధపడేవారి నొప్పి నుంచి ఉపశమనంతో పాటు వేగంగా బరువు తగ్గడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది.

అయితే వెనక్కు నడిచే ఆరోగ్య ప్రక్రియ కోసం పరిసరాలతో బాగా పరిచయం ఉన్న గదిలోనే (ఇన్‌డోర్‌లో) అలవాటైన చోట నడుస్తూ, మధ్యన ఎలాంటి అంతరాయాలూ లేకుండా చూసుకోవాలంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్‌కు చెందిన క్లినికల్ ఎక్సర్‌సైజ్ ఫిజియాలజీ అధ్యాపకుడు జాక్‌మెక్ నమారా.

దయాబెటిస్‌కు కొత్త మందులు

ఎస్‌జీఎల్‌టీ–2 ఇన్హిబిటార్స్!

డయాబెటిస్‌కు ఎన్నో చికిత్సలున్నాయి. ఇటీవల కొద్దికాలం క్రితం నుంచి 'ఎస్‌జీఎల్‌టీ–2 ఇన్హిబిటార్స్' అనే మందులూ అందుబాటులోకి వచ్చాయి. ఇవి గుండెను, కిడ్నీలను రక్షించడం వంటి అదనపు ప్రయోజనాలిస్తుండటాన్ని క్లినికల్ ట్రయల్స్‌లో పరిశోధకులు గుర్తించారు. ఈ మందులతో ప్రయోజనాలేమిటో తెలిపే కథనమిది.



ఈ కొత్తమందులైన ఎంపాగ్లిఫ్లోజిన్, డేపాగ్లిఫ్లోజజిన్, కెనాగ్లిఫ్లోజిన్ వంటివి 'ఎస్‌జీఎల్‌టీ–2 ఇన్హిబిటార్స్' గ్రూపు కిందికి వస్తాయి. ఇవి రక్తంలోని చక్కెర మోతాదులను తగ్గించడంతో పాటు డయాబెటిస్ దెబ్బతీయడం వల్ల బాధితులు ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి వెళ్లే కీలక అవయవాలైన గుండె, మూత్రపిండాల వంటి వాటికి రక్షణనూ కలగజేస్తాయి.

డయాబెటిస్ ఉండి, రక్తంలో చక్కెరను సక్రమంగా అదుపులో పెట్టుకోని వారిలో గుండెజబ్బులు రావడం లేదా మూత్రపిండాలు దెబ్బతినడం వల్లనే చాలా మరణాలు సంభవిస్తుంటాయన్న విషయం తెలిసిందే. ఈ మందులు కీలక అవయవాలన్నింటినీ... మరీ ముఖ్యంగా గుండె, కిడ్నీలను సంరక్షిస్తుంటాయని తేలింది. అందువల్ల డయాబెటిస్‌తో బాధపడుతూ గుండె జబ్బులు కూడా ఉన్నవారికి ఇవి మరింత మెరుగైన మందులని చెప్పవచ్చు. గుండెను రక్షించడానికి ప్రస్తుతం వాడుతున్న బ్లడ్‌థిన్నర్ అయిన ఆస్పిరిన్, రక్తనాళాల్లో కొవ్వులను తగ్గించే స్టాటిన్స్‌తో పాటు వీటిని వాడటం వల్ల మరింత ప్రయోజనమని తేలింది. హైబీపీ ఉన్నవాళ్లలో సైతం ఈ మందుల ప్రభావం వల్ల చాలా స్వల్పంగా... అంటే... 4 నుంచి 6 మి.మీ./హెచ్‌జీ మేరకు బీపీ తగ్గే అవకాశం ఉంది. దయాబెటిస్‌తో బాధపడేవారిలో క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) చాలా సాధారణంగా కనిపించే దుష్ప్రభావం. దీని కారణంగా కిడ్నీ సామర్థ్యం క్రమంగా తగ్గుతూ పోయి, ఒక దశలో డయాలసిస్‌కు వెళ్లాల్సిన అవసరమూ రావచ్చు. ఈ సరికొత్త మందులు మూత్రంలో ప్రోటీన్ పోవడాన్ని అరికట్టి, సీకేడీ వ్యాధి మరింత ముదరకుండా చేస్తాయి. అంతేకాదు... డయాబెటిస్ బాధితులకు వారి బరువు మరింత ముప్పు తెచ్చిపెడుతుందన్నది తెలిసిందే. ఈ మందులు చాలామందిలో 4 నుంచి 5 కిలోల వరకు బరువు తగ్గిస్తాయనీ తేలింది. అంటే...బరువు తాలూకు మరెన్నో రిస్క్ ఫ్యాక్టర్ల నుంచి బాధితులను కాపాడతాయన్నమాట.



డా॥ శ్రీనివాస్ కందుల
కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్


'ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ నాటికి సొంత ఇల్లు కలిగి ఉండేటట్లు చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 253

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



క్వార్టర్ ఫైనల్లో నెదర్లాండ్స్

12లో

ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ ప్రిక్వార్టర్ మ్యాచ్‌లో అమెరికాపై 3–1 తేడాతో గెలుపొంది నెదర్లాండ్స్ క్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టింది. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సెర్బియాను ఓడించి స్విట్జర్లాండ్ ప్రి క్వార్టర్స్‌కు అర్హత సాధించింది.



భారత్ నాలో అంతర్భాగం

6లో

భారత్ తనలో అంతర్భాగమని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన కార్యక్రమంలో భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధు.. పిచాయ్‌కు పద్మభూషణ్ ప్రదానం చేశారు.



సీఎం వైఎస్ జగన్‌కు తమ బిడ్డల అనారోగ్యం గురించి వివరిస్తున్న కుంచెపు శివకుమార్, వరలక్ష్మి

నేనున్నాను.. మీకేం కాదు

- రెండు కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్ భరోసా
- ఓ కుటుంబంలో ఇద్దరు చిన్నారులకు రక్త సంబంధిత వ్యాధి.. మరో కుటుంబ పెద్దకు బ్రెయిన్ ట్యూమర్
- ఆరోగ్యశ్రీ పరిధిలో లేని, అత్యంత ఖర్చుతో కూడిన వ్యాధులివి..
- తక్షణ సాయం.. చికిత్సకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశం

2లో

పెట్టుబడులపై పచ్చ మంట



రాష్ట్రంలో పెట్టుబడులు కొనసాగుతున్నా, వెళ్లిపోతున్నాయని దుష్ప్రచారం

అమరరాజా వేరే రాష్ట్రంలో విస్తరణ చేపడితే రాష్ట్రం నుంచి వెళ్లిపోయినట్లా?

- అమరరాజా ఎండీ, టీడీపీ ఎంపీ జయదేవ్ గల్లాను అడ్డుపెట్టుకుని ఈనాడు తప్పుడు రాతలు
- అదానీ గ్రూపు గతంలో కంటే ఎక్కువ పెట్టుబడులు.. అయినా దిగజారుడు వార్తలు
- రూ.14,634 కోట్లతో డేటా సెంటర్, రూ.15,375 కోట్లతో గ్రీన్ ఎనర్జీ రంగంలో అదానీ పెట్టుబడులు
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా లూలూ గ్రూపు ఒప్పందాన్ని రద్దు చేసిన ప్రభుత్వం
- రూ.29,000 కోట్ల డెట్ కుంభకోణంలో ఇరుక్కుపోయిన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా
- 'పచ్చ' గోలే నిజమైతే సులభతర వాణిజ్యంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఎలా నిలుస్తుంది?
- టాటాలు, బిర్లాలు, అదానీలు, మిట్టల్, భజాంకా, సంఘ్వీ వంటి దిగ్గజాల రాక వాస్తవం కాదా?
- మూడున్నరేళ్లల్లో 108 భారీ, 1,08,206 ఎంఎస్ఎంఈ యూనిట్లలో ఉత్పత్తి నిజం కాదా?
- పచ్చ పత్రికల విష ప్రచారం.. పారిశ్రామిక వేత్తల విస్మయం

సాక్షి, అమరావతి: కొద్ది నెలలుగా రాష్ట్రంలో ఈనాడు, ఇతర పచ్చ మీడియా పనిగట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తోంది. పచ్చి నిజాలను సైతం వక్రీకరిస్తూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయి. రోజుకొక అంశాన్ని తెరపైకి తెస్తూ టీడీపీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి విఫలయత్నం చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాలపై బురదచల్లడంతో పాటు పెట్టుబడులు వెనక్కు వెళ్లిపోతున్నాయంటూ గోల చేస్తున్నాయి. తాజాగా అమరరాజా కంపెనీ రాష్ట్రం నుంచి వెళ్లిపోతోందంటూ తప్పుడు ప్రచారాన్ని ఎత్తుకున్నాయి. రామోజీరావుకు అత్యంత సన్నిహితుడైన

మిగతా 2వ పేజీలో ▶

తాగి రాస్తున్నారా..?

ఎల్లో మీడియాపై మంత్రి అమర్‌నాథ్ ధ్వజం

2లో

నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు

పౌర సన్మానం

గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలకనున్న సీఎం జగన్

- మధ్యాహ్నం రాష్ట్రపతి గౌరవార్థం గవర్నర్ విశ్వభూషణ్ విందు
- అనంతరం విశాఖకు పయనం.. నేవీడే ఉత్సవాల్లో పాల్గొననున్న ముర్ము
- పలు రహదారులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సోమవారం శ్రీవారి దర్శనం
- పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులతో సమావేశం



సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, విజయవాడ/పెనమలూరు/విమానాశ్రయం (గన్నవరం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించాక ఆమె రాష్ట్ర పర్యటనకు రానుండటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు భారీగా స్వాగత సత్కారాలు ఏర్పాటు చేస్తోంది. పౌర సన్మానం చేయనుంది. గన్నవరం విమానాశ్రయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. అలాగే రాష్ట్రపతి గౌరవార్థం రాజ్‌భవన్‌లో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అధికారిక విందు ఏర్పాటు చేశారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా

మిగతా 3వ పేజీలో ▶

రక్షణ శాఖ ఇలాకా.. విశాఖ

3లో

యుద్ధ నౌకల్లోనూ మహిళలు!

3లో



'ఉద్యోగాల వల'పై విచారణ ప్రారంభం

5లో

- ఆల్ఫాబెట్ వెంచర్స్ ఉద్యోగులను విచారించిన పోలీసులు
- ఆఫీసులో సోదాలు.. పలు కీలకపత్రాలు స్వాధీనం
- పరారీలో మేనేజింగ్ డైరెక్టర్

సాక్షి ఎఫెక్ట్..

క్షేత్ర స్థాయిలో వాస్తవ ప్రగతిని పరిశీలించండి

అన్ని శాఖల ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ

- పదిహేను రోజులకోసారి ఒక గ్రామ, వార్డు సచివాలయం సందర్శించాలి
- గ్రామ, వార్డు సచివాలయాలు కేంద్రంగా 8 సుస్థిర ప్రగతి లక్ష్యాలపై ఇంటింటి సర్వే జరిగింది
- ఆ ఫలితాల మెరుగుదలకు సచివాలయాల్లో చర్యలు చేపట్టాలి
- వచ్చే ఏడాది డిసెంబర్ వరకు నెలలో రెండుసార్లు సచివాలయాలు తనిఖీ చేయాలి
- తనిఖీలు, పరిశీలనకు ప్రత్యేక నమూనా ఫార్మాట్‌ను ఉపయోగించాలి
- మహిళా శిశు సంక్షేమం, విద్యపై ఫోకస్
- ప్రత్యేక సీఎస్‌లు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆదేశాలు



సాక్షి, అమరావతి: ఇక్కడ కూర్చుని అంకెలతో అంతా బాగుందనే గత పాలకుల మూస ధోరణికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో వాస్తవ ప్రగతిపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో సుస్థిర ప్రగతి లక్ష్యాలు సాధించడంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తొలి దశలో గ్రామ, వార్డు సచివాలయాలు కేంద్రంగా 8 సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనకు కార్యాచరణ రూపొందించింది. వలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల క్లస్టర్ల వారీగా వలంటీర్లు 1.52 కోట్ల కుటుంబాల ఇంటింటి సర్వే పూర్తి చేశారు. ఆ సర్వే ఫలితాలు ఇప్పటికే ప్రభుత్వానికి అందాయి. వీటి ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో

మిగతా 3వ పేజీలో ▶



ఎన్నారై ఆస్పత్రి అక్రమాలపై

ఈడీకి కీలక ఆధారాలు

27 గంటలకుపైగా 25 మందిని విచారించిన ఈడీ అధికారులు

- సొంత ఖాతాలకు నిధుల మళ్లింపుపై ఆరా
- అర్ధరాత్రి వరకు డాక్టర్ మణి, ఎన్నారై సీఎఫ్‌వో, మాజీ డైరెక్టర్, అకౌంటెంట్‌ల విచారణ
- కీలక పత్రాలు, హార్డ్‌డిస్కులు స్వాధీనం
- వాటిని విశ్లేషించి మరోమారు సోదాలు చేసే అవకాశం
- దర్యాప్తులో టీడీపీ పెద్దల లింకులు బయటపడే అవకాశం
- మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పాత కేసు వివరాల సేకరణ

2లో

దట్టమైన అడవిలో ఓ దిగుడు బావి

శతాబ్దాలనాటి ఇంజినీరింగ్ అద్భుతం


- గ్రానైట్ రాళ్లతో అబ్బురపరిచేలా నిర్మాణం
- నల్లమల అడవుల్లో 350 ఏళ్లనాటి బావి
- వెలుగులోకి తెచ్చిన తెనాలికి చెందిన ఔత్సాహిక పురావస్తు పరిశోధకులు

తెనాలి: అది బావి మాత్రమే కాదు.. ఓ ఇంజినీరింగ్ అద్భుతం.. మన వాళ్ల ప్రతిభకు తార్కాణం.. ప్రకాశం జిల్లాలోని మైలచర్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆ దిగుడు బావిని చూస్తే.. ఎవరైనా ఔరా అనాల్సిందే. అంత అత్యద్భుతంగా ఉంటుంది దాని నిర్మాణ కౌశలం. లేత గోధుమ రంగు గ్రానైట్ రాళ్లను అందంగా చెక్కి ఆ బావిని నిర్మించారు. తెనాలికి చెందిన ఔత్సాహిక పురావస్తు పరిశోధక బృందం చిట్టడవిలో ప్రయాణించి మరీ ఈ అందమైన దిగుడు బావిని వెలుగులోకి తెచ్చింది. ఆ విశేషాలను 'సాక్షి'కి వెల్లడించింది.

ఆ బావి మెట్లు.. కనికట్టు!

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నుంచి 109 కిలోమీటర్ల దూరంలో ఉన్న మైలచర్ల అటవీ గ్రామం వెలుపల ఉందీ దిగుడు బావి. తెనాలికి చెందిన ఔత్సాహిక పురావస్తు పరిశోధకులైన

మిగతా 5వ పేజీలో ▶




ప్రకాశం జిల్లా మైలచర్ల అటవీ ప్రాంతంలోని బావి

ఇదండీ సంగతి



సారీ.. నా టార్గెట్ పూర్తి కాలేదు!



2019, 2021లో దేశీయ పర్యాటకులను ఆకర్షించడంలో మూడో స్థానంలో ఏపీ

కోవిడ్ సంక్షోభం నేపథ్యంలో 2020లో తగ్గిన పర్యాటకులు

2021 ఏడాది గణాంకాలు వెల్లడించిన కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ

పర్యాటక ఏపీ


దేశీయ పర్యాటకులను ఆకర్షించడంలో మూడో ర్యాంకు

తొలి ర్యాంకులో తమిళనాడు, రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్

సాక్షి, అమరావతి: దేశీయ పర్యాటకులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానం సాధించింది. గత ఏడాది (2021) 9.32 కోట్లకు పైగా దేశీయ పర్యాటకులు రాష్ట్రాన్ని సందర్శించినట్లు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశీయ పర్యాటకులను ఆకర్షించడంలో తమిళనాడు రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. 2021లో 11.53 కోట్ల మంది తమిళనాడును సందర్శించినట్లు ఆ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్ రెండో ర్యాంకులో ఉండగా, కర్ణాటక నాలుగో ర్యాంకు, మహారాష్ట్ర ఐదో ర్యాంకులో ఉన్నాయి. దేశం మొత్తం మీద దేశీయ పర్యాటకుల సందర్శనలో దాదాపు 65.41 శాతం ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నట్లు గణాంకాలు వెల్లడించాయి. దేశీయ పర్యాటకుల్లో తమిళనాడును 17.02 శాతం, ఉత్తరప్రదేశ్‌ను 16.19 శాతం, ఆంధ్రప్రదేశ్‌ను 13.77 శాతం, కర్ణాటకను 12 శాతం, మహారాష్ట్రను 6.43 శాతం మంది సందర్శించినట్లు తెలిపాయి. 2021లో దేశీయ పర్యాటకుల వృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో 31.69 శాతంగా గణాంకాలు వెల్లడించాయి. దేశం మొత్తం మీద దేశీయ పర్యాటకుల వృద్ధి 11.05 శాతమే ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించిన వారి సంఖ్య క్షీణించినట్లు నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణలో 2021లో దేశీయ పర్యాటకుల్లో వృద్ధి –19.99 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది.

2021వ సంవత్సరంలో దేశీయ పర్యాటకుల సంఖ్య టాప్ ఐదు రాష్ట్రాల్లో ఇలా..

రాష్ట్రం	దేశీయ పర్యాటకులు	ర్యాంకు
తమిళనాడు	11,53,36,719	1
ఉత్తరప్రదేశ్	10,97,08,435	2
ఆంధ్రప్రదేశ్	9,32,77,569	3
కర్ణాటక	8,13,33,659	4
మహారాష్ట్ర	4,35,69,238	5



దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 2019లో కూడా మూడో ర్యాంకులో ఉంది. అయితే 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా నాలుగో ర్యాంకు పొందింది. 2021లో మళ్లీ పుంజుకొని మూడో ర్యాంకులోకి వచ్చింది. 2019 నుంచి 2021 వరకు టాప్ ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంటోంది. 2019లో ఆంధ్రప్రదేశ్‌ను 23.70 కోట్ల మంది దేశీయ పర్యాటకులు సందర్శించారు. కోవిడ్ ఆంక్షలు కారణంగా 2020లో 7.08 కోట్ల మందే వచ్చారు.

కోవిడ్ ఆంక్షల కారణంగా దేశవ్యాప్తంగా విదేశీ పర్యాటకుల సంఖ్య 2021లో గణనీయంగా తగ్గిపోయినట్లు పర్యాటక శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2020లో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కలిపి మొత్తం విదేశీ పర్యాటకుల సంఖ్య 7.17 మిలియన్లు ఉండగా 2021లో 1.05 మిలియన్లకు తగ్గిపోయింది. 2020తో పోల్చి చూస్తే 2021లో దేశం మొత్తం మీద విదేశీ పర్యాటకుల సంఖ్య 85.29 శాతం క్షీణించింది. 2019లో ఏపీలో విదేశీ పర్యాటకుల సంఖ్య 0.89 శాతం వృద్ధి ఉండగా కోవిడ్ కారణంగా 2020లో ఏపీలో 70.12 శాతం మేర, 2021లో 59.24 శాతం మేర క్షీణించింది.

క్లుప్తంగా

శ్రేయామిశ్రాకు జాతీయ అవార్డు

సాక్షి, న్యూఢిల్లీ : శాస్త్రీయ నృత్య కళాకారిణి అయిన విజయనగరానికి చెందిన దివ్యాంగ బాలిక శ్రేయామిశ్రా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శ్రేష్ఠ దివ్యాంగ బాలికల విభాగంలో జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డును అందుకున్నారు. అలాగే దివ్యాంగులను శక్తివంతంగా తయారు చేసే ప్రక్రియలో భాగం అయిన సంస్థకు ఇచ్చే జాతీయ పురస్కారాన్ని 2022 సంవత్సరానికి గాను తెలంగాణకు చెందిన డా.రెడ్డీస్ ఫౌండేషన్‌కు అందించారు. ఫౌండేషన్ తరుపున సంస్థ చైర్మన్ కె.సతీష్‌రెడ్డి.. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

విజయవాడ రైల్వే ఉద్యోగికి పురస్కారం

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ) : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రైల్వే ఉద్యోగి సుబ్బయ్య తిరుమలైకుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'శ్రేష్ఠ దివ్యాంగజన్' జాతీయ అవార్డును అందుకున్నారు. 2021లో స్పోర్ట్స్ విభాగంలో వ్యక్తిగత ప్రతిభ చూపినందుకు గాను ఆయన ఈ అవార్డు సాధించారు. ఈ సందర్భంగా డీఆర్ఎమ్ శివేంద్రమోహన్ సుబ్బయ్య తిరుమలైకుమార్‌ను అభినందించారు. విజయవాడ డివిజన్ కమర్షియల్ విభాగంలో బుకింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సుబ్బయ్య తిరుమలైకుమార్ పారా స్పోర్ట్స్‌లో పలు పతకాలు సాధించారు.




అవార్డు అందుకుంటున్న తిరుమలైకుమార్

వైజాగ్ టెక్ సమ్మిట్‌పై భువనేశ్వర్‌లో రోడ్‌షో

సదస్సులో పాల్గొనేందుకు అనేక కంపెనీల ఆసక్తి

సాక్షి, అమరావతి: ఏపీలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో నిర్వహించనున్న వైజాగ్ టెక్ సమ్మిట్-2023పై శనివారం భువనేశ్వర్‌లో రోడ్ షో జరిగింది. ఇందులో ఒడిశా ఐటీ మంత్రి తుషార్, టాటా స్టీల్ మైనింగ్ లిమిటెడ్ ఎండీ పంకజ్ కుమార్, మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ ఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఐటీ రంగంలో భవిష్యత్‌లో జరిగే మార్పులు, పెట్టుబడుల అవకాశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు పల్సస్ సీఈవో డా.గేదెల శ్రీనుబాబు తెలిపారు. వైజాగ్ టెక్‌షోలో పాల్గొనడానికి అనేక కంపెనీలు ఆసక్తిని వ్యక్తం చేశాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ టెర్రరిజం వల్లే అమరరాజా వెళ్లిపోయింది: చంద్రబాబు



సాక్షి, అమరావతి: ఒక బిలియన్ డాలర్ కంపెనీ అమరరాజా సొంత రాష్ట్రం వదిలి పొరుగు రాష్ట్రానికి వెళ్లడానికి కారణం స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజమేనని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆరోపించారు. ఆయన శనివారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాల ప్రస్థానంలో ఈ సంస్థ రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఏపీలో పుట్టిన సంస్థ తొలిసారి చిత్తూరు వదిలి రాష్ట్రం వెలుపల రూ.9,500 కోట్ల పెట్టుబడి పెడుతోందని తెలిపారు. ప్రతిష్టాత్మక సంస్థను ప్రోత్సహించాల్సింది పోయి గతంలో ఇచ్చిన భూముల్ని వెనక్కి తీసుకున్నారని, పర్యావరణ అనుమతులు, తనిఖీల పేరుతో నిత్యం ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. కోర్టు తప్పుపట్టినా ప్రభుత్వ వైఖరి మారలేదని, రాజకీయ కక్షలతో ప్రజల ప్రయోజనాలనే కాదు, రాష్ట్ర ప్రతిష్టనే పణంగా పెట్టారని విమర్శించారు.

ఫిర్యాదు కాపీ ఇచ్చాక విచారణకు వస్తా

- డాక్యుమెంట్లు ఇవ్వాలని సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ మద్యం విధానంపై వచ్చిన ఫిర్యాదు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐని కోరారు. తాను కోరిన పత్రాలు అందిన తర్వాత హైదరాబాద్‌లో సమావేశ తేదీని ఖరారు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె శనివారం సీబీఐ అవినీతి నిరోధక విభాగం డీఎస్పీ అలోక్ కుమార్ షాహికి లేఖ రాశారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీబీఐ శుక్రవారం రాత్రి కవితకు నోటీసులులిచ్చింది. స్పందించిన కవిత 6న హైదరాబాద్‌లోని తన నివాసంలో అందుబాటులో ఉంటానని సమాధానమిచ్చారు. అయితే శనివారం ఉదయం కవిత సీఎం కేసీఆర్, న్యాయ నిపుణులతో భేటీ అయ్యారు. సాయంత్రం సీబీఐకి లేఖ రాశారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నందునే కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ స్కాంలో తన పేరు ప్రస్తావించిందని కవిత పేర్కొన్నట్టు సమాచారం. కేసులో న్యాయపరంగా, రాజకీయంగా ముందుకెళ్లాల్సిన తీరు, ప్రజల్లో చర్చనీయాంశం ఎలా చేయాలన్న దానిపై కేసీఆర్ కొన్ని సూచనలు చేసినట్టు చెప్తున్నారు.

నేనున్నాను.. మీకేం కాదు

రెండు కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్ భరోసా



ముఖ్యమంత్రి జగన్‌కు తన భర్త అనారోగ్య సమస్యను వివరిస్తున్న శివజ్యోతి

సాక్షి ప్రతినిధి, కడప: ఆస్తులమ్ముకున్నా రోగం నయం కాక తల్లడిల్లిపోతున్న రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. ఎంత ఖర్చు అయినా సరే ప్రభుత్వమే వైద్యం చేయిస్తుందని హామీ ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం పులివెందులలో ఉన్న సీఎంను ఆ రెండు కుటుంబాలు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నాయి. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన కుంచెపు శివకుమార్, వరలక్ష్మి దంపతులు పదేళ్లుగా పులివెందులలో మిషన్ కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి హైందవ్ (8), కుశల్ (5)అనే కుమారులు ఉన్నారు. వీరిద్దరికీ పుట్టినప్పటి నుంచి బ్లడ్ ఇంప్రూవ్‌మెంట్ లేదు. వైద్యం కోసం చెన్నై, బెంగళూరు, వేలూరు, హైదరాబాద్ తదితర నగరాల్లోని పలు ఆస్పత్రులకు తిరిగారు. వైద్య ఖర్చుల కోసం ఉన్న ఇంటిని అమ్ముకున్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తే ఫలితం ఉంటుందని వైద్యులు సూచించారు. ఇందుకు లక్షల్లో ఖర్చవుతుందని చెప్పారు. అంత ఆర్థిక స్థోమత లేని శివకుమార్ దంపతులు శనివారం పులివెందులకు వచ్చిన ముఖ్యమంత్రిని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహాయంతో హెలిప్యాడ్‌లో కలిశారు. వారి సమస్యను విన్న ముఖ్యమంత్రి తానున్నానంటూ ధైర్యం చెప్పారు. పిల్లల వైద్యం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ వి.విజయరామరాజులకు సూచించారు. వైద్యం కోసం వెళ్లేందుకు ఖర్చుల కింద తక్షణమే రూ.లక్ష మంజూరు చేయాలని ఆదేశించారు. వారికి ఇల్లు కూడా మంజూరు చేయాలని చెప్పారు.

ప్రభుత్వమే వైద్యం చేయిస్తుంది..

అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడు గ్రామానికి చెందిన జగన్‌మోహన్‌రెడ్డి అనే పేద రైతు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చూపించారు. చికిత్స కోసం రూ.20 లక్షలకు పైగానే ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ఏం చేయాలో దిక్కుతోచని భార్య శివజ్యోతి.. కుమార్తెలు సౌమ్య, హరిప్రియ, యామినితో కలిసి శనివారం పులివెందులకు వచ్చి, సీఎంను కలిసింది. తమ పరిస్థితి వివరించి.. మీరే ఆదుకోవాలని వేడుకుంది. ఆయన వైద్యానికి అయ్యే ఖర్చు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. వారు వైద్యం కోసం వెళ్లేందుకు సత్వరమే రూ.2 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరు కుటుంబాల వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవానికి ఈ రెండు కుటుంబాల్లోని వారి వ్యాధులకు ఆరోగ్యశ్రీ వర్తించదు. ఈ ముగ్గురి చికిత్స కోసం రూ.50 లక్షలకు పైగానే ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా. సీఎం ఆదేశాలతో ఈ మొత్తం డబ్బును ప్రభుత్వమే వెచ్చించనుంది.

వధూవరులకు సీఎం దంపతుల ఆశీర్వాదం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం తన వ్యక్తిగత సహాయకుడు రవిశేఖర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలోని ఎస్‌సీఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఈ వివాహానికి సతీమణి వైఎస్ భారతితో కలిసి వచ్చారు. వధూవరులు హేమలత, గంగాధర్‌లను ఆశీర్వదించారు. అక్కడకొచ్చిన ప్రజాప్రతినిధులు, నేతలను సీఎం పేరు పేరునా పలకరించారు. 11 గంటలకు కడపకు చేరుకుని, గన్నవరం బయలుదేరారు. – సాక్షి ప్రతినిధి, కడప

ఎన్నారై ఆస్పత్రి అక్రమాలపై
ఈడీ చేతికి కీలక ఆధారాలు

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, గుంటూరు: టీడీపీ పెద్దల కనుసన్నల్లో సాగుతున్న ఎన్నారై అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించిన కీలక ఆధారాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేతికి చిక్కాయి. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి శనివారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు 40 మంది ఈడీ అధికారులు బృందాలుగా విడిపోయి అన్ని కోణాల్లో ఆధారాలు సేకరించారు. 27 గంటలపైగా 25 మందిని విచారించి కీలక సమాచారం రాబట్టారు. భారీ అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఎన్నారై ఆసుపత్రి మేనేజ్‌మెంట్ (ఎన్ఆర్ఐ) కోటా సీట్లు పేరిట నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా కోట్లాది రూపాయలను ఆసుపత్రి పాలకవర్గ సభ్యుల వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు గుర్తించారు. కోవిడ్ సమయంలో తీసుకున్న అడ్వాన్స్ పేమెంట్లు, భవన నిర్మాణానికి దొంగ ఇన్వాయిస్‌లు సృష్టించి పక్కదోవ పట్టించడంపై విచారించారు. కోవిడ్ రోగుల భయాందోళనలను సాకుగా తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవల పేరుతో భారీగా ఫీజుల దోపిడీకి పాల్పడినట్టు నిర్ధారణకు వచ్చారు. ఇందుకు సంబంధించి రామోజీరావు సమీప బంధువు, అక్కినేని ఉమెన్స్ ఆస్పత్రి చైర్‌పర్సన్ అక్కినేని మణి, ఎన్నారై చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) నళిని మోహన్, మాజీ డైరెక్టర్ బసవరాజు, అకౌంటెంట్ సలాం తదితరులను ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఎన్నారై డైరెక్టర్ నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్, చీఫ్ కో ఆర్డినేటర్ ఆఫీసర్ ఉప్పల శ్రీనివాసరావు నివాసాల్లోనూ సోదాలు చేశారు. ఈ సోదాలు, విచారణలో కీలక పత్రాలు, హార్డ్ డిస్క్‌లు, కోవిడ్ సమయంలో చికిత్స పొందిన రోగుల వివరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని విశ్లేషించిన అనంతరం మరోమారు సోదాలు జరిపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆసుపత్రిలో క్యాంటీన్లు, మెడికల్ షాపులు టీడీపీకి చెందిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)కు సంబంధించిన వారే బినామీ పేర్లతో నిర్వహించినట్లు గుర్తించి దానికి సంబంధి పలు డాక్యుమెంట్లను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పాత కేసు వివరాలు సేకరించిన ఈడీ అధికారులు

ఎన్నారై ఆస్పత్రి అక్రమాల తీగ లాగితే దాని వెనుక ఉన్న టీడీపీ పెద్దల లింకులు బయటపడే అవకాశం ఉంది. టీడీపీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుటుంబం నియంత్రణలోనే ఎన్నారై అకాడమీ చాలా ఏళ్లుగా కొనసాగుతున్న సంగతి తెల్సిందే. దీనిలో నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల వసూళ్లు, నిధులను సొంత ఖాతాలకు మళ్లించడం వంటి అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేస్తే టీడీపీ పెద్దల ప్రయోజనాలు బట్టబయలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్ల క్రితం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు వివరాలను ఈడీ అధికారులు సేకరించడం ఆసక్తికరంగా మారింది. ఆస్పత్రి పాలకవర్గంలో వర్గవిభేదాలు అప్పట్లో పోలీస్ స్టేషన్‌కు చేరాయి. అప్పట్లో డైరెక్టర్లుగా ఉన్న నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్, ముక్కామల అప్పారావు రెండు వర్గాలుగా విడిపోయి ఆధిపత్యపోరుకు తెరతీశారు. ఈ నేపథ్యంలోనే ఆస్పత్రిలో అక్రమాలు జరిగాయని, నిధులను సొంత ఖాతాలకు మళ్లించారని ముక్కామల అప్పారావు వర్గం మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన పోలీసులు పలు ఆధారాలు సేకరించారు. ఆ ఆధారాలు, సాక్ష్యాలను సైతం ఈడీ అధికారులు తీసుకోవడం గమనార్హం.

తాగి రాస్తున్నారా?

ఎల్లో మీడియాపై మంత్రి అమర్‌నాథ్ ధ్వజం



సాక్షి, విశాఖపట్నం: వ్యాపార విస్తరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్న అమర రాజా బ్యాటరీ సంస్థ ఏపీ నుంచి తరలివెళ్లిపోతున్నట్లు ఈనాడు, దాని తోకపత్రిక తప్పుడు వార్తలు రాయడంపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'సిరాతో రాసిన వార్తలా.. లేక నారా వారి సారా తాగి రాసిన వార్తలా' అని ధ్వజమెత్తారు. శనివారం ఆయన సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను గానీ.. రాష్ట్రానికి రానున్న పరిశ్రమలను గానీ ఏనాడూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ కోణంలో చూడలేదని స్పష్టం చేశారు. అమర రాజా కంపెనీ వారు వారెప్పుడైనా ఏపీలో ఉండలేకపోతున్నాం.. పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నామని చంద్రబాబుకు, పచ్చపత్రికలకు చెప్పుకున్నారా? అని ఆయన ప్రశ్నించారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే..

వేరే రాష్ట్రంలో ఉండకూడదా?

- అమరరాజా పరిశ్రమ ఏపీలో మాత్రమే ఉండాలని, వేరే రాష్ట్రంలో ఉండకూడదన్న నిబంధన ఏమైనా ఉందా? అమర రాజాకు చెందిన పలు కంపెనీలు ఇప్పటికీ ఏపీలో నడుస్తున్నాయి. హీరో మోటార్స్ వంటివి ఏపీలో వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అమర రాజా సంస్థ తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక ఎంపీకి సంబంధించింది కాబట్టి ఈ రెండు పత్రికలు ఇటువంటి కథనాలు రాస్తున్నాయి.
- కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీల విషయంలో మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. అమర రాజా కంపెనీ నుంచి కాలుష్యం విడుదలవుతుందని గుర్తించి నోటీసులు ఇచ్చాం. దీనిపై వారు హైకోర్టుకు వెళ్లగా, కాలుష్య నియంత్రణకు చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది.
- హెరిటేజ్ కంపెనీ కార్పొరేట్ కార్యాలయం ఒక్కటే హైదరాబాదులో ఉన్నా.. హెరిటేజ్ సామ్రాజ్యమంతా ఏపీలోనే విస్తరించి ఉంది కదా? దాని జోలికి ఎప్పుడైనా మా ప్రభుత్వం వెళ్లిందా? ఏబీఎన్, ఈనాడు ఏపీలో ప్రింటింగ్ ప్రెస్‌లను నడపటం లేదా? రామోజీరావు మార్గదర్శి కార్యకలాపాలు కొనసాగించడం లేదా? ప్రభుత్వం వీటిపై కక్ష సాధిస్తే.. అవి ఎప్పుడో మూత పడేవి.
- టీడీపీని ఆ రెండు పత్రికలు ఎన్ని జాకీలు పెట్టి లేపినా ఫలితం ఉండదు. గత ఆరేడు నెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమలను ప్రారంభించాం. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశాం. సుదీర్ఘ సముద్రతీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా బలోపేతం చేస్తున్నాం.
- చంద్రబాబు హయాంలో విశాఖలో నిర్వహించిన మూడు పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్లలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గొప్పలు చెప్పుకున్నారు. కానీ అందులో కేవలం రూ.34 వేల కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. అప్పట్లో ఈ వాస్తవాలు వెల్లడించలేని ఈ రెండు పత్రికలు.. ఇప్పుడు రాష్ట్రం నుంచి రూ.1.73 లక్షల కోట్ల పెట్టుబడి వెనక్కి వెళ్లిపోయిందని తప్పుడు కథనాలు ఎలా రాస్తారు?

పెట్టుబడులపై పచ్చ మంట

వాస్తవాలకు మసి పూస్తాం.. ఎలా కడుక్కుంటారన్నది మీ ఇష్టం.. మా చంద్రబాబు తిరిగి గద్దెనెక్కే వరకు ఇదే మా విధానం.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి టాటాలు, బిర్లాలు, అదానీలు, మిట్టల్, సంఘ్వీ.. ఇలా దేశంలోని దిగ్గజ పారిశ్రామిక కుటుంబాలు ముందుకు వచ్చినా, వాటి గురించి మేం రాయం.. మాట్లాడం. అమర రాజా కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులను కొనసాగిస్తూనే వ్యాపార వ్యూహంలో భాగంగా వేరే రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతోందని మేము ఎందుకు రాస్తాం? రాష్ట్రం నుంచి ఆ కంపెనీ వెళ్లిపోతోందని మాత్రమే రాస్తాం. గతంలో కంటే అదానీ ఎక్కువ పెట్టుబడులు పెట్టినా, వెళ్లిపోయిందనే చెబుతాం. గతంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన రిలయన్స్ కంపెనీకి వివాదాల్లో ఉన్న భూములు ఇచ్చినా ఈ ప్రభుత్వందే తప్పు అని ప్రచారం చేస్తాం. విశాఖలో భారీ భూ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా లూలూ గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వమే ఒప్పందం రద్దు చేసుకుందని ఎందుకు చెబుతాం? మీ వల్లే లూలూ వెళ్లిపోయిందని చాటుతాం. మీ పరువు, రాష్ట్ర పరువు, నిజానిజాల సంగతి మాకేల? మా బాబు ప్రగతే మాకు ముఖ్యం. – కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఇదీ పచ్చ పత్రికల వైఖరి

▶ మొదటి పేజీ తరువాయి

గల్లా రామచంద్రనాయుడు కుమారుడు, టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్‌కు చెందిన ఈ పరిశ్రమలో ఉన్న లోటుపాట్లను సరిచేసుకోమని మాత్రమే ఈ ప్రభుత్వం చెప్పింది. ఈ పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతున్నామని స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. మెరుగుపర్చుకోవాలని చెప్పిందే తప్ప పరిశ్రమను మూసేయమని చెప్పలేదు. ఇప్పటికీ ఈ పరిశ్రమ రాష్ట్రంలో చక్కగా కొనసాగుతోంది. అసలే టీడీపీ ఎంపీ అయిన గల్లా జయదేవ్ తన వ్యాపార విస్తరణ వ్యూహంలో భాగంగానే మరో రాష్ట్రంలో ప్లాంట్ పెట్టేందుకు అడుగులు ముందుకేశారు. ఇందులో ప్రభుత్వ వ్యతిరేక వైఖరి ఎక్కడున్నట్లు? 'రామోజీ వేరే రాష్ట్రాల్లో తన వ్యాపారాన్ని విస్తరించారు. అలాగని ఈ రాష్ట్రంపై వ్యతిరేకత ఉందని భావించాలా?' అని పలువురు పారిశ్రామిక వేత్తలు విస్తుపోతున్నారు.

మీ బాబు ఆ కుర్చీలో లేరనే మీ బాధ!

- చంద్రబాబు సీఎం కుర్చీలో లేరన్న బాధ రామోజీ ప్రతి రాతలో కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల పేరుతో విశాఖలో జరిపిన భూ దోపిడీకి ప్రస్తుత ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. దీన్ని తట్టుకోలేని రామోజీ రోజూ తన పత్రిక ద్వారా పెట్టుబడులు వెళ్లిపోతున్నాయంటూ విషం కక్కిస్తున్నారు.
- చంద్రబాబు ప్రభుత్వం విశాఖ బీచ్ ఎదురుగా ఉన్న రూ.679.50 కోట్ల విలువైన 13.59 ఎకరాలను నామమాత్రపు లీజుతో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ పేరుతో లూలూ గ్రూపునకు కట్టబెట్టారు. ఇంత విలువైన భూమిని అంత తక్కువ ధరకు ఎందుకు లీజుకిచ్చావు.. అని ప్రశ్నించే ధైర్యం రామోజీ చేయలేదు. పైగా 2017లో లీజుకు తీసుకున్న లూలూ సంస్థ 2019 నవంబర్ వరకు రూపాయి కూడా లీజు చెల్లించలేదు.
- అన్ని విషయాలు పరిశీలించాకే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా లూలూ గ్రూపుతో ఈ ప్రభుత్వమే ముందుగా ఒప్పందాన్ని రద్దు చేసి, వందల కోట్ల విలువైన భూమిని కాపాడింది. దీన్ని స్వాగతించకపోగా లూలూ రాష్ట్రం నుంచి వెళ్లిపోయిందంటూ శోకాలు పెట్టడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ 13.59 ఎకరాల భూమి ఏపీఐఐసీ వద్ద భద్రంగా ఉంది.

అదనపు పెట్టుబడులు కనిపించవా?

- అదానీ గ్రూపు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో భారీ పెట్టుబడులు పెడుతుండటమే కాకుండా వాటిని వాస్తవ రూపంలోకి తీసుకొస్తోంది. గత ప్రభుత్వ హయాంలో వచ్చే 30 ఏళ్లలో రూ.70,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లుగా అదానీ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం విశాఖలోని కాపులుప్పాడలో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించింది.
- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల కాలంలో వాస్తవంగా పెట్టే పెట్టుబడి వివరాలను అడిగితే అదానీ గ్రూపు రూ.14,634 కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు పంపడం.. ఆ మేరకు 130 ఎకరాలు కేటాయించడం జరిగింది. ఈ పెట్టుబడి వల్ల 24,990 మందికి ఉపాధి లభించనుంది. ఈ డేటా సెంటర్ పనులకు త్వరలోనే సీఎం చేతుల మీదుగా భూమి పూజ జరగనుంది. మరో రూ.15,376 కోట్లతో 3,700 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా మరో నాలుగు వేల మందికి ఉపాధి లభించనుంది.

ఇవి కాకుండా పోర్టుల ఏర్పాటు ద్వారా వేలాది కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చింది. ఈ లెక్కన ఇప్పటికే 40–50 వేల కోట్ల పెట్టుబడులు కనిపిస్తున్నాయి. ఈ ప్రభుత్వం పనితీరు నచ్చకపోతే ఈ స్థాయిలో అదానీ గ్రూపు భారీ పెట్టుబడులు ఎందుకు పెడుతుంది?

రిలయన్స్‌కు వివాదాస్పద భూములు

- ఏదైనా ఒక సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే ఏ ప్రభుత్వమైనా వివాదాలు లేని భూమిని ఇస్తాయి. కానీ దీనికి భిన్నంగా సెట్‌టాప్ బాక్స్‌ల తయారీ కోసం ముందుకొచ్చిన రిలయన్స్‌కు తిరుపతి వద్ద వివాదాస్పద భూమిని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కట్టబెట్టింది.
- ఈ భూ కేటాయింపుపై 15 మందికి పైగా రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో రిలయన్స్ చాలెంజింగ్‌గా తీసుకొస్తున్న జియో నెట్‌వర్క్ కోసం ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనుకుంది. అది వివాదాస్పద భూమి కావడంతో పనులు ప్రారంభం కాలేదు. దీంతో రిలయన్స్ సెట్‌టాప్స్ బాక్స్‌ల తయారీని థర్డ్ పార్టీకి ఇచ్చేసి, తన ప్రతిపాదనలను ఉపసంహరించుకుంది.
- ఈ ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుతూ వేరే చోట వివాదం లేని భూమిని ఇవ్వడానికి ముందుకు వచ్చినా, రిలయన్స్ తన ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని రామోజీ స్వయంగా అంగీకరిస్తూనే తెలివిగా ఈ తప్పును జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మీదకు నెట్టడానికి ప్రయత్నం చేయడాన్ని ఏమనాలి?

మీ రాతలే నిజమైతే ఇవెలా సాధ్యం రామోజీ?

- గతంలో చంద్రబాబు హయాంలో సంస్కరణలు అమలు చేస్తున్నాం.. అంటూ ఇచ్చిన జీవోల ఆధారంగా సులభతర వాణిజ్య ర్యాంకులు ప్రకటించేవారు. ఇప్పుడు పారిశ్రామికవేత్తల నుంచి అభిప్రాయాలు తీసుకొని వాటి ఆధారంగా ర్యాంకులు ప్రకటిస్తున్నారు. మరి రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉంటే వరుసగా మూడేళ్ల ఏపీ మొదటి స్థానంలో ఎలా నిలిచింది? ఈ ఒక్క ఉదాహరణ చాలు పచ్చపత్రికలు ఎలా విషాన్ని వండి వారుస్తున్నాయో చెప్పడానికి.
- 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ 8.9 శాతంగా నమోదైతే ఇదే సమయంలో దేశంలోనే అత్యధికంగా రాష్ట్రం 11.43 శాతం జీడీపీని నమోదు చేసిన మాట వాస్తవం కాదా? 2019-20లో ఎగుమతుల్లో 7వ ర్యాంకులో ఉన్న రాష్ట్రం 2020-21లో నాల్గవ స్థానానికి ఎగబాకిన మాట వాస్తవం కాదా?
- ఎగుమతుల విషయంలో 2020లో 20వ స్థానంలో ఉన్న రాష్ట్రం 2021లో తొమ్మిదో స్థానానికి అధిగమించింది. ఎగుమతుల ద్వారా 2021లో దేశ జీడీపీలో అత్యధిక వాటా ఉన్న రాష్ట్రాల్లో 50.85 శాతం వాటాతో గుజరాత్ తర్వాత రెండో స్థానంలో ఉన్న మాట వాస్తవం కాదా?
- లాజిస్టిక్ ఈజ్ ఎక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ (లీడ్స్)రిపోర్ట్ 2022లో ఆంధ్రప్రదేశ్ అచీవర్‌గా మొదటి స్థానంలో నిలిచిన మాటా వాస్తవం కాదా? దేశంలో తయారీ రంగంలో పెట్టుబడులను అత్యధికంగా ఆకర్షిస్తున్న డీపీఐఐటీ 2021 టాప్10 రీజియన్స్‌లో చిత్తూరు-నెల్లూరు రీజియన్ దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానం దక్కించుకుంది.
- బాబు హయాంలో రూ.3,675 కోట్ల పారిశ్రామిక రాయితీలను బకాయి పెట్టిన మాట వాస్తవం కాదా? 2017-18 నుంచి 2019-20 వరకు అయిదు శాతానికి పరిమితమైన పారిశ్రామిక వృద్ధిరేటు 2021-22లో 12.78 శాతం నమోదు చేసిన సంగతి వాస్తవం కాదా?
- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,715 కోట్ల పారిశ్రామిక రాయితీలు, రూ.1,143.83 కోట్ల విద్యుత్ రాయితీల ప్రయోజనం అందించడం ద్వారా ప్రగతి తిరిగి పట్టాలెక్కింది. ఈ మూడున్నరేళ్లలో 108 భారీ, 1,08,206 ఎంఎస్ఎంఈ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభం ద్వారా రూ.74,481.81 కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చాయి. వీటి ద్వారా 10.75 లక్షల మందికి ఉపాధి లభించింది.
- చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో భారీ, మధ్యతరహా పారిశ్రామిక రంగంలో ఏటా సగటున రూ.11,994 కోట్ల పెట్టుబడులే వాస్తవ రూపంలోకొస్తే, కోవిడ్ సమయంలో కూడా ఈ మూడేళ్లలో ఏటా సగటున రూ.13,200 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు డీపీఐఐటీ గణాంకాలే చెపుతున్నాయి.

ఫ్రాంక్లిన్ పరిస్థితి తెలియదా?

- ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా భారీ డెట్ స్కాంలో ఇరుక్కోవడంతో దాని వ్యాపార కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. సుమారు రూ.29,000 కోట్ల విలువైన ఆరు డెట్ ఫండ్స్‌ను సెబీ నిషేధించడం, పెనాల్టీలు విధించడంతో ఒకానొక దశలో పూర్తిగా ఇండియా కార్యకలాపాల నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియాలో విస్తరణ కార్యక్రమాలను నిలిపివేసింది.
- ఈ తప్పును కూడా ఈ ప్రభుత్వం మెడకు చుట్టడానికి ఈనాడు వేస్తున్న కుప్పిగంతులు చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అనంతపురంలో కియా వెళ్లకుండా అక్కడే మరో రూ.400 కోట్లతో విస్తరణ చేపడుతున్నట్లు ఆ సంస్థ ఎండీనే స్వయంగా ప్రకటించినా తప్పుడు రాతలు మానలేదు.

ఇదీ అమర రాజాలో గత ఏడాది పరిస్థితి

- అమర రాజా పరిశ్రమ మెయిన్ గేట్ సమీపంలో బోరునీటిలో లీటరు నీటిలో 700% లెడ్ ఉన్నట్లు గుర్తించారు. లీటరు నీటిలో లెడ్ నిర్దేశిత స్థాయి 0.01 మి.గ్రా కాగా 0.08 మి.గ్రా ఉంది.
- వ్యర్థాల శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఔట్ లెట్లో లీటరు వ్యర్థాల్లో 100 శాతం వరకు లెడ్ స్థాయి ఉంది. నిర్దేశిత స్థాయి 0.02 మి.గ్రా/లీటర్ కాగా, 0.19 మి.గ్రా ఉంది.
- ఎల్‌వీఆర్ఎల్ఏ ప్లాంట్ సమీపంలోని బోరు నీటిలో లెడ్ స్థాయి 200% ఉంది. నిర్దేశిత స్థాయి 0.01 మి.గ్రా./లీటర్ కాగా, 0.03 మి.గ్రా ఉంది.
- కరకంబాడి సమీప గొల్లపల్లి చెరువు నీటిని పరీక్షించగా 500% లెడ్ ఉంది. ఈపీటీఆర్ఐ నివేదిక ప్రకారం లీటరు నీటిలో నిర్దేశిత స్థాయి 0.01 మి.గ్రా./లీటర్ కాగా, 0.06 మి.గ్రా ఉంది.
- కరకంబాడి చెరువు నీటిలో 90 శాతం అధికంగా లెడ్ ఉంది. 0.019 మి.గ్రా ఉంది.
- పరిశ్రమకు ఎదురుగా ఉన్న నాయుడు చెరువు నీటిలో 1100% అధికంగా లెడ్ ఉంది. నిర్దేశిత ప్రమాణాలు 0.01 మి.గ్రా కాగా, 0.012 మి.గ్రా ఉంది.
- మల్లెమడుగు రిజర్వాయర్ నీటిని పరీక్షించగా 200%అధికంగా లెడ్ ఉంది. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం 0.01 మి.గ్రా./లీటర్ కాగా, 0.03 మి.గ్రా ఉంది.
- ప్రమాదకర వ్యర్థాలను (లెడ్తో కూడిన గ్లాసులు, కాటన్) ఇతర వ్యర్థాలతో పాటు విడుదల చేస్తున్నట్లు ఈపీటీఆర్ఐ గుర్తించింది. సమీపంలోని బీసీ కాలనీ వద్ద గోతులలో ఘన వ్యర్థాలు వేసినట్లు కూడా గుర్తించింది. లెడ్ కలుషిత ట్రేలు వేసిన గోతులలో సేఫ్టీ షూ, మాస్కులు కూడా పడేశారు.
- వ్యర్థాలతో ఎండిపోయిన బురదలో అధిక మోతాదులో లెడ్ 105600 మి.గ్రా/కేజీగా ఉంది. దీనిని ఎక్కడ నిల్వ చేస్తున్నదో, ఎక్కడ పడేస్తుందో సంస్థ తెలుపలేదు.
- గృహ వినియోగ వ్యర్థాల్లో ఉద్యోగులు వాడిన గ్లౌజులు, ఇతర చెత్త పడేస్తున్నట్లు గుర్తించారు. కరకంబాడి గ్రామ సమీపంలోని వాగు వద్ద చట్ట విరుద్ధంగా ప్రమాదకర వ్యర్థాలను తగులబెడుతున్నట్లు గుర్తించారు.
- ప్రమాదకర వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయటం, కాల్చడం, పూడ్చటం ప్రమాదకర వాయువులను విడుదల చేయటం చట్టరీత్యా నేరం. అటువంటి ఉల్లంఘనలు అనేకం జరుగుతున్నట్లు ఈపీటీఆర్ఐ గుర్తించింది.

అసాధారణ స్థాయిలో అమరరాజా కాలుష్యం

అమరరాజా బ్యాటరీస్ తిరుపతి, చిత్తూరు యూనిట్ల పరిసరాల్లో పర్యావరణ కాలుష్యం అసాధారణ స్థాయిలో ఉంది. ఆ యూనిట్లు, వాటి పరిసరాల్లో సేకరించిన శాంపిల్స్‌ను పీసీబీ లేబొరేటరీ, హైదరాబాద్‌లోని ఈపీటీఆర్ఐ (ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్)లలో విశ్లేషించగా ఈ విషయాలు బయటపడ్డాయి. అక్కడ వాడిన నీటిని ట్రీట్ చేయకుండా బయటకు వదలడంతో ఆ నీటిని వాడిన పరిసరాల్లోని మొక్కలు, మనుషులు, జంతువుల్లోకి లెడ్ ప్రవేశించే పరిస్థితి నెలకొంది. డబ్ల్యూహెచ్‌వో గుర్తించిన 10 అత్యధిక ప్రమాదకరమైన మెటల్స్‌లో లెడ్ ఒకటి.

– ఎస్ఆర్‌కేఆర్ విజయ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి (గతేడాది తనిఖీల అనంతరం)

క్లుప్తంగా

సెర్ప్ ఉద్యోగులకూ 62 ఏళ్ల వయో పరిమితి!

సాక్షి, అమరావతి: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లోని నిర్దిత కాలపరిమితితో కూడిన కాంట్రాక్టు ఉద్యోగుల గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచడంతో పాటు కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో జరిగిన సెర్ప్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో వీటిపై చర్చించారు. ఈ అంశాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు.

బయో డీగ్రేడబుల్ బ్యాగులతో ప్లాస్టిక్‌కు చెక్!

బేతంచెర్లలో ప్లాంటు ఏర్పాటుకు చర్యలు



కలెక్టర్ కోటేశ్వరరావుకు బయో డీగ్రేడబుల్ బ్యాగు చూపిస్తున్న బి.జయలక్ష్మి

కర్నూలు(సెంట్రల్): ప్లాస్టిక్ బ్యాగ్‌ల నియంత్రణకు వీలుగా త్వరలో బయో డీగ్రేడబుల్ బ్యాగులు మార్కెట్‌లోకి రానున్నాయి. ఇవి చూడడానికి ప్లాస్టిక్ సంచుల మాదిరిగానే ఉంటాయి. కానీ వీటిని ప్రకృతికి హాని కలగని విధంగా తయారు చేస్తారని.. భూమి మీద పడిన 120 రోజులకు ఇవి ఎరువుగా మారుతాయని వ్యాపారవేత్త బుగ్గన జయలక్ష్మి తెలిపారు. ఈ బ్యాగుల పరిశ్రమను నంద్యాల జిల్లా బేతంచెర్లలో జీఎల్ బయో ప్రొడక్ట్స్ పేరుతో ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఇందుకు తగిన సహకారం అందేలా చూడాలని ఆమె శనివారం కర్నూలు కలెక్టర్ పి.కోటేశ్వరరావును కోరారు.

చిరుత మృతి



చిరుత కళేబరం

కుందుర్పి: అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలోని పాతన్న తోట సమీపంలో చిరుత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. శనివారం సాయంత్రం అటుగా వెళ్లిన పశువుల కాపరులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అప్పటికే చీకటి పడడంతో అధికారులు పరిశీలించడానికి సాధ్యపడలేదు. ఆదివారం ఉదయం వచ్చి పరిశీలిస్తామని చెప్పారు. కాగా..చిరుత కళేబరం ఎండిపోయింది. దీన్నిబట్టి నాలుగు రోజుల క్రితమే చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఎవరైనా విషం పెట్టి చంపారా? లేక ఏదైనా ప్రమాదం వల్ల చనిపోయిందా అన్నది పోస్టుమార్టంలో తేలాల్సి ఉంది.

97.01% పింఛన్ల పంపిణీ పూర్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60,44,643 మంది అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఈ నెల పింఛన్ డబ్బుల పంపిణీ పూర్తయ్యింది. శనివారం కూడా వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. మొత్తం 62.31 లక్షల మంది లబ్ధిదారులకు ఈనెల 1న పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం రూ.1,584.86 కోట్లను విడుదల చేసింది. అందులో రూ.1,537 కోట్లను వలంటీర్లు లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటి వరకు 97.01 శాతం మందికి పింఛన్లు అందజేయగా.. మిగిలిన వారికోసం మరో రెండు రోజులు వలంటీర్ల ఆధ్వర్యంలో పంపిణీ కొనసాగుతుందని సెర్ప్ అధికారులు వెల్లడించారు.



ఏలూరు నగరంలో ఎస్‌కే జాఫర్ షరీఫ్‌కు దివ్యాంగ పింఛను సొమ్ము అందజేస్తున్న వార్డు వలంటీర్ జి.వినోద్



గుంటూరు ఏటీ అగ్రహారంలో పరసా సుజాతకు దివ్యాంగ పింఛన్ అందజేస్తున్న వార్డు వలంటీర్ షర్మిల



ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో సీతమ్మకు పింఛను ఇస్తున్న వలంటీర్ కిరణ్‌కుమార్



ఒంగోలులో దివ్యాంగురాలు గాయత్రికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జ్యోతి

రక్షణ శాఖ ఇలాకా.. విశాఖ

భారత నేవీలో కీలక కేంద్రంగా విశాఖపట్నం

ఒడిశా నుంచి తమిళనాడు వరకు 15 స్థావరాల ద్వారా తీరగస్తీ

శత్రు దేశమైన పాకిస్తాన్‌తో యుద్ధం జరిగితే.. ఆ యుద్ధంలో మన త్రివర్ణ పతాకం రెపరెపలాడితే.. ఆ చిరస్మరణీయ విజయానికి మన విశాఖ వేదికైతే.. ఎంత గర్వంగా ఉంటుందో మాటల్లో చెప్పలేం. ఈ విజయానికి గుర్తుగా ఏటా డిసెంబర్ 4వ తేదీన భారత నౌకాదళ దినోత్సవం నిర్వహిస్తున్నారు. జాతి గర్వించదగ్గ గెలుపునకు గుర్తుగా బీచ్ రోడ్‌లో 'విక్టరీ ఆఫ్ సీ' స్థూపం నిర్మించారు. 75 ఏళ్లలో భారత నౌకాదళం ప్రపంచంలోనే అతి పెద్ద దళాల్లో ఒకటిగా సమర్థమైన నౌకాదళ శక్తిగా మారగా.. దేశంలోనే ప్రధాన కేంద్రంగా తూర్పు నౌకాదళం మారింది.

- చురుగ్గా అండర్‌గ్రౌండ్ బేస్ వర్క్ పనులు
- నౌకాదళ ఆయుధ సంపత్తి పరీక్ష కేంద్రాలూ ఇక్కడే
- నేడు నావికాదళ దినోత్సవం

సాక్షి, విశాఖపట్నం: దేశానికి తూర్పు తీరం వ్యూహాత్మక రక్షణ ప్రాంతం. సహజ సిద్ధమైన భౌగోళిక రక్షణతో పాటు శత్రు దేశాలకు సుదూరంగా ఉండటం తూర్పు నౌకాదళం ప్రత్యేకత. అందుకే రక్షణ అవసరాల దృష్ట్యా బ్రిటిష్ పాలకులు విశాఖపట్నాన్ని కీలకంగా భావించారు. ఇందులో భాగంగానే విశాఖలో తూర్పు నావికా దళం ఏర్పాటైంది. 1923 డిసెంబర్‌లో విశాఖను తూర్పు తీరంలో వ్యూహాత్మక కేంద్రంగా గుర్తించారు. రెండో ప్రపంచ యుద్ధ కాలమైన 1942–45 మధ్య కాలంలో విశాఖ తీరాన్ని ప్రధానంగా వినియోగించుకున్నారు. ఇక్కడి నుంచే బర్మాకు ఆయుధాలను రవాణా చేశారు. స్వాతంత్ర్యానంతరం 1954లో విశాఖ నేవీ పోస్టును కమాండర్ హోదాకు పెంచుతూ.. బేస్ రిపేర్ ఆర్గనైజేషన్ కార్యకలాపాలు ప్రారంభించారు. 1962లో ఇండియన్ నేవీ హాస్పిటల్ సర్వీసెస్(ఐఎన్‌హెచ్ఎస్) కల్యాణి ప్రారంభమైంది. 1967 జూలై 24న కమాండర్ హోదాను రియర్ అడ్మిరల్ హోదాకు అప్‌గ్రేడ్ చేయడంతో పాటు తూర్పు తీరంలో ఫ్లాగ్ ఆఫీసర్స్ పోస్టులను మంజూరు చేశారు. 1968 మార్చి 1న విశాఖ ప్రధాన కేంద్రంగా తూర్పు నౌకాదళం (ఈఎన్‌సీ) కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. 1971 మార్చి 1న ఈఎన్‌సీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ నియామక శకం మొదలైంది. క్రమక్రమంగా ఈఎన్‌సీ విస్తరించింది. 1971 నవంబర్ 1 నుంచి ఈఎన్‌సీ ఫ్లీట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. తొలి ఈఎన్‌సీ చీఫ్‌గా రియర్ అడ్మిరల్ కేఆర్ నాయర్ నియమితులయ్యారు.

రక్షణలో వెన్నెముక


పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరి వరకూ 2,600 కి.మీ. నిడివి కలిగిన తూర్పు తీరంలో 30 శాతం అంటే.. 6 లక్షల చ.కి.మీ. పరిధిలో ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్ విస్తరించి ఉంది. ఈ తీరంలో 13 మేజర్ పోర్టులున్నాయి. భారత సర్కారు లుక్ ఈస్ట్ పాలసీ ప్రవేశపెట్టిన తర్వాత.. సముద్ర వాణిజ్యానికి తూర్పు తీరం ప్రధాన కేంద్రంగా మారడంతో వాణిజ్య నౌకల రక్షణ బాధ్యత కూడా తూర్పు నౌకాదళమే నిర్వర్తిస్తోంది. దీంతోపాటు డీఆర్‌డీవో కార్యకలాపాలకు కూడా తూర్పు తీరమే వేదికగా మారింది. పలు క్షిపణులు తయారు చేసే నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీస్(ఎన్ఎస్‌టీఎల్) విశాఖలోనే ఏర్పాటైంది. ఇలా ఈఎన్‌సీ విస్తరించుకుంటూ బలీయమైన శక్తిగా మారింది. తీర ప్రాంత రక్షణలో వెన్నెముకగా ఉన్న ఈఎన్‌సీ.. స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన నౌకలతో పాటు విదేశాల నుంచి కొనుగోలు చేసిన యుద్ధ నౌకలతో ఇండియన్ నేవీ.. ఎప్పటికప్పుడు నౌకా సంపత్తిని పెంచుకుంటూ.. శత్రుదుర్భేద్యంగా మారుతోంది. తూర్పు నౌకాదళం పరిధిలో 40 వరకూ యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్‌లున్నాయి.

అస్త్ర పరీక్షల కేంద్రం



టార్పెడోలు

నౌకాదళ ఆయుధ పరీక్షలకు విశాఖ కేంద్ర బిందువుగా మారనుంది. ప్రధానంగా సముద్రంలో జరిగే యుద్ధాల్లో వినియోగించే ఆయుధాల పరీక్ష కేంద్రాన్ని రక్షణ శాఖ నెలకొల్పుతోంది. ఇలాంటి కేంద్రం దేశంలో విశాఖలోనే ఏర్పాటు కానుండటం గమనార్హం. అలాగే క్షిపణులు, రాకెట్ల పరీక్ష కేంద్రం కూడా ఇక్కడ నిర్మితమవుతోంది. దేశంలోనే తొలిసారిగా భారీ టార్పెడోలు, అండర్ వాటర్ వెపన్స్ పరీక్షా కేంద్రాన్ని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) భీమిలిలో నిర్మించనుంది.




తొలి కాంపోజిట్ ఇండోర్ షూటింగ్ రేంజ్

సెయిలర్స్‌లో ఫైరింగ్ స్కిల్స్ పెంపొందించడం కోసం భారత నౌకాదళం అత్యాధునిక సాంకేతికతతో లైవ్ ఫైరింగ్ సిస్టమ్‌ను నిర్మించింది. విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నౌకాదళంలో ఈ సౌకర్యాన్ని ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా దీన్ని నిర్మించారు.

నేను విఫలమైన రాజకీయ నాయకుడిని

సీఏ విద్యార్థుల సెమినార్‌లో పవన్‌కళ్యాణ్



సాక్షి, అమరావతి: ఇప్పటికైతే 'తానొక ఫెయిల్యూర్ రాజకీయ నాయకుడిని' అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీన్ని తాను అంగీకరిస్తున్నానని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో సీఏ విద్యార్థులతో నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. రాజకీయాల్లో విఫలమయ్యానని తానేమీ బాధపడడం లేదన్నారు. తాను కనీసం ప్రయత్నం చేశానని అనుకుంటానన్నారు. ఫెయిల్యూర్ కూడా సగం విజయంతో సమానమని భావిస్తున్నానని తెలిపారు. సినిమాల్లో హీరోగా నటించాలని తాను ఎప్పుడూ కోరుకోలేదన్నారు. తన మొదటి సినిమా ఫ్లాప్ అయిందని గుర్తుచేశారు. ఆ అపజయం తర్వాత కూడా తానెప్పుడూ నిరుత్సాహపడలేదన్నారు. తన విజయాల గ్రాఫ్ ఏడో సినిమా తర్వాత మాత్రమే పెరిగిందని తెలిపారు. ఆ తర్వాత కూడా ఆరేడేళ్లపాటు అపజయాలనే చవిచూశానన్నారు. ఆ తర్వాతే 'గబ్బర్ సింగ్' సినిమా విజయం దక్కిందని వెల్లడించారు. జీవితంలో అపజయాలు, విజయాలు సర్వసాధారణమన్నారు. విజయం కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తతతో ఉంటూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఏ విద్యార్థులకు సూచించారు. తాము ఊహించే ఉద్యోగం దొరక్కపోవచ్చని, దొరికిన ఉద్యోగంలోనే తమ విజయాన్ని వెతుక్కోవాలన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. 'అపజయం ఎదురైనా చింతించవద్దు.. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు' అని పవన్ సూచించారు.

మనుగడ కోసమే చంద్రబాబు సంక్షేమ రాగం

- వచ్చే ఎన్నికల్లోనూ బాబుకు భంగపాటు తథ్యం
- మంత్రి దాడిశెట్టి రాజా



తుని: క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించిన చంద్రబాబు.. తన మనుగడ కోసమే సంక్షేమ పథకాల విషయంలో సీఎం వైఎస్ జగన్ బాటలోనే పయనిస్తానంటూ ప్రజలను మరోసారి మభ్యపెడుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా విమర్శించారు. వారం రోజులుగా చంద్రబాబు పర్యటనలకు ప్రజాస్పందన కనిపించక పోవడంతో కొత్తరాగం ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి శనివారం కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'నేను మారాను, ప్రజలకు సేవ చేస్తాను..' అని చెబుతున్న చంద్రబాబు 2014 ఎన్నికల సమయంలో అదే మాట చెప్పి అధికారంలోకి వచ్చారని, తర్వాత జన్మభూమి కమిటీలు, దుష్టచతుష్టయంతో కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లోను అదే పల్లవి వల్లించినా ప్రజలు నమ్మలేదని, 23 సీట్లకు పరిమితం చేశారని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను తప్పుపడుతూ ఒక అబద్ధాన్ని 100 సార్లు చెప్పి దాన్ని నిజం చేయాలని చూశారని, ప్రజలు నమ్మడంలేదని తెలుసుకుని నీతిసూత్రాలు వల్లిస్తున్నారని దుయ్యబట్టారు. మనకంటే పలు రాష్ట్రాలు అప్పులు ఎక్కువ చేసినా, ఆ విషయానికి మసిపూసి రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అమరరాజా సంస్థకు దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీలున్నాయని, తెలంగాణలో పెడితే రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ యాగీ చేయడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు ఏమైపోయినా మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు పట్టించుకోరన్నారు. ఎల్లో మీడియా, చంద్రబాబు కోసమే యనమల పనిచేశారని విమర్శించారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుంటే కేంద్రానికి లేఖలు రాస్తారన్నారు. తుని నియోజకవర్గానికి బల్క్‌డ్రగ్ పరిశ్రమ వస్తే ఎందుకు అడ్డుపుల్ల వేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాలను గెలుచుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

యుద్ధ నౌకల్లోనూ మహిళలు

తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: యుద్ధ నౌకల విధుల్లోనూ మహిళలను భాగస్వామ్యం చేసే అంశంపై సమగ్ర అధ్యయనం జరుగుతోందని తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా తెలిపారు. ఐఎన్ఎస్ జలశ్వలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే అగ్నిపథ్ ద్వారా మహిళలను నియమిస్తున్నట్టు చెప్పారు. భారత నావికాదళ చరిత్రలో మొదటిసారిగా ఆఫీసర్ కేడర్ కంటే తక్కువ స్థాయిలో మహిళల నియామకాలు చేపడుతున్నామని వెల్లడించారు. విశాఖలో ఆదివారం జరగనున్న నేవీ డే ఉత్సవాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించి, యుద్ధ విన్యాసాల్ని తిలకిస్తారని పేర్కొన్నారు. ఈ ఏడాది వేడుకల్లో అదనంగా ఐఎన్ఎస్ ఢిల్లీ, ఐఎన్ఎస్ కొచ్చి, మిగ్–29 వంటి యుద్ధ నౌకలు, విమానాలు పాలుపంచుకుంటున్నాయని తెలిపారు. నేవీ డే సందర్భంగా రూపొందించిన మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఆఫీసర్ కేడర్‌లో 6 శాతం మహిళలు

ప్రస్తుతం తూర్పు నావికాదళం ఉద్యోగుల్లో 6 శాతం మంది మహిళలు ఉన్నారని, వీరందరూ ఆఫీసర్ కేడర్‌లో పని చేస్తున్నారని బిస్వజిత్ దాస్‌గుప్తా వివరించారు. భారత నావికాదళ చరిత్రలో మొదటిసారిగా అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఆఫీసర్ కేడర్ కంటే తక్కువ కేడర్‌లో మహిళల నియామకం జరుగుతోందన్నారు. 3 వేల మందికి పైగా అగ్నివీర్స్ నియమితులయ్యే అవకాశం ఉందని, వీరిలో 324 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో జరిగే నియామకాల్లో 20 శాతం మంది మహిళలను ఎంపిక చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా, తూర్పు నావికాదళం రాంబిల్లి వద్ద మరో నేవల్ బేస్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని చెప్పారు. 2024 ప్రథమార్థంలో నేవల్ బేస్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

ఐఎన్ఎస్ దేగా మరింత అభివృద్ధి

మిగ్–29తో పాటు అనేక కొత్త యుద్ధ విమానాలు తూర్పు నావికాదళం అమ్ముల పొదిలోకి చేరుతున్నాయన్నారు. ఇందుకు అనుగుణంగా ఐఎన్ఎస్ దేగాను మరింత విస్తరించి అభివృద్ధి చేయనున్నామన్నారు. స్వదేశీ నావికాదళ అవసరాల కోసం ప్రత్యేకంగా కోయంబత్తూరులో సెంటర్ ఫర్ ఇండిజనైజేషన్ అండ్ సెల్ఫ్ రిలయన్స్ (సీఐఎస్ఆర్) సెల్‌ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా 91 ప్రాజెక్టులు చేపడుతుండగా.. ఇందులో 100 స్టార్టప్స్‌తో పాటు ఎంఎస్ఎంఈలు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. డాక్ యార్డులో 188 ఎంఎస్ఎంఈలకు సుమారు రూ.120 కోట్ల పనులను అప్పగించామన్నారు.

సరిహద్దు దేశాలపై నిరంతర నిఘా

భారత సరిహద్దు దేశాల వెంబడి సముద్ర జలాల్లో చైనాతో పాటు వివిధ దేశాల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచామని బిస్వజిత్ దాస్‌గుప్తా చెప్పారు. సరిహద్దు దేశాల్లోని సముద్ర జలాల్లో చైనాతోపాటు వివిధ దేశాల కార్యక్రమాలను నిరంతరం గమనిస్తున్నామని చెప్పారు. శ్రీలంకలో చైనా అభివృద్ధి చేస్తున్న పోర్టుతో వెంటనే వచ్చిన సమస్య ఏమీ లేదని.. అయినా నిరంతరం భారత నౌకాదళం అప్రమత్తంగా ఉందని వివరించారు. ఈ ఏడాదిలో తూర్పు నావికాదళం స్నేహపూర్వక దేశాలతో కలిసి 13 ద్వైపాక్షిక విన్యాసాలతో పాటు 5 బహుళపాక్షిక విన్యాసాలు నిర్వహించిందని చెప్పారు.

క్షేత్ర స్థాయిలో వాస్తవ ప్రగతిని పరిశీలించండి

▶ మొదటి పేజీ తరువాయి

ప్రగతి లక్ష్యాల అమలు తీరు తెన్నులను తెలుసుకొనేందుకు, వాటిని మరింత మెరుగ్గా అమలు చేసి, లక్ష్యాన్ని సాధించేందుకు క్షేత్రస్థాయి తనిఖీలు, పర్యవేక్షణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు పదిహేను రోజులకు ఒకసారి ఒక గ్రామ, వార్డు సచివాలయానికి వెళ్లి, తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు సమాచారం, ప్రచారం లేకుండా తనిఖీలకు వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. వచ్చే ఏడాది డిసెంబరు వరకు నెలకు కచ్చితంగా రెండు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లాలని తెలిపింది. ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా తొలి దశలో మహిళా శిశు సంక్షేమం, విద్యకు సంబంధించిన ఎనిమిది సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనకు సంబంధించి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలని చెప్పింది. వాటి అమలులో లోటుపాట్లు ఏమైనా ఉంటే సరిదిద్ది, సమర్థంగా అమలయ్యేలా సచివాలయాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పూర్తిగా సఫలమయ్యాక పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపింది. సచివాలయాల నుంచి సేకరించిన వివరాలు, ఇంటింటి సర్వే సమాచారంతో పాటు వారు గమనించిన పరిస్థితులపైన కూడా రిమార్కు రూపంలో పూర్తిస్థాయి నివేదికలో ఇవ్వాలని తెలిపింది.

సచివాలయం నుంచి సేకరించాల్సిన సమాచారమిది..

- సచివాలయం పరిధిలో కౌమారదశలో ఉన్న (10 ఏళ్ల నుంచి 19 ఏళ్లలోపు) మహిళలు ఎంత మంది ఉన్నారు? వారిలో ఎంత మందికి రక్తహీనత ఉంది? వారు ఎంత శాతం ఉన్నారు? రక్తహీనత ఉన్న వారికి ఐఎఫ్ఏ టాబ్లెట్లు, పౌష్టికాహారం అందిస్తున్నారా?
- గర్భిణులు ఎంత మంది ఉన్నారు? 15 ఏళ్ల నుంచి 49 సంవత్సరాల గర్భిణుల్లో రక్తహీనత కలిగిన వారు ఎంత మంది? వారికి అవసరమైన మందులు, పౌష్టికాహారం రెగ్యులర్‌గా అందిస్తున్నారా ?
- ఐదేళ్ల లోపు పిల్లలు ఎంత మంది? ఎంత మంది పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్తున్నారు? ఎదుగుదల లేక కుంచించుకపోయిన పిల్లలు ఎంత మంది? వారికి సకాలంలో టీకాలు, నులిపురుగుల నివారణ మందులు, పోషకాహారం అందిస్తున్నారా? మహిళా పోలీసులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేస్తున్నారా లేదా?
- తక్కువ బరువుగల ఐదేళ్లలోపు పిల్లలు ఎంత మంది? ఎంత మంది అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్నారు? ఈ పిల్లలకు పూర్తిగా టీకాలు వేశారా? పోషకాహారం, మందులు అందిస్తున్నారా లేదా?
- ప్రాథమిక విద్యలో 1 నుంచి 8వ తరగతి వరకు నికర నమోదు రేషియో ఎలా ఉంది? 6 నుంచి 13 ఏళ్ల లోపు పిల్లలు ఎంతమంది ఉన్నారు? ఎంత మంది ఎలిమెంటరీ స్కూల్స్‌లో నమోదయ్యారు? డ్రాపవుట్లు ఉంటే అందుకుగల కారణాలు ఏమిటి?
- ఉన్నత సెకండరీ విద్య 11 – 12 తరగతుల్లో స్థూల నమోదు నిష్పత్తి విషయంలో సంక్షేమ, విద్యా అసిస్టెంట్ ఎలా పనిచేస్తున్నారు? 16 నుంచి 17 సంవత్సరాల వయస్సుగల వారు ఎంత మంది ఉన్నారు? వీరిలో ఎంత మంది ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, డిప్లొమా, ఐటీఐలో నమోదు అయ్యారు? డ్రాపవుట్స్ ఉంటే అందుకు కారణాలు ఏమిటి?
- ఎన్ని స్కూల్స్ ఉన్నాయి? ఎన్ని స్కూల్స్‌కు కనీస వసతులైన మంచినీరు, విద్యుత్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు లేవు? వసతుల్లేకపోవడానికి కారణాలు ఏమిటి?
- స్కూళ్లలో ప్రధానంగా బాలికల టాయిలెట్ల నిర్వహణ, స్థితి ఎలా ఉంది? ఎన్ని స్కూళ్లకు బాలికల కోసం విడిగా టాయిలెట్లు ఉన్నాయి? ఏదైనా సమస్య ఉంటే అందుకు కారణాలు ఏమిటి?

నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పౌరసన్మానం

▶ మొదటి పేజీ తరువాయి

ఆదివారం, సోమవారం విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ద్రౌపది ముర్ము పాల్గొంటారు.

రాష్ట్రపతి పర్యటన ఇలా..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ఉదయం 8 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుంచి పోరంకి మురళి రిసార్ట్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పౌర సన్మాన కార్యక్రమానికి హాజరవుతారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్రపతిని ఘనంగా సన్మానిస్తారు. అనంతరం అక్కడి నుంచి ద్రౌపది ముర్ము రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ ఇచ్చే అధికారిక విందులో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నంలోని నావల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో నూతన రహదారులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఆదివారం రాత్రి విశాఖపట్నం నుంచి నేరుగా తిరుపతి చేరుకుంటారు. సోమవారం ఉదయం తిరుమలలో స్వామివారి దర్శనం చేసుకుని గోశాలను సందర్శిస్తారు. తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులతో ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా భేటీ అవుతారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతి నుంచి నేరుగా ఢిల్లీకి పయనమవుతారు.

పటిష్ట పోలీసు భద్రత..

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా 3,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత కల్పిస్తున్నారు. ఇందులో ఐదుగురు ఎస్పీలు, నలుగురు డీసీపీలు, 12 మంది ఏసీపీలు, 35 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 75 మంది ఎస్ఐలతోపాటు సిబ్బంది ఉన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో ఏర్పాట్లను కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గన్నవరం నుంచి పోరంకికి, అలాగే పోరంకి నుంచి విజయవాడకు ట్రయల్ రన్ నిర్వహించారు. గన్నవరం విమానాశ్రయాన్ని భద్రతా దళాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. అదేవిధంగా రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పోలీసులు తెలిపారు.

సీఎం జగన్ పర్యటన వివరాలు..

- సీఎం వైఎస్ జగన్ ఉదయం 10.25 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతారు.
- అనంతరం 11.25–12.15 గంటల మధ్య పోరంకి మురళి కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌర సన్మానం కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. అనంతరం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.
- 12.50 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి రాజ్‌భవన్‌కు బయలుదేరి 1.00–2.15 మధ్య రాష్ట్రపతి గౌరవార్థం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన అధికారిక విందులో సీఎం పాల్గొంటారు.
- అనంతరం 2.35 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలికి తాడేపల్లి నివాసానికి సీఎం చేరుకుంటారు.

నేడు విశాఖకు రాష్ట్రపతి

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం/మహారాణిపేట (విశాఖ దక్షిణ): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం విశాఖపట్నం రానున్నారు. నేవీ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. ఆదివారం గన్నవరం విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 3.25 గంటలకు నేవల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. సాయంత్రం 4.05 గంటలకు చోళా సూట్ నుంచి నేవీ డే ఉత్సవాలకు ఆర్కే బీచ్‌కు చేరుకుంటారు. అక్కడ యుద్ధ విన్యాసాల్ని తిలకిస్తారు. సాయంత్రం 6.10 గంటలకు అనంతగిరిలో నేవీ డే రిసెప్షన్‌లో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు విశాఖ నుంచి తిరుపతి బయలుదేరివెళ్తారు. నేవీ డే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి అజయ్‌భట్, భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్ కూడా పాల్గొంటారు. కాగా గవర్నర్ హరిచందన్ ఆదివారం మధ్యాహ్నం 3.45 గంటలకు విశాఖ వచ్చి రాష్ట్రపతితో కలిసి నేవీ డే ఉత్సవాలను తిలకిస్తారు.

రాష్ట్రపతి ప్రారంభించనున్న ప్రాజెక్టులు ఇవే..

- కర్నూలులో డీఆర్‌డీవో నిర్మించిన నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్‌తో పాటు నిమ్మలూరులో నిర్మించిన అడ్వాన్స్‌డ్ నైట్‌విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారు.
- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఎన్‌హెచ్–340లో భాగంగా రాయచోటి నుంచి అంగళ్లు వరకు నిర్మించిన జాతీయ రహదారి, ఎన్‌హెచ్–205లో భాగంగా నిర్మించిన నాలుగు లైన్ల ఆర్‌వోబీని ప్రారంభిస్తారు. అలాగే ఎన్‌హెచ్–342లో భాగంగా ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి వరకు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
- ఎన్‌హెచ్–44లో భాగంగా కర్నూలు టౌన్‌లోని ఐటీసీ జంక్షన్‌లో ఆరులైన్ల గ్రేడ్ సెపరేటెడ్ స్ట్రక్చర్, స్లిప్ రోడ్స్, డోన్ నగర శివారులోని కంబాలపాడు జంక్షన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్లు, రహదారుల్ని ప్రారంభిస్తారు.
- రాజమండ్రిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, సైన్స్ సెంటర్‌ని ప్రారంభిస్తారు.

వైఎస్సార్‌సీపీకి టీడీపీ ప్రత్యామ్నాయం కాదు: జీవీఎల్



ఒంగోలు టౌన్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీకి టీడీపీ ప్రత్యామ్నాయం కాదని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. శనివారం ఒంగోలు వచ్చిన ఆయన.. స్థానిక మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వస్తే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెబుతున్న చంద్రబాబు.. తన హయాంలో ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వెలిగొండ ప్రాజెక్టును దసరా, సంక్రాంతి అంటూ వాయిదాలు వేస్తూ వచ్చారని, ఎన్నికలకు ముందు రామాయపట్నం పోర్టుకు హడావుడిగా శంకుస్థాపన చేశారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు.

సంతోషముగా నుండుటకంటెను,
తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుట కంటెను,
శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసికొంటిని.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** శు.ఏకాదశి ఉ.7.22 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** రేవతి ఉ.8.34 వరకు, తదుపరి అశ్విని, **వర్జ్యం:** తె.4.37 నుండి 6.13 వరకు (తెల్లవారితే సోమవారం), **దుర్ముహూర్తం:** సా.3.50 నుండి 4.34 వరకు, **అమృతఘడియలు:** రా.1.50 నుండి 2.44 వరకు, గీతాజయంతి.

సూర్యోదయం : 6.19
సూర్యాస్తమయం : 5.20
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మల్లికార్జున్ ఖర్గే (కాంగ్రెస్ అధ్యక్షుడు) రాయని డైరీ


మాధవ్ శింగరాజు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్ట్రాటజీ గ్రూపు మీటింగ్ ముగిశాక అందరం బయటికి వచ్చేస్తుంటే, ఆ సమీపంలో ఎవరూ లేకుండా చూసి.. "ఏదైనా మన చేతుల్లో లేనప్పుడే కదా ఖర్గేజీ, దానిని మన చేతుల్లోకి తీసుకోవాలి.." అన్నారు వేణుగోపాల్!

అశోక్ గెహ్లోత్ వర్గంలో చెయ్యి దాటిన వారిపై ఇప్పటివరకు కూడా చర్య తీసుకోకపోవడం గురించే ఆయన మాట్లాడుతున్నది. నిజానికి స్ట్రాటజీ గ్రూపు మీటింగ్‌లో వాళ్లిద్దరి ప్రస్తావనా రాలేదు. మరెందుకు వేణుగోపాల్ నా దగ్గర రాజస్థాన్ సంక్షోభం గురించి మాట్లాడినట్లు!

రాజస్థాన్‌లో గెహ్లోత్‌కి, సచిన్ పైలట్‌కి పడటం లేదు. సచిన్‌ని సీఎం కానివ్వకూడదని గెహ్లోత్. గెహ్లోత్‌కు సీఎంగా కొనసాగే అర్హత లేదని సచిన్.

అప్పటికీ వాళ్లిద్దరినీ కలిపి, వాళ్లిద్దరితో కలిసి ఎవరింట్లోనో తీయించుకున్న గ్రూప్ ఫొటోను మీడియాకు విడుదల చేశారు వేణుగోపాల్. అంటే, రాజస్థాన్ కాంగ్రెస్‌లో అంతా బాగుందని చెప్పడం!



అయితే అదొక్కటే కాదనిపిస్తోంది వేణుగోపాల్ చెప్పదలచింది. 'ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నేను చేయగలిగింది చేశాను. ఏఐసీసీ అధ్యక్షుడిగా మీరు చేయవలసిందే నెలకు పైగా పెండింగులో ఉంది..' అని నాకు గుర్తు చెయ్యడం కూడా కావచ్చు!

"సమయం కోసం వేచి ఉన్నప్పుడు సమయం మించిపోతోందే అని తొందరపడకూడదు వేణుగోపాల్.." అన్నాను.

భారత్ జోడో యాత్ర కీలకమైన సమయంలో నిన్న రాత్రే రాజస్థాన్‌లోకి అడుగుపెట్టింది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ చేస్తున్న 3,637 కి.మీ పాదయాత్రలో రాజస్థాన్ ఒక్కటే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రం. రాహుల్ రాజస్థాన్‌లో నడిచినన్ని రోజులూ గెహ్లోత్, పైలట్ ఎవరి కత్తుల్ని వాళ్లు.. వాళ్ల ఒరల్లో పెట్టేసుకున్నంత మాత్రాన సరిపోదు. ఇద్దరూ ఒకే ఒరలో పెట్టుకుని కనిపించాలి.

"కానీ ఖర్గేజీ.. మీరు గెహ్లోత్‌పైన గానీ, ఆయన అనుచరుల పైన గానీ చర్య తీసుకోలేకపోతున్నారని పార్టీలో ఎవరూ పైకి అనలేకపోతున్నారు. సోనియాజీ కూడా స్ట్రాటజీ మీటింగ్‌లో ఆ సంగతిని దాటేశారు గమనించారా?! గెహ్లోత్ అధ్యక్ష పదవిని తప్పించుకోవడం, ఢిల్లీ నుంచి జైపూర్ వెళ్లి మరీ మీరు, అజయ్ మాకెన్ కలిసి పెట్టిన సీఎల్పీ మీటింగ్‌కి గెహ్లోత్ ఎమ్మెల్యేలు ఒక్కరూ రాకపోవడం క్రమశిక్షణ తప్పడమే కదా ఖర్గేజీ. అవసర సమయంలో పార్టీకి కలిసిరాని వాళ్లపై చర్య తీసుకోడానికి కూడా సమయం కోసం చూడటం అవసరమంటారా?" అన్నారు వేణుగోపాల్.

'అవును, అవసరమే వేణుగోపాల్..' అని నేను ఆయనతో అనలేదు.

రాహుల్ రాజస్థాన్‌లో రెండు వారాలు ఉంటారు. ఆయన అక్కడ ఉన్న సమయంలోనే గుజరాత్‌లో రెండో విడత పోలింగ్ జరుగుతుంది. ఆ సమయంలోనే పార్లమెంటు సమావేశాలు కూడా మొదలౌతాయి. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు కూడా ఆ సమయంలోనే వచ్చేస్తాయి. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినా పార్టీ అధ్యక్షుడిగా తొలిసారి నేను ఒక గట్టి నిర్ణయం తీసుకునే సమయం వచ్చేసినట్లే. అప్పుడు మొదట నేను గెహ్లోత్ వర్గంపై చర్య తీసుకుంటానా, లేక గెహ్లోత్ వర్గంపై చర్య తీసుకోనందుకు అజయ్ మాకెన్ పంపిన రాజీనామా పత్రాన్ని నిరాకరిస్తానా అన్నది ఇప్పుడైతే ఆలోచించవలసిన సంగతి కాదు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు ఖర్గేజీ..?" అన్నారు వేణుగోపాల్.

"రేపే కదా గుజరాత్‌లో రెండో విడత ఎన్నికలు వేణుగోపాల్. గెహ్లోత్ ఏమంటున్నారు" అని అడిగి, సమాధానం కోసం చూడకుండా నేను వెళ్లి నా కారులో కూర్చున్నాను.

గుజరాత్‌లో గెహ్లోతే ఎన్నికల ప్రచార సారథి.

జనసాధికార జైత్రయాత్ర!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



చెరువు ఒడ్డున కొంగ ఒకటి ఒంటి కాలిపై నిలబడి జపం చేస్తున్నది. అది చేపల శ్రేయస్సు కోసం ప్రార్థన చేస్తున్నదట!

నూరు ఎలుకల్ని భోంచేసిన పిల్లి ఒకటి తీర్థయాత్రలు చేస్తున్నది. ఆ ఎలుకల ఆత్మశాంతి కోసం ఆ పిల్లి మొక్కులు చెల్లిస్తున్నదట!

చంద్రబాబు 'ఖర్మ' యాత్రలు చేస్తున్నారు. 'బీసీలూ... బీసీలూ నా పార్టీ మీ కోసమే'నని వేడుకుంటున్నారు. 'దళిత సోదరులారా! నేను పుట్టింది మీ కోసమే'నని నమ్మబలుకుతున్నారు. 'ఆడబిడ్డలారా! మహిళా సాధికారతకు ఆదిగురువు నేనే'నని ఒట్టేసుకుంటున్నారు. బీదా బిక్కీ జనం కాళ్లావేళ్లా పడాల్సి రావడమేమిటి? ఇదేం ఖర్మరా బాబూ నాకంటూ నిట్టూర్పులతో కూడిన ఖర్మయాత్ర చేస్తున్నారు.

ఈ వర్గాలకు తాను చేసిన అన్యాయాన్ని గురించి మాత్రం ఆయన మాట్లాడడం లేదు. క్రూర కర్మములు నేరక జేసితి, మన్నించుమని శరణు కోరడం లేదు. తాను చేసిందంతా బలహీన వర్గాల శ్రేయస్సు కోసమేనని బహిరంగ సభా వేదికల ద్వారా దబాయిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించడంలో పెద్ద విశేషమేమీ లేదని బాబు అండ్ బృందం అభిప్రాయపడుతున్నది. బాబు అధికారంలో ఉన్న పద్నాలుగేళ్లు, ప్రతిపక్షంలో ఉన్న పదమూడేళ్ల కాలంలో ఇద్దరంటే ఇద్దరే బీసీలను రాజ్యసభకు పంపించడంలో మాత్రం చాలా గొప్ప మహత్తే ఉన్నదట!

నలుగురు ఉపముఖ్యమంత్రులు సహా డెబ్బయ్ శాతం కేబినెట్ బెర్తులు బలహీనవర్గాలకు కేటాయించడంలో సామాజిక న్యాయం లేదట! ఎనభై శాతం జనాభా గల ఈ వర్గాలకు చంద్రబాబు 40 శాతం మంత్రి పదవులివ్వడమే అసలుసిసలు న్యాయమట! బలహీనవర్గాల అభ్యున్నతికి ఏర్పాటైన పన్నెండు కార్పొరేషన్లను పడావు పెట్టినందుకు తానే పేదల బంధువునని బాబు చెప్పుకొంటున్నారు. పన్నెండును యాభై ఆరుకు పెంచి క్రియాశీలం చేయడంలో గొప్పతనమేమున్నదని ఆయన ప్రశ్నిస్తున్నారు.

కులాలకూ, మతాలకూ, ప్రాంతాలకూ అతీతంగా పేద వర్గాల ప్రజలందరూ ఈరోజున ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ వెనుక సమీకృతమవుతున్నారు. ఇందుకు కారణాలున్నాయి. ఇంతవరకూ అవకాశాలకు దూరంగా ఉన్న ప్రజాసమూహాల చెంతకు ప్రభుత్వ యంత్రాంగం కదిలి వెళ్తున్నది. ప్రజాధనం పైసాతో సహా పారదర్శకంగా కళ్ల ఎదుట ప్రవహిస్తున్నది. వెనుకబడిన ప్రజలు సమానావకాశాలను కోరుకుంటున్నారు. వెనుకబడిన ప్రాంతాలు సమానాభివృద్ధిని కోరుకుంటున్నాయి. దేశమేదైనా, రాష్ట్రమేదైనా ఈకాలపు ప్రజల గుండె చప్పుడు ఇదే! సాధికారత ఈ తరానికి తిరుమంత్రంగా మారుతున్నది. వారి ఆకాంక్షలకు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆలంబనగా మారింది. అందుకే పేద జనమంతా ఆ ప్రభుత్వంతో కలిసి నడుస్తున్నారు. ఈ పరిణామమే ప్రతిపక్షానికి కలవరం కలిగిస్తున్నది. చంద్రబాబు ఖర్మయాత్రకు ఈ కలవరమే కారణం.

చిత్తశుద్ధి లోపం వల్ల చంద్రబాబు ఖర్మ యాత్ర ఫలితమివ్వడం లేదు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బలహీనవర్గాల పట్ల చేసిన తప్పులకు ఆయన కానీ, వారసుడు గానీ క్షమాపణలు చెప్పి ఉండవలసింది. ముక్కు నేలకు రాసి ఉండవలసింది. చెవులు పట్టుకుని గుంజీలు తీసి ఉండవలసింది. ప్రజల పట్ల వారు చేసిన అవమానాలు అమానుషమైనవి. అత్యాచారాలతో సమానమైనవి. బీసీల తోకలు కత్తిరిస్తానని సాక్షాత్తూ ఆ పార్టీ మూలవిరాట్టే బహిరంగ హెచ్చరికలు చేశారు. బీసీలను, ఎస్సీలను హైకోర్టు జడ్జీలుగా నియమించరాదనీ, వారికి ఆ స్థాయి లేదనీ ఆయనే స్వయంగా కేంద్ర న్యాయశాఖకు లేఖ రాశారు. మహిళలను కించపరిచేవిధంగా మీడియా సమావేశంలోనే లింగ వివక్షాపూరితమైన వ్యాఖ్యలు చేశారు.

పార్టీలోని ఉత్సవ విగ్రహాలు చేసిన అవమానాలకు అంతూపొంతూ లేదు. స్వయాన అగ్రనేత బావమరిది, పార్టీ నాయకుడు బాలకృష్ణ బహిరంగ వేదికపై నుంచి తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలుగు ప్రజలందరూ గమనించారు. మహిళల్ని కించపరిచే మాటలను ఆయన యథేచ్ఛగా వాడేశారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఆ పార్టీ నాయకుడొకరు దళితులనుద్దేశించి 'మీకెందుకురా అధికారాలు, పదవులూ. అవేవో మేమే చూసుకుంటామ'ని ఈసడించుకున్న సంగతీ అందరికీ తెలిసిందే. అదే ఎమ్మెల్యే తన ఇసుక దోపిడీని అడ్డుకున్న మహిళా తాసిల్దారును జుట్టు పట్టుకొని అవమానించిన దృశ్యం ప్రజలను దిగ్భ్రాంతికి గురి

చిత్తశుద్ధి లోపం వల్ల చంద్రబాబు ఖర్మ యాత్ర ఫలితమివ్వడం లేదు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బలహీనవర్గాల పట్ల చేసిన తప్పులకు ఆయన కానీ, వారసుడు గానీ క్షమాపణలు చెప్పి ఉండవలసింది. ముక్కు నేలకు రాసి ఉండవలసింది. చెవులు పట్టుకుని గుంజీలు తీసి ఉండవలసింది. ప్రజల పట్ల వారు చేసిన అవమానాలు అమానుషమైనవి. అత్యాచారాలతో సమానమైనవి. బీసీల తోకలు కత్తిరిస్తానని సాక్షాత్తూ ఆ పార్టీ మూలవిరాట్టే బహిరంగ హెచ్చరికలు చేశారు. బీసీలను, ఎస్సీ లను హైకోర్టు జడ్జీలుగా నియమించరాదనీ, వారికి ఆ స్థాయి లేదని ఆయనే స్వయంగా కేంద్ర న్యాయశాఖకు లేఖ రాశాడు. మహిళలను కించపరిచేవిధంగా మీడియా సమావేశంలోనే లింగ వివక్షాపూరితమైన వ్యాఖ్యలు చేశారు.
పార్టీలోని ఉత్సవ విగ్రహాలు చేసిన అవమానాలకు అంతూపొంతూ లేదు. స్వయాన అగ్రనేత బావమరిది, పార్టీ నాయకుడు బాలకృష్ణ బహిరంగ వేదికపై నుంచి తీవ్ర అభ్యంత రకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలుగు ప్రజలందరూ గమనించారు. మహిళల్ని కించపరిచే మాటలను ఆయన యథేచ్ఛగా వాడేశారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఆ పార్టీ నాయకుడొకరు దళితులనుద్దేశించి 'మీకెందుకురా అధికారాలు, పదవులూ. అవేవో మేమే చూసుకుంటామని ఈసడించుకున్న సంగతీ అందరికీ తెలిసిందే. అదే ఎమ్మెల్యే తన ఇసుక దోపిడీని అడ్డుకున్న మహిళా తాసిల్దారును జుట్టు పట్టుకొని అవమా నించిన దృశ్యం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. బాబు కేబినెట్‌లో మంత్రిగా ఉన్న ఒకాయన 'దళితులు శుభ్రంగా ఉండరు, స్నానం చేయర'ని చేసిన నీచమైన కామెంట్ ఇంకా వెంటాడుతూనే ఉన్నది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అరాచకాలు అనేకం.

చేసింది. బాబు కేబినెట్‌లో మంత్రిగా ఉన్న ఒకాయన 'దళితులు శుభ్రంగా ఉండరు, స్నానం చేయర'ని చేసిన నీచమైన కామెంట్ ఇంకా వెంటాడుతూనే ఉన్నది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అరాచకాలు అనేకం. సభ్యసమాజంపై చేసిన ఈ నేరాలు క్షంతవ్యం కానివి. ప్రజలచుట్టూ పొర్లు దండాలు పెట్టినా ఈ పాపాలకు నిష్కృతి లేదు. కానీ కనీసం ప్రాయశ్చిత్త ప్రయత్నాన్ని కూడా వారు చేయలేదు. పశ్చాత్తాపం లేని ఖర్మయాత్రలు ఆయన ఎన్ని చేసినా ఉపయోగపడవు. ఏకేశాలు, పీకేశాలు, లోకేశాలు ఎన్ని పాదయాత్రలు చేసినా ఒరిగేది ఏమీ ఉండదు.

చరిత్ర ఎరుగని దారుణమైన ఓటమితో జనం పరాభవించినా చంద్రబాబు మనస్తత్వంలో మార్పు లేదు. ఆయన పెత్తందారీ పోకడ మొక్కబోలేదు. పేదల వ్యతిరేక భావజాలం కరిగిపోలేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లిషు మీడియం విద్యను జీర్ణించుకోలేకపోయారు. పేదలంతా ఇంగ్లిషు విద్య చదివితే నౌకర్లు, చాకర్లు ఎట్లా అనే అహంకారం బుసలు కొట్టింది. ఎల్లో మీడియా సహకారంతో తెలుగు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. జనం తిరగబడేసరికి కొన్నాళ్లు మిన్నకున్నారు. అహంకార సర్పం మళ్లీ బుసకొట్టే ప్రయత్నం చేసింది. చంద్రబాబు ఒకసారి శ్రీకాకుళం పర్యటన నుంచి వస్తూ విశాఖ జిల్లాలో ఒకచోట దారిపక్కన ఉన్న జనాన్ని చూసి ఆగిపోయి వారితో మాటామంతీ కలిపారు. 'ఆయనేదో (జగన్) ఇంగ్లిషు మీడియం అంటున్నారు. ఆయన మాటలు వినకండి. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందట. మీ పిల్లలు ఎటూ కాకుండా పోతారం'టూ వాళ్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అక్కడున్న జనం వెంటనే జై జగన్ అంటూ నినదించడంతో నెమ్మదిగా చంద్రబాబు కాలికి బుద్ధి చెప్పారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక చేతన విప్లవాత్మక రూపాన్ని సంతరించుకున్నది. ప్రజలను పేదరికం నుంచి బయటకు తీయడానికి నాణ్యమైన విద్య ఒక బలమైన సాధనమని ఆయన గట్టిగా నమ్మారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఈ దేశ పేద వర్గాలకు ఇచ్చిన సందేశం కూడా అదే. మహాత్మ జ్యోతిబా పూలే ప్రబోధించింది కూడా అదే. తల్లి సావిత్రిబాయి చెప్పిన పాఠం కూడా అదే. శ్రీ నారాయణ గురు ఉపదేశించిన మంత్రం అదే. పెరియార్ చెప్పిన సలహా అదే. జగన్ ప్రభుత్వం ఎంచుకున్న బాట కూడా అదే. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మొదటివారంలో విద్యా రంగంపై ఆయన సమీక్ష జరిపారు. ఆ సమీక్షలోనే తాను చేపట్టబోయే విద్యారంగ విప్లవానికి ప్రభుత్వ స్కూళ్లను సమాయత్తం చేసే 'నాడు–నేడు' కార్యక్రమానికి రూపుదిద్దారు. ఇప్పుడు గ్రామగ్రామానా రూపురేఖలు మార్చుకొని కొత్త రంగులు అద్దుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలే ఆయన చిత్తశుద్ధికి నిలువెత్తు సాక్ష్యాలు. 'నాడు–నేడు' కార్యక్రమానికి చేసిన భారీ వ్యయానికి అదనంగా అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యాదీవెన, విద్యాకానుక, సంపూర్ణ పోషణ, గోరుముద్ద కార్యక్రమాలపై ఇప్పటికే 42 వేల కోట్లకు పైగా జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది.

విద్యారంగం తర్వాత మరో ప్రాధాన్యతగా ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం ఎంచుకున్నది. ఈ రంగంలో కూడా 'నాడు–నేడు' పేరుతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖల్ని మార్చి అవసరమైన సౌకర్యాలను సమకూర్చింది. ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. ఒక్క వైద్య–ఆరోగ్య రంగంలోనే దాదాపు 50 వేల ఉద్యోగ నియామకాలను పూర్తి చేసిందంటేనే ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత ఏమిటో అర్థమవుతుంది. ప్రజారోగ్య రంగంలో గేమ్ ఛేంజర్ కాబోతున్న 'ఫ్యామిలీ డాక్టర్' ఆలోచనకు పదును పెడుతున్నది.

విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం చేస్తున్న వ్యయం లబ్ధిదారుల్లో తొంభై తొమ్మిది శాతం ప్రజలు బలహీనవర్గాల వారు, అగ్రవర్ణ పేదలే. వారు సాధికారతను సంతరించుకొనే క్రమంలో ఈ రంగాలు రెండూ నిచ్చెన మెట్ల వలె ఉపయోగపడతాయి. ఆ ఎరుకతోనే ప్రభుత్వం ఈ రంగాల్లో బృహత్తర కార్యక్రమాలను చేపట్టింది.

విద్య, వైద్య రంగాలతో పాటు రాష్ట్రంలో అత్యధిక ప్రజల జీవనాధారమైన వ్యవసాయ రంగాన్ని కూడా ప్రభుత్వం ఫోకస్ ఏరియాగా ఎంపిక చేసుకున్నది. ఊరూరా వెలసిన రైతు భరోసా కేంద్రాలు, వాటికి అనుబంధ కియోస్క్‌లు వ్యవసాయ రంగానికి కొత్త ఉత్తేజాన్ని ఇచ్చాయి. రైతు భరోసా, సున్నా వడ్డీ రుణాలు, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, మత్స్యకార భరోసా కార్యక్రమాలపై ఇప్పటికే ప్రభుత్వం 37 వేల కోట్ల రూపాయల నగదు బదిలీ (డీబీటీ)ని లబ్ధిదారులకు అందజేసింది. ఈ లబ్ధిదారులంతా బలహీనవర్గాలు, అగ్రవర్ణ పేదలే. డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతుల్లో పేదవర్గాల ప్రజలకు ఈ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక చేతన విప్లవాత్మక రూపాన్ని సంతరించుకున్నది. ప్రజలను పేదరికం నుంచి బయటకు తీయడానికి నాణ్యమైన విద్య ఒక బలమైన సాధనమని ఆయన గట్టిగా నమ్మారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఈ దేశ పేద వర్గాలకు ఇచ్చిన సందేశం కూడా అదే. మహాత్మ జ్యోతిబా పూలే ప్రబోధించింది కూడా అదే. తల్లి సావిత్రిబాయి చెప్పిన పాఠం కూడా అదే. శ్రీ నారాయణ గురు ఉపదేశించిన మంత్రం అదే. పెరియార్ చెప్పిన సలహా అదే. జగన్ ప్రభుత్వం ఎంచుకున్న బాట కూడా అదే. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మొదటివారంలో విద్యా రంగంపై ఆయన సమీక్ష జరిపారు. ఆ సమీక్షలోనే తాను చేపట్టబోయే విద్యారంగ విప్లవానికి ప్రభుత్వ స్కూళ్లను సమాయత్తం చేసే 'నాడు–నేడు' కార్యక్రమానికి రూపుదిద్దారు. ఇప్పుడు గ్రామగ్రామానా రూపురేఖలు మార్చుకొని కొత్త రంగులు అద్దుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలే ఆయన చిత్తశుద్ధికి నిలువెత్తు సాక్ష్యాలు. 'నాడు–నేడు' కార్యక్రమానికి చేసిన భారీ వ్యయానికి అదనంగా అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యాదీవెన, విద్యాకానుక, సంపూర్ణ పోషణ, గోరుముద్ద కార్యక్రమాలపై ఇప్పటికే 42 వేల కోట్లకు పైగా జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది.

మూడున్నరేళ్లలో 3 లక్షల 20 వేల కోట్లను బదిలీ చేశారు. ఒక్కపైసా దుర్వినియోగం కాకుండా, వృథా కాకుండా ఇంత పెద్దమొత్తం ప్రజల చేతికందిన ఉదాహరణ ఈ దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ ప్రజా సంక్షేమ – సాధికారతా కార్యక్రమం ఒక్కటే. ఈ మొత్తంలో 1 లక్షా 65 వేల కోట్ల లబ్ధి ఒక్క బీసీ వర్గాలకే జరిగింది. వారి జనాభా నిష్పత్తిని దాటి బీసీలకు అండగా ప్రభుత్వం నిలబడింది. వాస్తవాలు ఇట్లా వుంటే తమది బీసీల పార్టీ అని చంద్రబాబు చెప్పుకుంటే వినేది ఎవ్వరు?

నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన ప్రసంగం కీలకమైనదిగా భావించాలి. అంబేడ్కర్ భావజాలాన్ని, ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని మనసావాచా కర్మణా గౌరవించే ప్రభుత్వంగా ఈ మూడున్నరేళ్ల పాలనలో ముందడుగు వేశామని ఆయన చెప్పారు. తన ప్రభుత్వ దృక్పథాన్ని ఆయన ఢంకా బజాయించి ప్రకటించారు. ఆయన ప్రకటించిన స్ఫూర్తే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వాడవాడనా జనచేతనమై జ్వలిస్తున్నది. అధికార వికేంద్రీకరణ కొత్త పుంతలు తొక్కింది. గ్రామ సచివాలయాల రూపంలో ఊరూరా మినీ రాజధాని ఏర్పడింది. ప్రధాన రాజధాని కూడా మూడు ప్రాంతాల్లో ఉండాలన్న అధినేత అభిమతానికి మద్దతుగా కోట్ల గొంతుకలు కోరస్ పలుకుతున్నాయి. ప్రభుత్వ అండదండలతో, ఆలంబనతో జనసాధికారత కోసం చైతన్య యాత్రలు ప్రారంభమవుతున్నాయి. రేపు వికేంద్రీకరణ కోసం కర్నూలు ఎలుగెత్త బోతున్నది. మరో మూడు రోజుల్లో బీసీ వర్గాలు విజయవాడలో చైతన్య శంఖాన్ని పూరించబోతున్నారు. ఇకముందు రాష్ట్రంలో ఒంటరి పాదయాత్రలకు బదులు జనసమూహాల జైత్రయాత్రలే కనిపిస్తాయి. శ్రీశ్రీ చెప్పినట్టు 'వస్తున్నా యొస్తున్నాయి జగన్నాథ జగన్నాథ జగన్నాథ రథచక్రాల్... లొస్తున్నా యొస్తున్నాయి'!

vardhelli1959@gmail.com

మరచిపోలేని మహనీయుడు

సందర్భం



డాక్టర్ పి. ఎస్. గోపాలకృష్ణ

మద్రాసులో బడిలో చదువుకొంటున్న రోజులలో ఘంటసాల గారి ఇంటిముందునుంచి వెడుతూ – ఆ వాకిలి ముందు ఆగి అక్కడ ఉన్న ఆయన పేరు చదివి సంతోషిస్తూ ఉండేవాడిని. యాభై అయిదేళ్ల కిందట ఒక వేసవి మధ్యాహ్నం ఆయనను ఎట్లాగైనా చూసి మాట్లాడాలని ఆయన ఇంటికి వెళ్ళాను. ఎండవేళ వచ్చినందుకు బాధపడి మజ్జిగ తెచ్చి ఇచ్చి నన్ను తాగమన్నారు. నా గురించీ, నా చదువు సంధ్యల గురించి అడిగారు. ఆయన అంటే నాకు చాలా అభిమానమనీ, ఆయన జీవిత చరిత్ర రాయాలని ఉందనీ చెబితే నవ్వి– 'ముందు బాగా చదువుకో నాయనా! తర్వాత చూద్దాం' అన్నారు.

1969 నుంచి ఆయనను నేను తరుచుగా కలుసుకొంటూ ఉండేవాడిని. ఎంత పనితొందరలో ఉన్నా కాసేపయినా నాతో మాట్లాడేవారు. ఆ అభిమానంతో – ఆయన విదేశీ యాత్రల వేళ– విదేశాలలో పాడడానికి ఎన్నుకొన్న పాటలను నాకు వినిపించేవారు. ఆ సందర్భాలలో – నేను ఒక్కడినే శ్రోత కావడం నా భాగ్యం.

ఆయన విదేశీ యాత్రలకు బయలుదేరేముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో – నేను ఆయన గురించి తెలుగు, తమిళం, కన్నడం, హిందీ భాషలలో నా చిన్న తనపు మిడిమిడి జ్ఞానంతో రాసిన కవితలు వినిపించాను. ఆయన వాటి ప్రతులు తీయించి పత్రికల వారికి పంపడం ఒక గొప్ప అనుభవం. విదేశీయాత్రల నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆయన ఆ విశేషాలు పత్రికల వారితో ముచ్చటించడానికి ఒక సాయంకాలం విందు ఏర్పాటు చేశారు. దానికి నన్నూ రమ్మన్నారు.

ఆ గోష్ఠిలో ఇమడలేనేమో అని నేను ఆ విందుకు వెళ్లలేదు. ఆ కార్యక్రమం అయిన కొన్నాళ్ల తర్వాత ఒక సాయంకాలం నేను ఆయనను చూడడానికి వెళ్లాను. రికార్డింగ్‌కు బయలుదేరడానికి సిద్ధమవుతున్న ఘంటసాల నన్ను చూసి 'ఏం బాబూ! ఆరోజు పార్టీకి రాలేదు?' అన్నారు. నేను సమాధానం చెప్పడానికి తటపటాయిస్తుంటే 'నీకు ఇప్పుడే ఇక్కడే పార్టీ ఇస్తున్నాను



నేడు ఘంటసాల శత జయంతి ముగింపు

నా పక్కన కూర్చో... రా...'' అన్నారు. భార్య సావిత్రమ్మ గారికి ఆ సంగతి చెప్పారు. వేడి వేడి ఇడ్లీలు, లడ్డు, కాఫీలతో సాగిన ఆ ప్రత్యేకమైన విందు నేను ఏనాటికీ మరచిపోలేనిది. అది ఆయన నా మీద చూపిన వాత్సల్యానికి గుర్తు.

ఆయన నాతో చాలా విషయాలు మాట్లాడేవారు. ఒకసారి చదువు గురించిన ప్రస్తావన వస్తే – చదువుకొంటున్న రోజులలో చదువు మీద దృష్టి ఉంచాలనీ, వయసు చిన్నదిగా ఉన్నపుడే చదవగలిగినంత చదువులు చదవాలనీ చెప్పారు. ఆయన పాటలు వినిపించడానికి తమ దగ్గరికి వచ్చే యువతీయువకులకు – సంగీతంతో పాటు చదువు మీద కూడా దృష్టి పెట్టాలని చెప్పేవారు.

ఆయన వాక్శుద్ధి అద్వితీయం. ఒక వర్ధమాన సినిమా రచయిత, పెద్ద దర్శకులు కాగలరని ఘంటసాల గారు చెప్పారు. ఆ తరువాత దర్శకులు కూడా అయిన ఆ రచయితే దాసరి నారాయణ రావుగారు! చిత్తూరులో ఒక బాలుణ్ణి చూసి – 'బాగా చదువుకో బాబూ! పెద్ద పెరిగాక ఏం కావాలనుకుంటున్నావు?' అని అడిగితే ఆ బాలుడు తనకు గాయకుడు కావాలని ఉందన్నాడు. 'కాదు బాబూ! నీవు బాగా చదువుకొని కలెక్టర్ కావాలి' అన్నారు ఘంటసాల గారు. ఆ బాలుడు ఉత్తరోత్తర కలెక్టర్ అయ్యారు. కలెక్టర్ అయిన ఆ బాలుడి పేరు – కె. చంద్రమౌళి. నాకు మంచి ఉద్యోగం దొరికి నేను పెద్ద అధికారి కాగలననీ ఆయన దీవించారు. ఆ దీవెన ఫలించింది. నేపథ్య గాయకులలో 'మీ తర్వాత ఎవరు?' అని అడిగితే 'ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం' అన్నారు ఆ ఘంటసాల. ఆ మాటా నిజం అయింది.

ఆయన జీవిత చరిత్ర రాయడానికి నాకు అనుమతి ఇవ్వడం, నన్ను ఆశీర్వదించడం నాకు దొరికిన గొప్ప అదృష్టం. భాగ్యం. అర్ధంతరంగా అస్తమించిన ఆ అమృత మూర్తి అంతిమ యాత్రవేళ ఆయన భౌతిక కాయాన్ని నేను కూడా మోశాను. ఆ బాధ మాటలలో చెప్పలేనిది. తమ సంగీతం ద్వారా ఇంకా జీవించి ఉన్న ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పినా తనివి తీరదు.

వ్యాసకర్త ఆకాశవాణి పూర్వసంచాలకులు, ఘంటసాల జీవిత చరిత్ర 'మన ఘంటసాల' రచయిత

కోపానికి కారణం

ఒక శిష్యుడు గురువుగారి దగ్గరకు వచ్చి నమస్కరించి ఇలా అన్నాడు. 'గురువుగారూ, కొన్ని సార్లు నా మిత్రుడు నన్ను ఎగతాళి చేస్తే నేనూ నవ్వుతూ ఏదో ఒకటి చెప్పి అక్కడితో ఆ విషయానికి ముగింపు పలుకుతాను. కానీ కొన్నిసార్లు ఆ మిత్రుడు చేసే హేళన నాలో కోపం తెప్పిస్తుంది. ఆ సమయంలో నాకొచ్చే కోపంతో ఏం చేయాలో తెలీక అసహనం వచ్చేస్తుంది. కారణమేమిటి స్వామీ' అని అడిగాడు.

శిష్యుడు చెప్పినదంతా విన్న గురువుగారు వెంటనే ఏమీ జవాబివ్వలేదు. అంతేకాదు, ఓ బక్కెట్టు తీసుకుని బయలుదేరారు. శిష్యుడూ ఆయన వెంట వెళ్లాడు.

మొదటగా ఆయన ఓ ఎండిపోయిన బావిలో ఆ బకెట్టు వేశారు.

అనంతరం ఆ బక్కెట్టుని పైకి లాగారు. బకెట్టు ఖాళీగా ఉంది. బావిలో నీరుంటేగా బకెట్టులో నీరుండటానికి. అయితే శిష్యుడు దాని గురించి ఏమీ అడగలేదు. ఆ తర్వాత గురువుగారు నీరున్న బావి దగ్గరకు వెళ్ళి బకెట్టు దింపారు. పైకి బకెట్టు తీయగా దాని నిండా నీరుంది. దీనినీ శిష్యుడు గమనించాడు. కానీ ఏమీ అడగలేదు. అప్పుడు గురువుగారు శిష్యుడితో నీ ప్రశ్నకు జవాబు తెలిసిందా అని అడిగారు. శిష్యుడు అర్థం కాలేదన్నట్టుగా గురువుగారి వంక చూశాడు.

గురువుగారు 'బావిలో బకెట్టు వేసినప్పుడు లోపల ఏముంటే దానిని మాత్రమే బకెట్టు పైకి తీసుకురాగలదు. అంతేతప్ప బావిలో లేని నీటిని బకెట్టు పుట్టించలేదు. ఇతరులు బకెట్టు లాంటి వారు. వారి మాటలు, చేతలు మన లోపలికి వెళ్ళి మనలో ఏముంటే దానిని బయటకు తీసుకువస్తాయి. అది కోపం కావచ్చు, ద్వేషం కావచ్చు, అసహనం కావచ్చు, ప్రేమ కావచ్చు, ఇష్టం కావచ్చు, అయిష్టం కావచ్చు, నవ్వు కావచ్చు, ఏడుపు కావచ్చు, మంచి కావచ్చు, చెడు కావచ్చు. అందుకే నువ్వు సంతోషంగా ఉన్నప్పుడు మిత్రుడి హేళన సాధారణంగా స్వీకరించి ఆస్వాదిస్తావు. నువ్వూ ఏవో నాలుగు మాటలు అంటావు. అక్కడితో ఆ ఘట్టం ముగిసిపోతుంది. కానీ ఏదో ఒక సమస్యతో మనస్సు సరిగ్గా లేనప్పుడు అ మిత్రుడు చేసే హేళన నీకు వేరేగా అనిపిస్తుంది. నీకు కోపం వస్తుంది. ద్వేషం వస్తుంది. వాడిని ఏదో తిట్టాలనిపిస్తుంది' అన్నారు.

నిజానికి కోపానికి ఎవరూ కారణం కాదు అని తెలుసుకున్న ఆ క్షణంలోనే మనలో అసహనమూ రాదు. కోపమూ రాదు. మనసు స్థిరంగా ఉంటుంది అని శిష్యుడికి బోధపడింది.

– యామిజాల జగదీశ్

శారదాపీఠం ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలు



భగవద్గీత పారాయణాన్ని నిర్వహిస్తున్న స్వాములు, సాధకులు

సింహాచలం: రిషికేష్‌లోని పవిత్ర గంగానది తీరాన ఉన్న విశాఖ శ్రీశారదా పీఠం ఆశ్రమంలో శనివారం గీతా జయంతి వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచి నిర్విరామంగా భగవద్గీత పారాయణం జరిగింది. సాధకులు, స్థానిక స్వాములు సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. స్వాములకు, సాధకులకు ఆశ్రమ సిబ్బంది భండారా దక్షిణను అందజేశారు.



పార్వతీపురం మన్యం జిల్లా సులకజోడులో సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి



తూర్పు గోదావరి జిల్లా రంగంపేటలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

గడప గడపకు మన ప్రభుత్వం



కృష్ణా జిల్లా అవనిగడ్డలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పూడిపర్తిలో మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి కాకాణి

దేశంలో 75 శాతం వంగడాలు ఎన్‌జీ రంగా వర్సిటీవే

- సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి చేర్చేందుకు ఆర్బీకేల ఏర్పాటు
- 75 శాతం సబ్సిడీతో పంటల నిల్వకు గోడౌన్ల నిర్మాణం
- అగ్రి టెక్–2022 ప్రారంభ సభలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సాక్షి ప్రతినిధి, గుంటూరు: దేశంలో వినియోగిస్తున్న నూతన వంగడాలలో 75% ఎన్జీ రంగా వర్సిటీ అభివృద్ధి చేసినవేనని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గుంటూరులోని లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలో 3 రోజులపాటు నిర్వహించనున్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక సదస్సు అగ్రిటెక్–2022ను శనివారం ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. కొత్త వంగడాలను మరింతగా అభివృద్ధి చేయటంతో పాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వంగడాలను రూపొందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు. రైతుల అభ్యున్నతికి, వ్యవసాయ రంగం అభివృద్ధికి సీఎం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

త్వరలో సాయిల్ హెల్త్ కార్డుల జారీ

త్వరలో సాయిల్ హెల్త్ కార్డులను జారీ చేయనున్నట్టు మంత్రి కాకాణి చెప్పారు. తద్వారా ఏ భూమిలో ఏ వంగడం పండిస్తే లాభసాటిగా ఉంటుంది, వాటి తెగుళ్ల యాజమాన్య పద్ధతులు అన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చన్నారు. రైతులు పండించిన పంటలకు విలువల జోడింపు ద్వారా మంచి మార్కెటింగ్ ఆదాయం కలుగుతుందన్నారు. ప్రభుత్వ బాధ్యతగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనుందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సకల సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ముంగిటకు తెచ్చిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి చేర్చేందుకు ఆర్బీకేల ఏర్పాటు జరిగిందని వివరించారు. 75 శాతం సబ్సిడీపై గోడౌన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతు భరోసా, సున్నా వడ్డీ రుణాలు, ఆధునిక యంత్రాలను రైతు గ్రూపుల ద్వారా అందజేయటం, తదితర పథకాలతో అన్నదాతలను ప్రోత్సహిస్తున్నారన్నారు. వర్సిటీ వీసీ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక వ్యవసాయ రంగంలో రైతన్నలకు మేలు చేకూర్చేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగంలో పెను మార్పులు రానున్నాయని, తద్వారా రైతన్నలకు యాజమాన్య ఖర్చులు తగ్గుతాయని, ఆదాయ మార్గాలు పెరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో భాగంగా దేశంలోని తొలిసారిగా వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు బ్రహ్మానందరెడ్డి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రామారావు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

‘ఉద్యోగాల వల’పై విచారణ ప్రారంభం



సాక్షి ఎఫెక్ట్

సాక్షి ప్రతినిధి, విజయవాడ

ఐసీడీఎస్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన విజయవాడలోని ‘ఆల్ఫాబెట్ వెంచర్స్’ కంపెనీ వ్యవహారాలపై పోలీసు విచారణ ప్రారంభమైంది. శుక్రవారం ‘సాక్షి’ దినపత్రికలో ప్రచురితమైన ‘సాల్ట్ పేరిట ఉద్యోగాల వల’ కథనంపై స్పందించిన పోలీసులు.. ఉదయం ఆరు గంటలకే ఆ కంపెనీ ఆఫీసులో సోదాలు చేశారు. అప్పటికే పరారీలో ఉన్న మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావును ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించారు. అందుబాటులో ఉన్న కంపెనీ జనరల్ మేనేజర్ రాజు, ఇతర ఉద్యోగులు శరవణ్, నానిలను అదుపులోకి తీసుకున్నారు. వీరిని సూర్యారావుపేట సీఐ జానకిరామయ్య సుదీర్ఘంగా విచారించారు. కంపెనీకి సంబంధించిన పలు కీలక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐసీడీఎస్‌లో ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన కంపెనీ ప్రతినిధులు పోలీసుల విచారణలో మాట మార్చినట్లు తెలుస్తోంది. తాము డ్వాక్రా సంఘాల వ్యవహారాలపై కసరత్తు చేస్తున్నామంటూ వివరించినట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఐసీడీఎస్, డ్వాక్రా వ్యవహారాలు ఎలా చూస్తారన్న పోలీసుల ప్రశ్నకు కంపెనీ ప్రతినిధులు నీళ్లు నమిలినట్లు సమాచారం. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని, బాధితుల నుంచి ఫిర్యాదు అందితే విచారణ వేగవంతం చేస్తామని పోలీసులు చెప్పారు. అయితే.. ఆల్ఫాబెట్ వెంచర్స్ వ్యక్తులు కొందరు రంగంలోకి దిగి.. ఫిర్యాదు చేయనీయకుండా బాధితులను బెదిరిస్తున్నారని తెలిసింది.

అయినవిల్లిలో కేసు నమోదు

ఆల్ఫాబెట్ వెంచర్స్‌కు అనుబంధంగా ఏలూరులో మ్యాట్రిక్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ అనే సంస్థను నరసింహం అనే వ్యక్తి నడిపిస్తున్నాడు. ఈ సంస్థ ప్రతినిధులు ఐసీడీఎస్‌లో సూపర్‌వైజర్ ఉద్యోగాలిప్పిస్తామంటూ డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొట్టంపూడి గ్రామానికి చెందిన ఓ నిరుద్యోగి నుంచి డబ్బు వసూలు చేశారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు గత నెల 23న ఆ సంస్థ ప్రతినిధులు నరసింహం, శివకుమార్, కోటేశ్వరరావు, సురేష్‌బాబుపై స్థానికంగా కేసు నమోదైంది. ఆ మ్యాట్రిక్స్ సంస్థ విజయవాడలోనూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది.

శ్రీవారి సన్నిధిలో తెలంగాణ గవర్నర్ తమిళిసై



గవర్నర్ తమిళిసైకి శ్రీవారి క్యాలెండర్ అందజేస్తున్న ఈవో ధర్మారెడ్డి

తిరుమల: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గవర్నర్‌కు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా రాత్రి నుంచి కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ఉదయం త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శన సమయాన్ని మార్పు చేశామని గవర్నర్‌కు ఈవో వివరించారు. టీటీడీ నిర్ణయం చాలా బాగుందని గవర్నర్ ప్రశంసించారు.

కుట్రలు.. కుతంత్రాలను తిప్పికొట్టాలి

- వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి



గుంటూరు లీగల్: చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు చేయడం తప్ప, ప్రత్యక్షంగా రాజకీయాలు చేసిన ఘటనలు లేవనీ, రాబోయే రోజుల్లో వాటిని తిప్పికొట్టేందుకు వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ సన్నద్ధం కావాలని వైఎస్సార్ సీపీ లీగల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ న్యాయవాదుల ఆత్మీయ సమావేశం శనివారం గుంటూరులో జరిగింది. సభకు వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని పత్రికలు, టీవీ చానళ్లు, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని, దీనిని ఎదుర్కొనేందుకు ప్రతి తాలూకాలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కమిటీలు అవసరమైతే పరువునష్టం దావాలు వేయాలని సూచించారు. చంద్రబాబు హయాంలో జరిగిన పనులకు బిల్లులు చెల్లించకుండా, వాటి కోసం ఇప్పుడు హైకోర్టులో పిటీషన్లు వేసి ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, అందుకే బిల్లులు చెల్లించడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న మూడు రాజధానుల విధానానికి, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ న్యాయవాదుల ఆత్మీయ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



ఏపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన తరువాత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కలిసిన గిడుగు రుద్రరాజు

దట్టమైన అడవిలో ఓ దిగుడు బావి

▶ మొదటి పేజీ తరువాయి

మొవ్వ మల్లికార్జునరావు, చిట్టినేని సాంబశివరావు, బోడపాటి రాఘవయ్య, ముత్తేవి రవీంద్రనాథ్‌లు ఈ బావి గురించి సూచాయిగా విన్నారు. దీంతో ఆ బావిని సందర్శించాలన్న కోరిక వారికి కలిగింది. గత నెలాఖరులో అక్కడకు ప్రయాణం కట్టారు. చంద్రశేఖరపురం మండలంలోని వెట్ల బయలు(వి.బైలు) అనే గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన మైలచర్లకు చేరుకున్నారు. అక్కడి నుంచి చిట్టడవిలో కొంత దూరం ప్రయాణించాక వెలుగుచూసింది.. ఆ అద్భుతమైన బావి. ఆ మెట్ల బావి డిజైన్, అనితర సాధ్యమైన నైపుణ్యంతో రూపొందించిన తీరు అద్భుతమని రవీంద్రనాథ్ బృందం చెప్పింది. ఊటబావి చుట్టూ పటిష్టంగా నిర్మించిన రాతి కూర్పు కారణంగా గట్టు నుంచి మట్టి పెళ్లలు విరిగిపడి నీరు కలుషితమయ్యే అవకాశమే లేదు. పటిష్టంగా నిర్మించిన రాతి మెట్ల కారణంగా చివరివరకు కిందికి దిగి శుభ్రమైన మంచినీటిని తీసుకెళ్లే వీలు గ్రామీణులకు లభించింది. ప్రస్తుతం నీరు కొద్దిగా మురికిగా ఉన్నా.. తీయదనాన్ని కోల్పోకపోవడం విశేషం. ఇప్పుడు పరిస్థితి కొంతమేర ఆశాజనకంగానే ఉన్నా.. గతంలో తరచూ దుర్భిక్షం తాండవించే ప్రాంతం అది. బిందెడు మంచినీటి కోసం సుదూర గ్రామాల ప్రజలు మైలచర్ల అటవీ ప్రాంతంలోని సహజ సిద్ధమైన మంచినీటి ఊట దగ్గరకు వచ్చేవారట.



‘గండి సోదరుల’ అద్భుత సృష్టి

భైరవకోన గుహాలయాల్లో క్రీ.శ 1675 ప్రాంతంలో నివసించిన ఒక సాధువు.. ఆ ప్రాంత ప్రజల తాగునీటి ఇక్కట్లను గమనించి పరిష్కారాన్ని ఆలోచించారు. మైలచర్ల నీటి ఊట దగ్గర ఒక సౌకర్యవంతమైన దిగుడు బావిని నిర్మించాలని తన శిష్యులైన ‘గండి సోదరులు’గా ప్రసిద్ధులైన పశువుల పెంపకందార్లను ఆదేశించడంతో ఈ బావిని వారు నిర్మించినట్టు స్థానికులు చెబుతున్నారు.

శ్రీశైలంపై ఏకాభిప్రాయం

- విభేదాలు పక్కన పెట్టిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు
- శ్రీశైలం రూల్‌కర్వ్‌కు అంగీకారం
- సాగర్ రూల్‌కర్వ్‌పై మళ్లీ సీడబ్ల్యూసీతో సంప్రదింపులు
- తాగు, సాగునీటి అవసరాలు తీరాకే శ్రీశైలంలో విద్యుదుత్పత్తి
- పర్మినెంట్ రిజర్వాయర్ల నిర్వహణ కమిటీ ఏర్పాటుకు సిఫారసులు
- ఆర్‌ఎంసీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- సోమవారం కొనసాగనున్న సమావేశం.. ఆ తర్వాతే తుది నివేదిక

సాక్షి, అమరావతి: శ్రీశైలం జలాశయం నిర్వహణపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు విభేదాలు పక్కన పెట్టి ఏకాభిప్రాయానికి వచ్చాయి. జలాశయం నిర్వహణ విధివిధానాల (రూల్‌కర్వ్)కు స్వల్ప మార్పులతో సమ్మతి తెలిపాయి. కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) ఆధ్వర్యంలోని రిజర్వాయర్ల నిర్వహణ కమిటీ (ఆర్‌ఎంసీ) శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన చివరి సమావేశంలో ఈ మేరకు కీలక ముందడుగు పడింది. నాగార్జున సాగర్ జలాశయం రూల్‌కర్వ్‌పై రెండు రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. తదుపరి మార్పుల కోసం తమ అభ్యంతరాలను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) దృష్టికి తీసుకెళ్లాలని ఆర్‌ఎంసీ రెండు రాష్ట్రాలకు సూచించింది. జలాశయాల నిర్వహణ, విద్యుదుత్పత్తిపై పర్యవేక్షణకు రెండు రాష్ట్రాల నీటి పారుదల, విద్యుత్ శాఖల అధికారులతో పర్మినెంట్ రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని కృష్ణా బోర్డుకు సిఫారసు చేయాలని ఆర్‌ఎంసీ నిర్ణయించింది.

ఈ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం వచ్చినా, చర్చించిన విషయాలను రెండు రాష్ట్రాల అధికారులు తమ రాష్ట్రాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సూచనలు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం సమావేశం కొనసాగించాలని ఆర్‌ఎంసీ నిర్ణయించింది. సోమవారం తుది నిర్ణయం తీసుకుని రెండు రాష్ట్రాల సంతకాలతో సిఫారసులను కృష్ణా బోర్డుకు సమర్పిస్తామని ఆర్‌ఎంసీ కన్వీనర్ రవికుమార్ పిళ్లై విలేకరులకు తెలిపారు. సోమవారం భేటీ తర్వాత ఆర్‌ఎంసీ తుదపరి సమావేశాలు ఉండవు. ఈ కమిటీ ఉనికిలో ఉండదు.

జల విద్యుత్‌పై తొలగిన పేచీ

శ్రీశైలం జలాశయం నీటి వినియోగంలో తాగు, సాగు నీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ అవసరాలకు నష్టం కలగకుండా జల విద్యుదుత్పత్తి జరపాలని ఆర్‌ఎంసీ సమావేశంలో రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. శ్రీశైలంలో నిల్వలు 854 అడుగులకు పడిపోయిన సమయంలో తాగు, సాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. శ్రీశైలంలో 50 : 50 నిష్పత్తిలో సమంగా జలవిద్యుదుత్పత్తి జరపడానికి రెండు రాష్ట్రాలు సమ్మతించాయి. ఈ నిబంధనలను రెండు రాష్ట్రాలు అనుసరిస్తే ఇబ్బందులు ఉండవని రవికుమార్ పిళ్లై చెప్పారు. రెండు రాష్ట్రాలకు గరిష్ట ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. జలాశయాల నిర్వహణ, భద్రతకు రూల్‌కర్వ్ చాలా అవసరమన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల ముసాయిదా రూల్‌కర్వ్స్‌పై రెండు రాష్ట్రాలు అభిప్రాయాలను తెలిపాయని, వాటిపై చర్చించి తుదిరూపం ఇవ్వడానికి ఆర్‌ఎంసీ ప్రయత్నిస్తోందని అన్నారు. సీడబ్ల్యూసీ అధికారులు కూడా సమావేశంలో రెండు రాష్ట్రాల అభ్యంతరాలకు వివరణలు ఇచ్చారని తెలిపారు.

మిగులు జలాలకు పక్కాగా లెక్క

మిగులు జలాలను గుర్తించి లెక్కించే పద్ధతికి ఆర్‌ఎంసీ రూపకల్పన చేసింది. తెలంగాణ సరిహద్దులోకి వచ్చే ప్రతి చుక్కను లెక్కించనున్నారు. వరదలు ఉన్నప్పుడు ఎంత జలాలు (మిగులు) వచ్చాయి? లేనప్పుడు(డిపెండబుల్) ఎంత వచ్చాయి? అని కచ్చిత లెక్కలను నమోదు చేస్తారు. ఎంత వరద జలాలు, ఎంత నికర జలాలను రెండు రాష్ట్రాలు తరలించుకున్నాయో కూడా రికార్డు చేస్తారు. వరద (మిగులు) జలాల వినియోగాన్ని మాత్రం కోటా కింద పరిగణించరు. శ్రీశైలం నుంచి దిగువకు విడుదల చేసేందుకు 512 టీఎంసీలు లభ్యతగా ఉండగా, 312 టీఎంసీలను నాగార్జున సాగర్‌లో నిల్వ చేసేందుకు వీలుంది. మిగిలిన 200 టీఎంసీలను శ్రీశైలం నుంచి కృష్ణా బేసిన్‌లోని తమ ప్రాజెక్టుల అవసరాలకు వాడుకోవడానికి అవకాశం కల్పించాలని తెలంగాణ కోరినట్టు తెలిసింది.

మిగులు జలాలను కోటా కింద పరిగణించకూడదు



ఏపీలోని నీటి పారుదల ప్రాజెక్టుల అవసరాలు తీర్చాలన్నదే మా ప్రధాన డిమాండ్. దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చాం. మిగులు జలాలను కోటా కింద పరిగణించకూడదు. శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు అన్ని జలాశయాలు నిండిన తర్వాత వృథాగా వెళ్లే జలాలనే మిగులు జలాలుగా పరిగణిస్తారు. వీటిని సాధ్యమైనంత ఎక్కువ వాడుకోవాలని నిర్ణయించాం. నాగార్జున సాగర్ రూల్‌కర్వ్‌పై అభ్యంతరాలను సీడబ్ల్యూసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆర్‌ఎంసీ సూచించింది.

– ఏపీ జలవనరుల శాఖ ఈఎన్‌సీ సి.నారాయణ రెడ్డి

ఎవరికైనా ఎక్కువ అవసరముంటే వాడుకుంటాం

పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ 34 టీఎంసీలు మాత్రమే తరలించుకోవాలి అన్న షరతుతో మేము సమ్మతి తెలిపాం. 50 : 50 నిష్పత్తిలో జల విద్యుదుత్పత్తి చేయాలని గతంలోనే ఒప్పుకున్నాం. ఎవరికైనా ఎక్కువ అవసరాలుంటే వాడుకుంటాం.

– తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ సి.మురళీధర్

తెలంగాణ స్టార్టప్‌కు ఎకో ఆస్కార్

ఎర్త్‌షాట్ ప్రైజ్ అందుకున్న 'ఖేతి'



లండన్: పర్యావరణ ఆస్కార్‌గా పేరొందిన ప్రతిష్టాత్మక ఎర్త్‌షాట్ ప్రైజ్ తెలంగాణలో ఏర్పాటైన అంకుర సంస్థ 'ఖేతి'కి దక్కింది. పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటూ సన్నకారు రైతుల సాగు ఖర్చును తగ్గించి, దిగుబడి, ఆదాయం పెంచుకునేందుకు ఈ సంస్థ సాయమందిస్తోంది. అందుకు గాను 'ప్రొటెక్ట్, రీస్టోర్ నేచర్' విభాగంగా ఈ అవార్డును అందుకుంది. పురస్కారంతో పాటు పది లక్షల పౌండ్ల బహుమతి సొంతం చేసుకుంది. ఖేతి అనుసరిస్తున్న 'గ్రీన్‌హౌజ్ ఇన్ ఏ బాక్స్' విధానానికి ఈ అవార్డ్‌ను ఇస్తున్నట్లు ఎర్త్‌షాట్ ప్రైజ్ వ్యవస్థాపకుడు, బ్రిటన్ యువరాజు విలియం వ్యాఖ్యానించారు. శుక్రవారం రాత్రి అమెరికాలోని బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ఖేతి సహ వ్యవస్థాపకుడు, సీఈఓ కప్పగంతుల కౌశిక్ పురస్కారం అందుకున్నారు. ''మా పద్ధతిలో రసాయ నాల వాడకమూ అతి తక్కువగా ఉంటుంది. పంటకు నీటి అవసరం ఏకంగా 98% తగ్గుతుంది! దిగుబడి ఏకంగా ఏడు రెట్లు అధికంగా వస్తుంది. 'గ్రీన్‌హౌజ్' కంటే ఇందులో ఖర్చు 90 శాతం తక్కువ. రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. మళ్లీ పంట సాగుకు, పిల్లల చదువు తదితరాలకు వాడుకోవచ్చు.'' అని ఆయన వివరించారు.

అంటార్కిటికాలో విరిగిపడ్డ హిమానీనదం

గ్లోబల్ వార్మింగ్ తాలూకు ప్రమాద ఘంటికలు నానాటికీ తీవ్రస్థాయికి పెరుగుతున్నాయి. మంచు ఖండం అంటార్కిటికాలో వేడి దెబ్బకు విలియం అనే భారీ హిమానీ నదం వేలాది ముక్కలుగా విడిపోయింది. దాంతో మొత్తంగా 10 ఫుట్‌బాల్ మైదానాలంత పరిమాణంలో మంచు పలకలు విరిగి పడ్డాయి. ఆ ధాటికి సముద్రపు లోతుల్లో ఏకంగా సునామీ చెలరేగిందట! ఆ సమయంలో యాదృచ్ఛికంగా అక్కడున్న బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే నౌక ఆర్ఆర్ఎస్ జేమ్స్ క్లార్క్ రాస్‌కు చెందిన పరిశోధకులు దీన్ని కళ్లారా చూసి వీడియో తీశారు. అదిప్పుడు వైరల్‌గా మారింది. ఈ హిమానీ నదం ముందుభాగం సముద్ర మట్టానికి ఏకంగా 40 మీటర్ల ఎత్తుంటుంది. అది విసురుగా విడిపోవడంతో 78 వేల చదరపు మీటర్ల పరిమాణంలో మంచు సముద్రంలోకి చెల్లాచెదురుగా కొట్టుకుపోయింది. ఆ దెబ్బకు సముద్రంలో లోలోతుల దాకా నీరు గోరువెచ్చగా మారిపోయిందట. అప్పటిదాకా 50 నుంచి 100 మీటర్ల లోతు దాకా చల్లని నీరు, ఆ దిగువన గోరువెచ్చని నీటి పొర ఉండేదట. ''హిమానీ నదాలు ఇలా విరిగిపడటం వల్ల సముద్రపు ఉపరితలాల్లో పెను అలలు రావడం పరిపాటి. కానీ అవి

అంతర్గత సునామీకి దారితీసిన పరిణామం

అంతర్గత సునామీకి దారి తీయడం ఆసక్తికరం. ఇలాంటి సునామీలు సముద్ర ఉష్ణోగ్రతలు, అందులోని జీవ వ్యవస్థ తదితరాలపై పెను ప్రభావం చూపుతాయి. లోతుగా పరిశోధన జరగాల్సిన అంశమిది'' అని సైంటిస్టులు చెప్పుకొచ్చారు. ఈ పరిశోధన ఫలితాలను జర్నల్ సైన్స్ అడ్వాన్సెస్‌లో ప్రచురించారు. కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా హిమానీ నదాలు శరవేగంగా చిక్కిపోతున్న వైనం పర్యావరణ వేత్తలను కలవరపెడుతోంది.



బ్యారెల్ @ 60 డాలర్లు

- యుద్ధ నిధులకు కోత, చమురు ధరలకు కళ్లెమే లక్ష్యం
- ఏ మూలకూ చాలదు: నిపుణులు
- చమురు సరఫరా బంద్: రష్యా

చమురు ధరపై రష్యాకు ఈయూ, జీ7 పరిమితి



బ్రసెల్స్: ఉక్రెయిన్‌పై 9 నెలలుగా రష్యా చేస్తున్న యుద్ధానికి నిధుల లభ్యతను వీలైనంత తగ్గించడం. నానాటికీ పెరుగుతున్న ఇంధన ధరలకు అడ్డుకట్ట వేయడం. ఈ రెండు లక్ష్యాల సాధనకు యూరోపియన్ యూనియన్ ఎట్టకేలకు కీలక నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు ధరకు బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితి విధించింది. సుదీర్ఘ వాదోపవాదాల అనంతరం ఈయూ సభ్య దేశాల మధ్య చివరి నిమిషంలో ఎట్టకేలకు శుక్రవారం రాత్రి ఇందుకు అంగీకారం కుదిరింది. అమెరికా, జపాన్, కెనడా తదితర జీ 7 దేశాలు కూడా ఈ నిర్ణయానికి అంగీకారం తెలిపాయి. ఇది సోమవారం నుంచి అమల్లోకి రానుంది. దీని ప్రకారం ఈయూ, జీ 7 దేశాలకు చమురును బ్యారెల్ 60 డాలర్లు, అంతకంటే తక్కువకు మాత్రమే రష్యా విక్రయించాల్సి ఉంటుంది. అయితే ఈ పరిమితిని రష్యా తిరస్కరించింది. ఈయూ తదితర దేశాలకు చమురు ఎగుమతులను నిలిపేస్తామని హెచ్చరించింది. ''ఈ ఏడాది నుంచి యూరప్ రష్యా చమురు లేకుండా మనుగడ సాగించాల్సి వస్తుంది'' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్, అంతర్జాతీయ సంస్థల్లో రష్యా శాశ్వత ప్రతినిధి మిఖాయిల్ ఉల్యనోవ్ హెచ్చరించారు. ఈయూ పరిమితితో పెద్దగా ఒరిగేదేమీ ఉండబోదంటూ నిపుణులు కూడా పెదవి విరుస్తున్నారు. ''రష్యా ఇప్పటికే భారత్, చైనా తదితర ఆసియా దేశాలకు అంతకంటే తక్కువకే చమురు విక్రయిస్తోంది. రష్యాను నిజంగా బలహీన పరచాలనుకుంటే బ్యారెల్‌కు 50 డాలర్లు, వీలైతే 40 డాలర్ల పరిమితి విధించాల్సింది'' అని అభిప్రాయ పడుతున్నారు. ఈయూ నిర్ణయం ప్రభావం రానున్న రోజుల్లో యూరప్ దేశాలపై, రష్యాపై, మిగతా ప్రపంచంపై ఎలా ఉంటుందన్న చర్చ మొదలైంది.

రూటు మార్చిన రష్యా

రష్యా ప్రపంచంలో రెండో అతి పెద్ద చమురు ఉత్పత్తిదారు. సగటున రోజుకు 50 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలయ్యేదాకా యూరప్ దేశాలే దానికి అతి పెద్ద చమురు మార్కెట్. వాటి కఠిన ఆంక్షల నేపథ్యంలో కథ మారింది. యూరప్ ఎగుమతుల్లో చాలావరకు భారత్, చైనాలకు మళ్లించింది. అయితే కరోనా కల్లోలం నేపథ్యంలో చైనా చమురు దిగుమతులను బాగా తగ్గించుకుంటోంది. ఇదిలాగే కొనసాగితే రష్యా తన చమురు ఉత్పత్తిని తగ్గించుకోవాల్సి రావచ్చు. లభ్యత తగ్గి ధరలకు మళ్లీ రెక్కలు రావచ్చు. చలికాలం కావడంతో చమురు, సహజ వాయువు వినియోగం భారీగా పెరిగే ఈయూ దేశాలను ఈ పరిణామం మరింతగా కలవరపెడుతోంది. ''చమురు ధరలు ఏ 120 డాలర్లో ఉంటే 60 డాలర్ల పరిమితి రష్యాకు దెబ్బగా మారేది. కానీ ఇప్పుడున్నది 87 డాలర్లే. రష్యాకు ఉత్పాదక వ్యయం బ్యారెల్‌కు కేవలం 30 డాలర్లే! '' అని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు.

నల్ల మార్కెట్‌కూ తరలించొచ్చు...

ఆర్థిక మందగమనం దెబ్బకు ఒకవేళ సమీప భవిష్యత్తులో అంతర్జాతీయంగా చమురు వాడకం తగ్గినా ఆ మేరకు ఉత్పత్తిని తగ్గించడం రష్యాకు సమస్యే అవుతుంది. ఎందుకంటే ఒకసారి చమురు ఉత్పత్తి ఆపితే పునఃప్రారంభించడం అత్యంత వ్యయ ప్రయాసలతో కూడిన వ్యవహారం. కాబట్టి మధ్యేమార్గంగా ఇరాన్, వెనెజువెలా దారిలోనే రష్యా కూడా బ్లాక్ మార్కెట్లో చమురును అమ్ముకునే అవకాశాలూ లేకపోలేదని భావిస్తున్నారు. పైగా దీనిద్వారా హెచ్చు ఆదాయం కూడా సమకూరుతుంది. ఈ కోణంలో చూసినా ఈయూ పరిమితి వాటికే బెడిసికొట్టేలా కన్పిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2023 తొలి త్రైమాసికాంతం నాటికి చమురు ధరలు ఒకవేళ బాగా పెరిగితే పరిమితి రష్యాపై ఎంతోకొంత ప్రభావం చూపొచ్చని అంచనా వేస్తున్నారు.

పట్టపగలే గ్యాంగ్‌స్టర్ కాల్చివేత

- రాజస్తాన్‌లో ఇంటి గేటు వద్దే కాల్పులు జరిపిన ప్రత్యర్థులు
- తామే చంపామన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్

సికార్: ఓ గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు పట్టపగలు అతడి ఇంటి గేటు వద్దే కాల్చి చంపారు. కూతురిని చూసేందుకు అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి కూడా ఈ కాల్పుల్లో చనిపోయారు. రాజస్తాన్ రాష్ట్రం సికార్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇది తమ పనేనంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. ఉద్యోగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిప్రాలీ రోడ్డులో ఉండే గ్యాంగ్‌స్టర్ రాజు థేట్ శనివారం మధ్యాహ్నం తన ఇంటి గేట్ వద్దకు వచ్చాడు. అప్పటికే అక్కడ పొంచి ఉన్న ఐదుగురు వ్యక్తులు అతడిపైకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన థేట్ అక్కడికక్కడే చనిపోయాడు. అదే సమయంలో పిప్రాలీ రోడ్డులోని ఓ విద్యాసంస్థలో చదువుకునే తన కూతురు వద్ద వెళ్తున్న తారాచంద్‌కు బుల్లెట్లు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. అతడిని రాజు థేట్ అనుచరుడిగా దుండగులు భావించి ఉంటారని డీజీపీ ఉమేశ్ మిశ్రా తెలిపారు. కాల్పులకు కారకులుగా భావిస్తున్న ఐదుగురిలో నలుగురిని గుర్తించామన్నారు. సికార్ జిల్లా సరిహద్దులతోపాటు రాజస్తాన్, హరియాణా సరిహద్దులను మూసివేసి దుండగుల కోసం సోదాలు ముమ్మరం చేశామన్నారు. సరిగ్గా కాల్పులకు కొన్ని క్షణాల ముందు ఒక ట్రాక్టర్‌ను థేట్ ఇంటి గేటు వద్దకు తీసుకువచ్చి, నిలిపి ఉంచారని ఆయన అన్నారు. ఆ ట్రాక్టర్ డ్రైవర్ కూడా కాల్పుల్లో పాలుపంచుకున్నట్లు భావిస్తున్నామన్నారు. కాల్పుల అనంతరం దుండగులు పరారయ్యారన్నారు. ఇదంతా పథకం ప్రకారమే జరిగినట్లు అనుమానాలున్నాయన్నారు. 2017లో పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన భయంకర నేరగాడు ఆనంద్‌పాల్ సింగ్‌కు ప్రత్యర్థి రాజు థేట్. బలవంతపు వసూళ్లు, భూ ఆక్రమణలు తదితర 30కి పైగా క్రిమినల్ కేసులను థేట్ ఎదుర్కొంటున్నాడు. థేట్‌ను తామే చంపామంటూ లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన రోహిత్ గొడారా ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించాడు. ఆనంద్‌పాల్ సింగ్, అతడి అనుచరుడు బల్బీర్ బనూదాల హత్యకు ప్రతీకారం తీర్చుకున్నామని అందులో పేర్కొన్నాడు. 2014లో బికనీర్ జైలులో జరిగిన కొట్లాటలో బల్బీర్ బనూడా చనిపోయాడు. దీని వెనుక థేట్ ఉన్నట్లు ఆరోపణలున్నాయి. కరడుగట్టిన రోహిత్ గొడారా, అతడి ముఠా బికనీర్ ప్రాంతంలో చురుగ్గా వ్యవహరిస్తోందని పోలీసులు పేర్కొన్నారు. రాజు థేట్ హత్య అనంతరం అతడి అనుచరులు సికార్‌లో మార్కెట్‌ను మూసివేయించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలంటూ కుటుంబసభ్యులతో కలిసి నిరసనలకు దిగారు. జాట్ కులస్తుల 'తేజ్ సేన'సంస్థ ఆదివారం సికార్ బంద్‌కు పిలుపునిచ్చింది.



నడి రోడ్డుపై షూటౌట్

మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

క్లుప్తంగా...

దివ్యాంగుల కోసం ఎన్నో కార్యక్రమాలు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: తమ ప్రభుత్వం దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని ప్రధాని మోదీ చెప్పారు. దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ధైర్యాన్ని, వారు సాధిస్తున్న విజయాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన ఈ మేరకు ట్వీట్ చేశారు. దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందనటానికి తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, కల్పిస్తున్న అత్యాధునిక సౌకర్యాలే తార్కాణం. దివ్యాంగుల జీవితాల్లో సానుకూల మార్పు కోసం అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న కృషి వారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.

ఉక్రెయిన్ ఎంబసీలకు 'జంతువుల కళ్ల' పార్శిళ్లు

కీవ్: వివిధ దేశాల్లోని తమ రాయబార కార్యాలయాలకు లెటర్ బాంబులు, ఉత్తుత్తి లెటర్ బాంబులు, ఆవు, పంది కళ్లతో కూడిన పార్శిళ్లు అందినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం తెలిపింది. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లోని ఉక్రెయిన్ ఎంబసీకి శుక్రవారం జంతువుల కళ్లతో కూడిన పార్శిల్ అందింది. ప్రత్యేకమైన రంగు, వాసనతో కూడిన ద్రవంలో ముంచిన ఇటువంటి ప్యాకేజీలు హంగరీ, నెదర్లాండ్స్, పోలండ్, క్రొయేషియా, ఇటలీ తదితర ప్రాంతాల్లోని 17 ఎంబసీలకు అందాయని ఉక్రెయిన్ పేర్కొంది. అదేవిధంగా, వాటికన్ సిటీలోని ఉక్రెయిన్ రాయబారి నివాసంపై దాడి జరిగింది. కజకిస్తాన్ ఎంబసీకి బాంబు బెదిరింపు వచ్చింది. దాంతో ఎంబసీలు, కాన్సులేట్ల వద్ద భద్రత మరింత పెంచాలని ఉక్రెయిన్ ఆదేశించింది. గత వారం స్పెయిన్ ప్రధాని సాంచెజ్‌తోపాటు మాడ్రిడ్‌లోని ఉక్రెయిన్, అమెరికా దౌత్య కార్యాలయాలకు లెటర్ బాంబులు అందాయి.

భారత్ నాలో అంతర్భాగం

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్

- భారతీయతను కొనసాగిస్తా
- పద్మభూషణ్ అవార్డు స్వీకరణ



వాషింగ్టన్: స్వదేశం భారత్ తనలో అంతర్భాగమని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ వ్యాఖ్యానించారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని అమెరికాలో భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధు ప్రదానంచేశారు. ఈ సందర్భంగా పిచాయ్ భావోద్వేగపూరితంగా ప్రసంగించారు. ''అత్యంత గౌరవప్రద పురస్కారానికి నన్ను ఎంపిక చేసినందుకు నాకెంతో సంతోషంగా ఉంది. ఇందుకు భారత ప్రభుత్వానికి, భారతీయులకు సదా రుణపడి ఉంటా. నన్నింతవాడిని చేసిన దేశమే మళ్లీ నన్నిలా గౌరవించింది. తద్వారా నా కృషికి సంపూర్ణతను తెచ్చింది. భారతదేశం ఎల్లప్పుడూ నాలోనే ఉంటుంది. నా మాతృదేశం నాలో అంతర్భాగం. భారతీయతను శాశ్వతంగా కొనసాగిస్తా. ఇంతటి అమూల్యమైన అవార్డును బయటెక్కడా దాచుకోను. ఎక్కడికెళ్లినా ఎప్పుడూ నాతోనే తీసుకెళ్తా. నా తల్లిదండ్రులు నన్ను ఉన్నతమైన విలువలను రంగరించి పెంచారు. నా ఇష్టాయిష్టాలను పట్టించుకున్నారు. జ్ఞానసముపార్జనకు అవకాశమున్న కుటుంబంలో పెరగడం నా అదృష్టం'' అని చెప్పారు. ''ప్రధాని మోదీ అభిలషించిన 3ఎస్ (స్పీడ్, సింప్లిసిటీ, సర్వీస్– వేగం, నిరాడంబరత, సేవలు) అందేలా భారత్‌లో ఆవిష్కృతమవుతోన్న డిజిటల్ పరివర్తనను మరింత పరుగులు పెట్టించేందుకు పిచాయ్ కృషిచేయాలని ఇండియా కౌన్సిల్ జనరల్ టీవీ నాగేంద్ర ప్రసాద్ అభిలషించారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, చైనాతో ఉద్రిక్తతలు

- పార్లమెంటులో లేవనెత్తుదాం
- కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూపు కీలక సమావేశంలో నిర్ణయం



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు పూర్తి చేసింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లు, దేశ ఆర్థిక స్థితిగతులు, చైనాతో సరిహద్దు సంక్షోభం, రాజ్యాంగ వ్యవస్థలను మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ఉండటం తదిరాలను సమావేశాల్లో లేవనెత్తాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ శనివారం పార్టీ నాయకురాలు సోనియా గాంధీ నివాసంలో సమావేశమైంది. విపక్షాలతో చర్చించి ఉమ్మడి వ్యూహాన్ని రచిస్తామని పార్టీ నేత జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు. న్నారు. జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ, ఇతర కీలక నేతలు ఈసారి సమావేశాలకు దూరం కానున్నారు.

నా వ్యాఖ్యల వక్రీకరణ: ఖర్గే

అహ్మదాబాద్: ప్రధాని మోదీని రావణుడని తాను ప్రత్యేకంగా అనాల్సిన పని లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తిప్పికొట్టారు. ''నా వ్యాఖ్యలను వక్రీకరించారు. గుజరాత్‌లో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, బ్యానర్లపై మోదీ ముఖమే. అలా అనేలా చేసుకుంది వాళ్లే'' అన్నారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు ఆప్ ప్రయత్నిస్తోందన్నారు.

జోడో యాత్రలో కంప్యూటర్ బాబా

- రాహుల్ బదులివ్వాలి: బీజేపీ
- యాత్రలో పాల్గొన్న టీచర్ సస్పెన్షన్



అగర్‌మాల్వా(మధ్యప్రదేశ్): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో శనివారం వివాదాస్పద గురువు నాందేవ్ దాస్ త్యాగి అలియాస్ కంప్యూటర్ బాబా పాల్గొన్నారు. మధ్యప్రదేశ్‌లో మహుదియా గ్రామం వద్ద శనివారం ఆయన రాహుల్‌తో కలిసి నడిచారు. ఇండోర్ సమీపంలోని తన ఆశ్రమంలోని అక్రమ కట్టడాన్ని కూల్చివేసిన పంచాయతీ సిబ్బందిపై చేయి చేసుకున్న కేసులో నాందేవ్ 2020లో అరెస్టయ్యారు. అలాంటి పలు కేసులున్న, జైలుకు వెళ్లొచ్చిన నిందితునితో రాహుల్‌తో కలిసి నడవడమేంటని బీజేపీ నిలదీసింది. అయితే, దేశ క్షేమం కోసం చేపట్టిన యాత్రలోకి సాధువులతో సహా అందరూ ఆహ్వానితులేనని కాంగ్రెస్ బదులిచ్చింది. అయితే ఈ కంప్యూటర్ బాబాకు 2018లో రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం సహాయ మంత్రి హోదాతో కూడిన పదవి కట్టబెట్టింది! అనంతరం బీజేపీతో పొసగక ఆయన కాంగ్రెస్ పంచన చేరారు.

జోడో యాత్రలో పాల్గొన్నందుకు మధ్యప్రదేశ్‌లోని బర్వానీ జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ టీచర్‌ను శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. ఆరెస్సెస్ సమావేశాల్లో పాల్గొనే ప్రభుత్వోద్యోగులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రశ్నించింది.

'కిల్లర్' జాబ్!

న్యూయార్క్: అమెరికాలో న్యూయార్క్‌ని నిద్రపోని నగరం అని అంటారు. ఎలుకలు నిజంగానే న్యూయార్క్‌వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సబ్ వేలు, మెట్రో స్టేషన్లు, రోడ్డు పక్కనున్న చెత్త కుండీలు... ఎక్కడ చూసినా స్వైర విహారం చేస్తున్నాయి. న్యూయార్క్ జనాభా 88 లక్షలైతే ఎలుకలు ఏకంగా 20 లక్షల వరకు ఉన్నాయట! ఎలుకలను నిర్మూలించే వారికి ''డైరెక్టర్ ఆఫ్ రోడెంట్ మిటిగేషన్'' పేరుతో పెద్ద ఉద్యోగాన్ని మేయర్ కార్యాలయం ఆఫర్ చేసింది! ఇందుకు భారీగా 1,20,000 నుంచి 1,70,000 డాలర్లు (రూ.96 లక్షల నుంచి రూ.1.36 కోట్లు) వేతనం చెల్లిస్తారు!! అక్టోబర్ నుంచే న్యూయార్క్ ప్రభుత్వం ఎలుకలపై యుద్ధం మొదలు పెట్టింది. ఇందుకోసం రేయింబవళ్లు వ్యూహాలు పన్నుతూ వాటిని తుదముట్టించే వారికోసం ప్రభుత్వం ఆశగా ఎదురు చూస్తోంది!

రూ.1 కట్నం చాలు

- రూ.11 లక్షలు, ఆభరణాలు వెనక్కు
- యూపీలో ఓ యువకుని ఆదర్శం

ముజఫర్‌నగర్: కట్నంగా ముట్టజెప్పిన రూ.11 లక్షలు, బంగారు ఆభరణాలను వద్దంటూ వెనక్కించి ఆదర్శంగా నిలిచాడో యువకుడు. కేవలం రూ.1 కట్నం తీసుకుని శెభాష్ అనిపించుకున్నాడు. ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో రెవెన్యూ అధికారిగా పనిచేసే సౌరభ్ చౌహాన్‌కు లఖాన్ గ్రామం ఓ మాజీ జవాను కూతురుతో శుక్రవారం పెళ్లయింది. వరకట్నం కింద వధువు తల్లిదండ్రులు రూ.11 లక్షల కట్నం, ఆభరణాలు ఇవ్వగా కట్నం అక్కర్లేదంటూ తిరిగిచ్చేశాడు. ''మీ దీవెనగా జ్ఞాపకం పెట్టుకుంటా'నంటూ వారినుంచి కేవలం ఒక్క రూపాయి తీసుకున్నాడు. దాంతో ఆహూతులు సౌరభ్‌పై అక్షింతలతోపాటు ప్రశంస జల్లులు కూడా కురిపించారు. సమాజంలో మంచి మార్పు కోసం ముందడుగు వేశాడంటూ మెచ్చుకున్నారు.

భారతీయులకు కెనడా శుభవార్త

వర్క్ పర్మిట్ ఉన్నవారి కుటుంబీకులు ఉద్యోగం చేయొచ్చు



టొరంటో: కెనడాలో పనిచేస్తున్న వేలాది మంది భారతీయ ఐటీ వృత్తినిపుణుల కుటుంబసభ్యులకు తీపి కబురు! ఓపెన్ వర్క్ పర్మిట్ (ఓడబ్ల్యూపీ) కింద అక్కడ పనిచేస్తున్న భారతీయుల కుటుంబసభ్యులు కూడా ఇకపై తాత్కాలిక వర్క్ పర్మిట్లతో పనిచేసుకోవచ్చు. వలసలు, శరణార్థులు, పౌరసత్వ వ్యవహారాల మంత్రి సీన్ ఫ్రాసర్ శుక్రవారం ఈ మేరకు ప్రకటించారు. వర్క్ పర్మిట్లున్న వారి జీవిత భాగస్వామి, పిల్లలు వచ్చే ఏడాది నుంచి ఉద్యోగాలు చేసుకోవచ్చంటూ ట్వీట్ చేశారు. ''దేశంలో సమస్యగా మారిన ఉద్యోగుల కొరతకు పరిష్కారంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. దీంతో 2,00,000 మందికిపైగా ఉన్న విదేశీ ఉద్యోగులకు తోడు వారి కుటుంబసభ్యులకు కెనడాలో కొలువుకు అవకాశం దక్కుతుంది. గతంలో ఓపెన్ వర్క్ పర్మిట్ ఉన్న ఉద్యోగి హై-స్కిల్డ్ ఉద్యోగం చేస్తేనే జీవితభాగస్వామికి వర్క్ పర్మిషన్ ఇచ్చేవాళ్లం. నిబంధనలను సడలించడంతో వర్క్ పర్మిట్ ఉద్యోగులు కుటుంబంతో కలిసుంటారు. వారి శారీరక ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం మెరుగుపడుతుంది' అని ఫ్రాసర్ అభిప్రాయపడ్డారు. దీన్ని మూడు దశల్లో అమలు చేస్తారు.

• బద్దలవుతున్న అగ్నిపర్వతం...



చిలీలో విల్లారికా అగ్నిపర్వతమిది. కొద్ది రోజులుగా ఇలా విపరీతంగా లావాను వెదజల్లుతోంది. ఇది ఏ క్షణమైనా బద్దలు కావచ్చని భావిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

గుజరాత్‌లో ప్రచారానికి తెర

రెండు దశల్లో 31 ర్యాలీలు, 3 రోడ్ షోలలో పాల్గొన్న ప్రధాని మోదీ

అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండో, తుది దశ ప్రచారానికి శనివారం తెరపడింది. రెండో దశలో 93 అసెంబ్లీ స్థానాలకు 5న పోలింగ్ జరగనుంది. 833 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అధికార బీజేపీ, కాంగ్రెస్, ఆప్ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. అయితే ప్రచారంలో బీజేపీ, ఆప్‌తో కాంగ్రెస్ పోటీ పడలేకపోయింది. అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఒక్కరే ప్రచార భారం మోశారు.

మోదీ.. అన్నీ తానై

రాష్ట్రంలో బీజేపీ 27 ఏళ్లుగా అధికారంలో ఉండడంతో నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించే బాధ్యతను ప్రధాని మోదీ తన భుజస్కంధాలపై వేసుకున్నారు. 31 ర్యాలీలు, 3 నగరాల్లో అతి పెద్ద రోడ్ షోలతో సుడిగాలి ప్రచారం చేశారు. అహ్మదాబాద్‌లో గురువారం ఆయన రోడ్ షో దేశంలోనే అతి పెద్దదిగా చరిత్ర సృష్టించింది. 13 అసెంబ్లీ నియోజకవర్గాలను మీదుగా 50 కి.మీ. వరకు ఈ రోడ్ షో సాగింది. నాలుగు గంటల సేపు సాగిన ఈ రోడ్ షోకి జనం పోటెత్తారు. రోడ్డుకిరువైపులా కిలో మీటర్ల మేర 10 లక్షల మంది వరకు నిల్చొని మోదీకి జన నీరాజనం సమర్పించారని బీజేపీ చెప్పుకుంటోంది. ప్రధాని ఏ సభకు వెళ్లినా మోదీ, మోదీ, మోదీ అంటూ యువత ఉత్సాహంగా కేకలు వేయడం కనిపించింది. ప్రచారంలో మోదీ ప్రధానంగా గుజరాత్ ఆత్మగౌరవ నినాదాన్ని, తమ పార్టీ చేస్తున్న అభివృద్ధినే ప్రస్తావించారు. అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎక్కడా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తావన తీసుకురాలేదు. ఆప్ పేరు తీసుకురాకుండా ఆ పార్టీ ఇచ్చే ఉచిత పథకాలను మోదీ ఎక్కడికక్కడ ఎండగట్టారు. ఉచితానికి, సంక్షేమానికి మధ్య తేడా తెలుసుకోవాలంటూ అవకాశం వచ్చినప్పుడల్లా చురకలంటించారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు ప్రచారం నిర్వహించారు. ఇక ఆప్ తరఫున ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. 30కిపైగా ర్యాలీలు, రోడ్ షోలలో పాల్గొని ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజల్ని కోరారు. ప్రతీ చోటా ఉచిత విద్యుత్ పథకాన్నే ఎక్కువగా ప్రస్తావించారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో ఎదుగుతామని ఆప్ ధీమాగా ఉంది. కాగా గుజరాత్ ఫలితాలు ఈ నెల 8న వెలువడనున్నాయి.



అది కాంగ్రెస్ ఢూండో యాత్ర: స్మృతీ

భారత్ జోడో యాత్ర నిజానికి కాంగ్రెస్ ఢూండో (అన్వేషణ) యాత్ర అంటూ కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ ఎద్దేవా చేశారు. గుజరాత్‌లో శనివారం బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. 8న గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఫలితాలొచ్చాక కాంగ్రెస్ ఢూండో యాత్ర మొదలవుతుందని జోస్యం చెప్పారు.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 4 । డిసెంబర్ । 2022



హక్కులపై అవగాహన అవసరం

ప్రభుత్వం దివ్యాంగులకు రూపొందించిన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు సూచించారు.

-8లో▸



క్రీడా సంబరాలు ప్రారంభం

గుడివాడటౌన్: గుడివాడలో జగనన్న క్రీడా సంబరాలను ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి ఎంపీ బాలశౌరి శనివారం ప్రారంభించారు.

ట్రాఫిక్ డీసీపీగా శ్రీనివాసరావు

విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా కె.శ్రీనివాసరావు ఉద్యోగ బాధ్యతలు శనివారం స్వీకరించారు. అనంతరం జిల్లా సీపీ టి.కె.రాణాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



న్యూస్‌రీల్

జిల్లాలో 93.70 శాతం పింఛన్ పంపిణీ పూర్తి



విజయవాడ వన్‌టౌన్‌లో మహ్మద్ బషీరున్నీసాకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ షేక్ సుభాని

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో తొలి మూడు రోజుల్లో 93.70 శాతం పెన్షన్ కానుక పంపిణీ చేశారు. మొత్తం 2,25,834 మంది పెన్షనర్లకు గాను ఇప్పటి వరకు 2,11,596మందికి నగదు అందజేశారు. జి.కొండూరు మండలంలో 98.82 శాతం, విజయవాడ రూరల్‌లో 98.09, రెడ్డిగూడెం మండలాల్లో 97.97 శాతం పంపిణీ పూర్తయ్యింది.

పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ



వీసీ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఈ ఏడాది మెడిసిన్ పోస్టు గ్రాడ్యుయేషన్(పీజీ), గ్రాడ్యుయేషన్(ఎంబీబీఎస్) అడ్మిషన్ల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ పిగిలం శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు, ఆరోపణలకు తావులేకుండా పోస్టుగాడ్యుయేషన్ అడ్మిషన్లు పూర్తి చేశామన్నారు. యూనివర్సిటీ పరిధిలో 2,200 పీజీ సీట్లు ఉండగా, వాటిలో 50 శాతం కేంద్ర కోటా పోను 1,100 సీట్లు తాము భర్తీ చేశామన్నారు. కాగా గ్రాడ్యుయేషన్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇప్పటికే మొదటి రౌండ్ పూర్తి కాగా, ప్రస్తుతం రెండో రౌండ్ అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ నెల 20 తర్వాత పాప్ అప్ రౌండ్ నిర్వహించి యూజీ అడ్మిషన్ల పక్రియను కూడా పూర్తి చేస్తామన్నారు. మెడికల్, పారామెడికల్, డెంటల్ అడ్మిషన్లన్నీ సాఫ్ట్‌వేర్ ఆధారంగానే నిర్వహిస్తున్నామన్నారు.

డయాగ్నోస్టిక్ బ్లాక్‌కు రూ.100 కోట్లు..

అత్యాధునిక టెక్నాలజీతో పరీక్షలు చేసేందుకు రూ. 100 కోట్లతో డయాగ్నోస్టిక్ బ్లాక్ అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా డాక్టర్ వైఎస్సార్ విశ్వ విద్యాలయం, కేఎల్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కలిసి ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా భవన నిర్మాణంతో పాటు, అత్యాధునిక పరికరాలు కూడా అందుబాటులోకి వస్తాయని శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

ముగిసిన కృష్ణా వర్సిటీ చెస్ పోటీలు



కైకలూరు: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల చెస్ పోటీలు శనివారంతో ముగిశాయి. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో లోకుమూడిగరువు దత్తాశ్రమంలో జరుగుతున్న చెస్ టోర్నమెంట్ చివరి రోజు 97 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఐదు రౌండ్లలో జరిగిన పోటీలలో వీరు సాధించిన రేటింగ్స్ ప్రకారం పురుషులు, స్త్రీలు రెండు విభాగాల్లో ఇంటర్ కళాశాలల పోటీలకు ప్రాతినిధ్యం వహించే కృష్ణా యూనివర్సిటీ జట్టును ఎంపిక చేశారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా విజయవాడకు చెందిన రఘురాం, సాంబశివరావు వ్యవహరించారు. ఇక్కడ ఎంపికైన పురుషుల జట్టు ఫిబ్రవరి రెండో వారంలో చైన్నై ఎస్‌పీఎం కాలేజీ, స్త్రీల జట్టు ఈ నెల 15 నుంచి 18 తేదీలలో బెంగళూరు రేవా యూనివర్సిటీలో జరిగే ఇంటర్ వర్సిటీ పోటీలలో పాల్గొంటారన్నారు.



మనసారా నిద్రపోతున్నారా!

మీ నిద్రను దొంగిలిస్తున్న దొంగలు ఎవరు?

మనసారా నిద్రపోయి ఎన్నాళ్లయిందో.. ఇటీవల కాలంలో చాలామంది నోటి నుంచి వినిపిస్తున్న మాట ఇది. యువకులు, పెద్దలు తేడా లేకుండా అందరిలోనూ ఇదే సమస్య. ఫలితంగా కోపం, చిరాకు, నిస్సత్తువ.. ఫోకస్ తగ్గిపోవడం, వాహనాలు నడిపేటప్పుడు తుళ్లిపాటు, ఇక మానసిక సమస్యలు సరే సరి. ఏంటీ కేవలం నిద్ర లేకపోతేనే ఇన్ని సమస్యలా అని ఆశ్చర్యపోతున్నారా? నిజమేనండీ.. ఒక్క నిద్రలేమి సమస్యే శరీరంలో అనేక రోగ, రుగ్మతలకు దారితీస్తోందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఇంతకీ మీ నిద్రను దొంగిలిస్తున్న దొంగ ఎవరో తెలుసా? ఇంకెవరూ మీ అరచేతిలో తిష్టవేసుకుని కూర్చున్న స్మార్ట్ ఫోనే! వైద్యులు చెబుతున్న సత్యమిదే.

లబ్బీపేట(విజయవాడతూర్పు): పగలంతా శ్రమించిన శరీరానికి, మెదడుకు విశ్రాంతి చాలా అవసరం. అందుకోసం ప్రతి మనిషికి రోజుకు 6 నుంచి 8 గంటల పాటు తప్పనిసరిగా నిద్రపోవాలి. కానీ నేటి ఆధునిక కాలంలో మనిషికి అవసరమైన నిద్ర లభించడం లేదు. అర్ధరాత్రి దాటే వరకూ స్మార్ట్ ఫోన్‌లతో కాలక్షేపం చేయడం, ఉదయాన్నే లేచి పనుల్లో నిమగ్నం కావడంతో నగర జనాభాలో 50 శాతం మంది నిద్రలేమి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు అంచనా. మరోవైపు కరోనా తగ్గడంతో నైట్ కల్చర్ కూడా బాగా పెరిగింది. అర్ధరాత్రి దాటే వరకూ యువత రోడ్లపైనే ఉంటోంది. ఇలాంటి వారు శారీరక, మానసిక రుగ్మతలకు గురవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

గుర్తిస్తున్న సమస్యలివే..

అర్ధరాత్రి వరకూ స్మార్ట్‌ఫోన్‌లతో కాలక్షేపం చేసే వారిలో మెలకొనిన్ అనే పదార్థం ఉత్పత్తి కాదు. దీంతో సరిగా నిద్రపట్టక పోవడం, క్రమేణా దీర్ఘకాలిక సమస్యగా మారుతుంది. ఇలాంటి వారు డిప్రెషన్‌కు లోనయ్యే అవకాశం ఉంది. నిద్ర సరిగా పోని వారిలో కోపం, చిరాకు పెరిగిపోతుంటాయి. నిస్సత్తువ ఆవహించి, తెల్లారి లేచిన తర్వాత పనిపై దృష్టి పెట్టలేరు. వాహనాలు నడిపే సమయంలో



ఎదురుగా ఏమైనా వస్తుంటే, తుళ్లిపాటుకు గురవుతుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకునే శక్తిని కోల్పోతారు. కొందరు గురకతో రాత్రివేళల్లో తరచూ తుళ్లిపడి లేస్తుంటారు. ఇలాంటి వారు నిద్రలేమికి గురవుతారు. శ్వాసనాళాలు మూసుకుపోవడంతో గురకతో పాటు, ఒక్కోసారి గుండెపోటు, మెదడు పోటుకు కూడా గురయ్యే ప్రమాదం ఉంది.

సుఖ నిద్రకు ఏం చేయాలంటే..

- ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు శరీర తత్వాన్ని బట్టి రోజుకు 6–8 గంటల నిద్ర అవసరం. వయస్సు పెరిగే కొద్ది నిద్ర అవసరం తగ్గుతుంది.
- ఇది కూడా ఏకకాలంలో నిద్రపోవాలి. 4 గంటలు ఒకసారి, రెండు గంటలు మరోసారి కాదు.
- గాఢ నిద్రకోసం బెడ్‌రూమ్‌ను చీకటిగా ఉంచుకోవడంతో పాటు, శబ్దాలు లేకుండా చూడాలి.
- పడక గదిలో టీవీలు, ల్యాప్‌టాప్‌లు ఉంచొద్దు.
- నిద్రకు ఉపక్రమించే కనీసం గంట ముందు అధిక కాంతినిచ్చే దీపాలు ఆర్పివేయాలి. ముఖ్యంగా సెల్‌ఫోన్‌లు పక్కన పెట్టేయాలి.
- ప్రతి రోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, లేవడం చేయాలి.
- నిద్రలోనే మెదడులోని వ్యర్థాలు బయటకు వెళ్లి ఆరోగ్యంగా ఉండగలుగుతారు.
- విద్యార్థులకు సరిగా నిద్రలేక పోతే రాత్రి చదివినవి సరిగా గుర్తుండవు.

మానసిక సమస్యలు..



నిద్రలేమితో అనేక మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమవుతాయి. కోపం, చిరాకు, ఆందోళనతో పాటు, కొందరు డిప్రెషన్‌కు గురవుతారు. విద్యార్థులకు చదివిన పాఠ్యాంశాలు గుర్తుండవు. ఉదయాన్నే లేచి పనిపై దృష్టి పెట్టలేరు. నిస్సత్తువ ఆవహిస్తుంది. కాన్ఫిడెంట్‌గా వాహనాలు డ్రైవింగ్ చేయలేరు. త్వరితగతిన నిర్ణయాలు తీసుకోలేరు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 6 గంటలు నిద్రపోవాలి. మధ్యలో లేవకూడదు.

– డాక్టర్ వి. రాధికారెడ్డి, జాయింట్ డైరెక్టర్, డీఎంఈ కార్యాలయం

స్లీప్ ల్యాబ్‌లో నిర్ధారణ..



శ్వాసనాళాలు మూసుకుపోయిన వారు గురక కారణంగా తరచూ తుళ్లిపడి లేస్తుంటారు. ఇలాంటి వారికి స్లీప్‌ల్యాబ్‌లో అధ్యయనం చేసి కీ పాప్, బైపాస్ మెషీన్‌ల ద్వారా నిద్రపట్టేలా చేస్తాం. కొందరిలో నాన్ రాపిడ్ ఐ మూమెంట్, రాపిండ్ ఐ మూమెంట్స్ సైకిల్స్‌లో తేడాతో నిద్రలో తుళ్లిపడి లేస్తుంటారు. ఇలాంటి వారిని స్లీప్‌ల్యాబ్‌లో అధ్యయనం చేసి చికిత్స అందిస్తాం. మద్యం సేవిస్తే నిద్ర పడుతుందనేది అవాస్తవం.

– డాక్టర్ డి. అనిల్‌కుమార్, న్యూరాలజిస్ట్

సొంత ఖర్చుతో ఉచిత శిక్షణ శిబిరం

నిరుద్యోగ యువతకు అండగా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్



శిక్షణ శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, దాస్, వాసుదేవరావు

నందిగామ: నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో నిరుపేద నిరుద్యోగులకు అత్యుత్తమ శిక్షణనందించేందుకు సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న కోచింగ్ సెంటర్ ప్రచార గోడ పత్రికను విశ్రాంత ఉద్యోగి ఎం.వై.దాస్, ప్రముఖ ఆంగ్ల అధ్యాపకుడు యు.వాసుదేవరావుతో కలసి శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోనే పేరెన్నికగన్న శిక్షణ సంస్థగా పేరు గడించిన హైదరాబాద్‌లోని పీజేఆర్ కోచింగ్ సెంటర్ నిర్వహణలో ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. గడచిన 22 ఏళ్లలో ఈ సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారిలో 13,758 మంది పోలీస్ ఉద్యోగాలు సాధించారని, అటువంటి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ, ఈ ప్రాంత నిరుద్యోగులకు మేలు చేయాలన్న సంకల్పంతోనే భారాన్ని భరించేందుకు తాము సిద్ధపడుతున్నట్లు చెప్పారు.

ఉచిత స్టడీ మెటీరియల్..

శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడంతోపాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం కూడా అందించనున్నట్లు చెప్పారు. మొత్తం రెండు నెలలపాటు శిబిరం కొనసాగుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు స్థానిక శాసన సభ్యుని కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు పొందవచ్చని తెలిపారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నందిగామ రైతుపేటలోని ఓసీ క్లబ్‌లో శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు.

రెండేళ్లలో ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి

బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి



ప్రసంగిస్తున్న ఎంపీ బాలశౌరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడటౌన్: దశాబ్దాల తరబడి గుడివాడ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. పట్టణంలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం రెండేళ్లలోపు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రూ. 317 కోట్లతో నిర్మించనున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించి, అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు.

డిజైన్ సృష్టికర్త కొడాలి నానినే..

ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ తాను పార్లమెంట్ సభ్యునిగా గెలిచే నాటికే జాతీయ రహదారి విడిపోవడంతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనేక అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. అయినప్పటికీ రూ. 216 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనుమతులు తెచ్చానన్నారు. అయితే దాని డిజైన్ చూసిన ఎమ్మెల్యే కొడాలి నాని ఈ విధమైన కట్టడం తమకు అవసరం లేదని కరాఖండిగా చెప్పడంతో తిరిగి సమస్య మొదటికి వచ్చిందన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణంలో బందరు రోడ్‌కు, భీమవరం రోడ్‌కు అనుసంధానం చేస్తూ మినీ బ్రిడ్జ్‌లతో పాటు ఫ్లై ఓవర్‌కు రెండువైపులా సర్వీస్ రోడ్లు, పెద్దకాల్వ వంతెన వద్ద అండర్‌పాస్ ఉండేలా నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కొడాలి నాని పట్టుబట్టారన్నారు. ఇందుకు మరో రూ. 100 కోట్లు అవసరం కాగా.. తిరిగి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ. 317 కోట్లతో బ్రిడ్జ్ నిర్మాణం డిజైన్ చేశామన్నారు. ఈ డిజైన్ సృష్టికర్త కొడాలి నాని కావడం విశేషం అన్నారు.

రుణపడి ఉంటాం..

ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గతంలో పదేళ్ల కొనకళ్ల నారాయణ, ఐదేళ్లు బాడిగ రామకృష్ణ తదితరులు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా.. సమస్య పరిష్కారం కాలేదన్నారు. రెండు రైల్వే రూట్‌లలో మూడు రైల్వే గేట్లతో ఇబ్బందులు పడుతున్నారని గుడివాడ ప్రజలు వినతిపత్రాలు సమర్పించినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు ఎంపీ బాలశౌరి జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, రైల్వే అధికారులను పదేపదే కలిసి.. సమస్యను వివరించి, రూ. 317 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనుమతులు, నిధులు తెచ్చారని కొనియాడారు. అందుకు గుడివాడ పరిసర ప్రాంత ప్రజలు బాలశౌరికి రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్, జాతీయ రహదారుల అధికారులు, ఇంజినీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి మహిళ దుర్మరణం

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కదులుతున్న రైలు నుంచి జారిపడి మహిళ మృతి చెందిన ఘటనపై విజయవాడ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం విజయవాడ దేవీనగర్ సమీపంలోని విజయవాడ–గుడివాడ మార్గంలోని అప్‌లైన్‌లో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు గుర్తించిన కీమెన్ పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో జీఆర్‌పీ ఎస్సై భాస్కరరావు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వయస్సు సుమారు 40–45 మధ్యలో ఉంటుందని, ఒంటిపై నల్లరంగు చీర, నల్లరంగు జాకెట్టు ధరించి, ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. కదులుతున్న రైలు నుంచి జారిపడి తీవ్ర రక్తపు గాయాలతో మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు విజయవాడ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

చివరికంటా.. సిరులపంట

- ఉమ్మడి కృష్ణాలో 6.79 లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం
- ప్రకాశం బ్యారేజీ ఎగువన నదిలో పూడికతీత
- కాలువల స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి
- అవసరమైన చోట్ల బ్రిడ్జిల నిర్మాణం
- తాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు

కృష్ణమ్మ పరుగులకు అడ్డు లేకుండా చర్యలు



గుర్రపుడెక్క తొలగించటంతో నీళ్లతో నిండుగా ప్రవహిస్తున్న రామరాజుపాలెం చానల్



రామరాజుపాలెం చానల్ కింద పండిన వరి

మచిలీపట్నం: చివరి ఆయకట్టు భూములకు కూడా పుష్కలంగా సాగునీరు అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రకాశం బ్యారేజీ దిగువన ఉమ్మడి కృష్ణా జిల్లాలోని డెల్టా పరిధిలో గల 6.79 లక్షల ఎకరాలకు సాగునీరందించేలా చేపట్టిన కాలువల స్వచ్ఛీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రకాశం బ్యారేజీ ఎగువన కృష్ణా నదిలో రూ.102.44 కోట్లతో పూడికతీత పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. వేసవిలో తాగునీటి అవసరాలు తీర్చేలా కృష్ణా జలాలతో చెరువులు నింపాల్సిన పరిస్థితుల నేపథ్యంలో ఆటంకాలను అధిగమించేలా నీటిపారుదల శాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.

కాలువల మరమ్మతులకు ప్రాధాన్యం..

కృష్ణా డెల్టా కింద కాలువల మరమ్మతులు, డ్రైనేజీల శుభ్రత వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తూ 2022–23 సంవత్సరానికి గాను ప్రభుత్వం రూ. 51.60 కోట్ల మంజూరు చేసింది. కృష్ణా మధ్య, తూర్పు, డ్రైనేజీ విభాగాల పరిధిలో 259 పనులను అధికారులు గుర్తించారు. కాలువల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగించటంతో పాటు పూడికతీత, గేట్లు మరమ్మతులు అవసరమైన చోట్ల రిటైనింగ్ వాల్స్ నిర్మాణం వంటి పనులు చేపట్టారు. వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా నీటిపారుదల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

కొత్త బ్యారేజీలతో ఆయకట్టు స్థిరీకరణ..

ప్రకాశం బ్యారేజీ దిగువన అవసరమైన బ్యారేజీల నిర్మాణం అవసరాన్ని చేపట్టడం ద్వారా ఆయకట్టు స్థిరీకరణకు దోహదపడుతుందని ఈ ప్రాంత వాసులు ఎప్పటి నుంచి డిమాండ్ చేస్తున్నారు. కానీ టీడీపీ ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చొరవతో దీనిపై కదలిక వచ్చింది. ప్రకాశం బ్యారేజీ 16 కిలో మీటర్లు దిగువన చోడవరం వద్ద, 67 కిలోమీటర్లు దిగువ మోపిదేవి మండలంలో నిర్మాణం చేపట్టేందుకు నీటిపారుదల అధికారులు ఇటీవల రివైజ్డ్ డీటైల్ ప్రాజెక్టు రిపోర్ట్(డీపీఆర్) తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు.

బ్రిడ్జిల నిర్మాణంతో తీరనున్న కష్టాలు..

సాగు, తాగునీటి అవసరాల మేరకు ఏడాది పొడవునా కాలువల ద్వారా కృష్ణా జిలాలు పారుతాయి. కృష్ణా నదికి వరదలు వచ్చిన సందర్భాల్లో కాలువలు పొంగి ప్రవహించి, వాటి పరిసర గ్రామాలకు రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. దీన్ని గుర్తించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అవసరమైన చోట్ల కాలువలపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చింది.

- ఈ నేపథ్యంలోనే విజయవాడ నగరంలో ఏడు కొత్త వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 30.90 కోట్లు మంజూరు చేసింది. బుడమేరు డ్రెయిన్ మూడు, రైవస్ కాలువపై రెండు, ఏలూరు కాలువపై రెండు వంతెనలను నిర్మించనున్నారు. వీటిలో ఇప్పటికే బుడమేరుపై రెండు వంతెనల నిర్మాణాలు ప్రారంభమవగా మిగిలిన ఐదు వంతెనలు టెండర్ల దశలో ఉన్నాయి. వీటిని త్వరలోనే ప్రారంభించి, వేసవి నాటికి పూర్తి చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు.
- తాజాగా కృష్ణా జిల్లా పరిధిలోని కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామం పెదలంక మేజర్ డ్రైన్ వద్ద అవుట్ ఫాల్ స్లూయిస్ ఏర్పాటు, దీనిపై డబుల్ లేన్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరయ్యాయి.

నిధుల కేటాయింపు ఇలా..

కృష్ణా నదిలో పూడికతీత: రూ.102.44 కోట్లు

కాలువల మరమ్మతులు: రూ. 51.60 కోట్లు

బ్రిడ్జిల నిర్మాణం: రూ. 70.90 కోట్లు

సకాలంలో పనులు పూర్తి..

ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా సాగు నీటి వనరుల పరిరక్షణ, పెంపు కోసం చర్యలు తీసుకుంటున్నాం. విజయవాడ నగరంలోని బ్రిడ్జిలను వేసవి నాటికి పూర్తి చేస్తాం. కాలువల మరమ్మతులు, నిర్వహణపై ఈ సారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. పనులను సకాలంలో పూర్తి చేసేలా దృష్టి సారించాం.

– ఎస్. తిరుమలరావు, ఎస్‌ఈ, నీటిపారుదల శాఖ

23 నుంచి నారెడ్కో ప్రాపర్టీ షో



లబ్బీపేట(విజయవాడతూర్పు): నిర్మాణ రంగానికి చెందిన సమస్త సమాచారాన్ని వినియోగదారులకు తెలియచేసేందుకు నారెడ్కో ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 25 తేదీల్లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బి.అమర్నాథ్, జి.హరిప్రసాద్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రాపర్టీషోకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఎంజీరోడ్డులోని శ్రీ శేషసాయి కళ్యాణమండపంలో నిర్వహించే ఈ ప్రాపర్టీషోను రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. నిర్మాణరంగంలో ఉన్న అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, గృహ నిర్మాణ వినియోగ సామగ్రి అమ్మకందారులు, అన్ని వర్గాలకు అనువైన గృహాలను అందించే బిల్డర్లు పాల్గొననున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హక్కులపై అవగాహన అవసరం

విభిన్న ప్రతిభావంతులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): భారత ప్రభుత్వం దివ్యాంగులకు రూపొందించిన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, దానిలో కల్పించిన హక్కులను సాధించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు విభిన్న ప్రతిభావంతులకు సూచించారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వయోవృద్ధులు, హిజ్రాలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థలు, ఆస్పత్రులు, పాఠశాలల్లో విభిన్న ప్రతిభావంతులను వివక్షతో నిర్లక్ష్యం చేస్తే సెక్షన్ 92 ప్రకారం కేసులను నమోదు చేయవచ్చన్నారు.

సాధికారత దిశగా..

సభకు అధ్యక్షత వహించిన ఏపీ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో ప్రతిభతో రాణిస్తూ ప్రతిభావంతులుగా పేరు ను సార్థకం చేసుకుంటున్నారని అన్నారు. ప్రభు త్వం మానవీయ కోణంలో ఆలోచించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి పింఛన్లు, ట్రై సైకిళ్లు, ల్యాప్ టాప్‌లు వంటి ఉపకరణాలను అందజేస్తుందన్నా రు. అర్హులైన వారికి బ్యాంక్ రుణాలను కూడా అందిస్తున్నామన్నారు.

సామాజిక భద్రత..

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. రవి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు విద్య, వైద్యం, ఉపాధి వంటి వాటిలో రాణించే విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల మంది విభిన్న ప్రతిభావంతులకు గృహాలను మంజూరు చేయడంతోపాటు 6 వేల మంది విద్యార్థులకు రూ.12 కోట్ల మేర ఉపకార వేతనాలను అందించామని చెప్పారు.



విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లను అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

స్వయం ఉపాధికి ప్రోత్సాహం..

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఏ కుమార్ రాజా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పించి వారు స్వయం శక్తితో వ్యాపారాలు నిర్వహించుకునేలా బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేసి ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,750 మూడు చక్రాల వాహనాలను మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతులకు 8 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. కార్యక్రమంలో బ్లైండ్ విభాగ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి, రాష్ట్ర ప్రతినిధి కిరణ్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి. రామ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫారం - జి

సోమేశ్వరం గ్రామం, అలపాడు పోస్ట్, కైకలూరు మండలం, ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్-521340 వద్ద మెసర్స్ శ్రీకాంత్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రొయ్యల వ్యాపారం ఆపరేటింగ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానము
(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36A(1) క్రింద)

సంబంధిత వివరములు		
1.	PAN & CINతో పాటు కార్పొరేట్ డెటార్ పేరు	శ్రీకాంత్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ PAN:ABACS0007M CIN No: U74999TG2015PTC123026
2.	రిజిస్టర్డ్ ఆఫీస్ అడ్రస్	1-30-258/163, [illegible] కాలనీ, [illegible], హైదరాబాద్, తెలంగాణ 500015, ఇండియా
3.	URL యొక్క వెబ్‌సైట్	NA
4	[illegible]	సోమేశ్వరం గ్రామం, అలపాడు (పోస్ట్), కైకలూరు (మండలం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521340.
5.	[illegible]	MPEDA [illegible] రోజుకు 60 మెట్రిక్ టన్నులు
6.	[illegible]	ఫిబ్రవరి 1, 2021 నుండి CD [illegible] రూ. 8,00,30,000/- [illegible] CD [illegible] రూ. 218 కోట్లు [illegible]
7.	ఉద్యోగులు / కార్మికుల సంఖ్య	జీరో
8.	[illegible]	ఈ మెయిల్ cirp.srikanth@gmail.com కు [illegible]
9.	[illegible]	ఈ మెయిల్ cirp.srikanth@gmail.com కు [illegible]
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరితేది.	19-12-2022 (ఒరిజినల్ 24-11-2022)
11.	[illegible]	29-12-2022 (ఒరిజినల్ 04-12-2022)
12.	[illegible]	03-01-2023 (ఒరిజినల్ 09-12-2022)
13.	EOI సమర్పించుటకు ఇమెయిల్ [illegible]	cirp.srikanth@gmail.com

[illegible] 09-11-2022న ప్రచురించిన EOI [illegible] EOI [illegible] EOI [illegible]

సం/-
CA [illegible]
[illegible]
IBBI/IPA 001/IP P01224/2018 19/11943
AFA [illegible] - 01/11/2023 వరకు
[illegible] నెం. 9951789558
తేది : 04-12-2022
ప్రదేశం : విజయవాడ
అడ్రసు : 40 26 22, [illegible], చంద్రమౌళిపురం, [illegible] ఎదురుగా, ఎం జి రోడ్, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.
మెసర్స్ శ్రీకాంత్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

ఇండియన్ బ్యాంక్ మొఘల్‌రాజపురం బ్రాంచి, డి.నెం. 40-9-32, ఆచార్య రంగా నగర్, నలంద విద్యానికేతన్ ఎదురు, బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ-520010

స్వాధీనత ప్రకటన APPENDIX IV (రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఋణగ్రహీత : మెస్సర్స్ తస్మై ఫుడ్స్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ వారు ఇండియన్ బ్యాంక్, మొఘల్‌రాజపురం బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 11,93,97,084/- (అక్షరాల పదకొండు కోట్ల తొంభై మూడు లక్షల తొంభై ఏడు వేల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది. 17-09-2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని ది. 28-11-2022న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు / హామీదారుకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు బకాయి మొత్తం రూ. 11,93,97,084/- (అక్షరాల పదకొండు కోట్ల తొంభై మూడు లక్షల తొంభై ఏడు వేల రూపాయల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(8) లోని నిబంధనలను మరియు దానిపై రూపొందించిన నిబంధనలను దృష్టిలో ఉంచుతాము. ఇది ఋణగ్రహీత సెక్యూరిటీలపై విముక్తిపొందే హక్కులతో వ్యవహరిస్తుంది.

స్థిరాస్తుల వివరములు

1) మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్ పేరిట కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, సీతారాంపురం గ్రామం, సర్వే నెం. 37-4, 37-5, 41-1, 41-2 వద్ద ఎకరా 3.50 సెంట్లు లేదా 16,940 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీ బిల్డింగ్

ఐటమ్ నెం. 1 : (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3136/2017 తాలూకు ఆర్.ఎస్.నెం. 37/4, 41/1, 41/2కి చెందిన ఎకరా 1.50 సెంట్లు లేదా 7260 చ॥గ॥లు) : రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3136/2017, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, తేది 28-11-2017న సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీ వజ్జా రంగారావు, తండ్రి : బ్రహ్మయ్య గారు ఎగ్జిక్యూట్ చేసిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ కి చెందిన మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్, దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ. అడుసుమిల్లి శ్రీ నాగేష్. హద్దులు : **తూర్పు** : విక్రేతకు చెందిన ఎకరా 1.73 సెంట్ల భూమి (మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్), **దక్షిణం** : రూపూరు పొలిమేర డొంక, **పడమర** : కస్సికంటి వీర రాఘవులు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : విక్రేతలకు చెందిన ఆస్తి (వజ్జా రంగారావు)

ఐటమ్ నెం. 2 : (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3136/2017 తాలూకు ఆర్.ఎస్.నెం. 37/4, 41/2 కి చెందిన ఎకరా 1.73 సెంట్లు లేదా 8373.20 చ॥గ॥లు) : రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3136/2017, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, తేది 28-11-2017న సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీ వజ్జా రంగారావు, తండ్రి : బ్రహ్మయ్య గారు ఎగ్జిక్యూట్ చేసిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ కి చెందిన మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్, దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అడుసుమిల్లి శ్రీ నాగేష్. **హద్దులు** : **తూర్పు** : కస్సికంటి ధనుంజయ, కస్సికంటి స్వరాజ్యలక్ష్మి, కస్సికంటి నాగేశ్వరరావు మరియు కస్సికంటి రామారావు గార్లకు చెందిన ఆస్తి, **దక్షిణం** : రూపూరు పొలిమేర డొంక, **పడమర** : విక్రేతకు (మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్) చెందిన ఎకరా 1.60 సెంట్ల భూమి., **ఉత్తరం** : విక్రేతలకు చెందిన ఆస్తి (వజ్జా రంగారావు)

ఐటమ్ నెం. 3 : (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1130/2018 తాలూకు ఆర్.ఎస్.నెం. 37/4 కి చెందిన ఎకరా 0.18 సెంట్లు లేదా 871.20 చ॥గ॥లు) : రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1130/2018, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, తేది 24-04-2018న సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీ వజ్జా రంగారావు, తండ్రి : బ్రహ్మయ్య గారు ఎగ్జిక్యూట్ చేసిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ కి చెందిన మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్, దాని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అడుసుమిల్లి శ్రీ నాగేష్. **హద్దులు** : **తూర్పు** : వజ్జా ధనలక్ష్మి విక్రయించిన విక్రేత లకు (వజ్జా రంగారావు) చెందిన ఆస్తి, **దక్షిణం** : విక్రేత కొనుగోలుదారుకి విక్రయించిన ఆస్తి. **పడమర** : కస్సికంటి వీరరాఘవులు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : విక్రేతలకు చెందిన ఆస్తి (వజ్జా రంగారావు)

ఐటమ్ నెం. 4 : (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1131/2018 తాలూకు ఆర్.ఎస్.నెం. 37/5 కి చెందిన ఎకరా 0.09 సెంట్లు లేదా 435.6 చ॥గ॥లు) : రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1130/2018, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, తేది 24-04-2018న సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీమతి వజ్జా ధనలక్ష్మి, భర్త : రంగారావు గారు ఎగ్జిక్యూట్ చేసిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ కి చెందిన మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్, దాని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అడుసుమిల్లి శ్రీ.నాగేష్. **హద్దులు** : **తూర్పు** : కస్సికంటి రామారావు గారి ఆస్తి కొంత వరకు మరియు విక్రేత (వజ్జా ధనలక్ష్మి)కి చెందిన ఆస్తి కొంత వరకు, **దక్షిణం** : వజ్జా రంగారావు గారు కొనుగోలుదారునికి విక్రయించిన ఆస్తి, **పడమర** : విక్రేతలకు చెందిన ఆస్తి (మెస్సర్స్ తస్మై ఫుడ్స్ (ఇండియా) లిమిటెడ్) **ఉత్తరం** : విక్రేతలకు చెందిన ఆస్తి (వజ్జా ధనలక్ష్మి)

2) శ్రీ అడుసుమిల్లి శ్రీ నాగేష్ గారి పేరిట విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పటమట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్టాఫ్ కాలనీ, మున్సిపల్ వార్డు నెం. 32/5, ఆర్.ఎస్.నెం. 134/2, డి.నెం. 59ఎ-7-28 & 29 వద్ద అవిభక్త వాటా 46.00 చ॥గ॥లతో కలిపి 1279 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలిపి) తో సాయి గణేష్ అపార్ట్‌మెంట్ నందు ఫస్ట్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్2.

డాక్యుమెంట్ నెం. 4024/2006, తేది : 19-08-2016, రిజిష్టర్డ్ సేల్ డీడ్‌ని ఎగ్జిక్యూట్ చేసిన విజయవాడకు చెందిన శ్రీ గుర్జాల్ అటవాల్, తండ్రి : దేవేందర్‌సింగ్ గుర్జాల్, విజయవాడ నివాసి శ్రీ అడుసుమిల్లి శ్రీ నాగేష్, తండ్రి : శరత్ చంద్రబాబు గారి పేరిట ఉన్నది. **హద్దులు : ఏ- షెడ్యూలు : (713 చ॥గ॥ల ఆస్తి)** : **తూర్పు** : కృష్ణ మోహన్ గారి ఆస్తి కొంత వరకు మరియు బాబూరావు గారి ఆస్తి కొంత వరకు, **దక్షిణం** : ప్లాట్ నెం. 2.

క్లుప్తంగా

క్రికెట్ జిల్లా స్థాయి విజేతగా విజయవాడ సెంట్రల్ జట్టు



విజయవాడ స్పోర్ట్స్: జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా స్థాయి క్రికెట్ పురుషుల పోటీల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం విజేతగా నిలిచింది. గత నాలుగు రోజులుగా సింగ్‌నగర్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీలకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల జట్లు ప్రాతినిధ్యం వహించాయి. శనివారం జరిగిన ఫైనల్స్‌లో విజయవాడ సెంట్రల్, విజయవాడ వెస్ట్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జట్టు 19.5 ఓవర్లకు 142 పరుగులు చేసి ఆలౌటయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి వెస్ట్ జట్టు బ్యాట్స్‌మెన్‌లను సెంట్రల్ జట్టు బౌలర్లు 108 పరుగులకే కట్టడి చేసి 42 పరుగుల తేడాతో జట్టుకు విజయాన్నందించారు. విజేతలకు సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ట్రోఫీలను అందజేశారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన జట్టు జోన్ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ జట్టుకు జెర్సీలను అందజేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ పోటీలను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్ పర్యవేక్షించారు.

జనవరి 29 నుంచి అమరావతి బాలోత్సవం



కృష్ణలంక(విజయవాడతూర్పు): అమరావతి బాలోత్సవం ఐదవ పిల్లల పండుగ 2023 జనవరి 29 నుంచి 31వ తేదీ వరకు పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించనున్నట్లు అమరావతి బాలోత్సవం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్.పి.రామరాజు, ఆర్.కొండలరావు తెలిపారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవం భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలోత్సవంకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో ప్రారంభమైన అమరావతి బాలోత్సవం కరోనా సమయంలో ప్రత్యక్షంగా జరుపలేకపోయినా ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించామన్నారు. ఈ ఏడాది ఐదో సంవత్సరం సబ్ జూనియర్స్(2,3,4 తరగతులు), జూనియర్స్ (5,6,7 తరగతులు), సీనియర్స్(8,9.10 తరగతులు) విభాగాలుగా 42 అకడమిక్, 16 కల్చరల్ విభాగాలలో మొత్తం 56 అంశాలలో పోటీలు జరుగుతాయన్నారు. అకడమిక్‌లో చిత్రలేఖనం, కార్టూన్, వ్యాసరచన, తెలుగులో మాట్లాడటం, కథా విశ్లేషణ, కవితా రచన, కథా రచన, వక్తృత్వం, మెమరీ టెస్ట్, క్విజ్, స్పెల్ బి, బెస్ట్ ఫ్రం వేస్ట్, సైన్స్ ఎగ్జిబిషన్, వార్తా రచన, పద్యభాగం, మట్టితో బొమ్మలు, మ్యాప్, విచిత్ర వేషం, దేశభక్తి అభ్యుదయ గీతాలాపన వంటి అంశాలలో పోటీలు ఉంటాయని వివరించారు. నగరం, చుట్టుపక్కల మునిసిపాలిటీలు, మండలాల నుంచి ప్రభుత్వ, మునిసిపల్, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ అన్ని రకాల స్కూళ్ల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చన్నారు.

ఓపెన్ చదువులకు పెరిగిన క్రేజ్

- గతేడాది కంటే పెరిగిన అడ్మిషన్లు
- తరగతులకు హాజరైతేనే పరీక్షలకు అనుమతి
- కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ పెంపు
- ఈసారి ముందుగానే పుస్తకాల సరఫరా
- సైన్సు కోర్సుల ప్రాక్టికల్స్‌పై ప్రత్యేక దృష్టి
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో 65 కేంద్రాలు



కేంద్రాలకు వచ్చిన పుస్తకాలను పరిశీలిస్తున్న అధికారులు

మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. 2022–23 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. కృష్ణా జిల్లాలో పదో తరగతిలో 347 మంది, ఇంటర్మీడియెట్‌లో 1,159 మంది విద్యార్థులు చేరారు. ఎన్టీఆర్ జిల్లాలో టెన్త్‌లో 912, ఇంటర్మీడియెట్‌లో 2,263 మంది అడ్మిషన్లు పొందారు. కోర్సుల నిర్వహణకు రెండు జిల్లాల పరిధిలో 65 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓపెన్ కోర్సుల్లో కూడా నాణ్యమైన చదువులు అందించాలనే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ ఏడాది తరగతుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రస్తుతం కేంద్రాలకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తున్నారు.

రెగ్యులర్ కోర్సులతో సమాన గుర్తింపు

అనివార్య కారణాలతో చదువులు మధ్యలోనే ఆపేసిన వారు, పదోన్నతుల కోసమని అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, నాల్గో తరగతి ఉద్యోగులు ఎక్కువగా ఓపెన్ విద్యలో చేరతారు. రెగ్యులర్‌గా పదో తరగతి, ఇంటర్మీడియెట్ చదివి ఎక్కువ సబ్జెక్టుల్లో ఫెయిలైన వారు కూడా సార్వత్రిక విద్యవైపు మొగ్గు చూపుతారు. రెగ్యులర్ కోర్సులతో సమాన గుర్తింపు ఉన్నందున ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు కూడా విద్యార్థుల నుంచి క్రేజ్ ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది కంటే విద్యార్థులు పెరిగారు. టెన్త్, ఇంటర్ కలిపి 2021–22లో 3,915 మంది చేరగా, 2022–23(ఈ ఏడాది)లో రెండు కోర్సులు కలిపి 4,681 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. ఇంకా తత్కాల్ అవకాశం ఉన్నందున మరికొంతమంది చేరవచ్చని విద్యాశాఖాధికారులు అంచనా వేస్తున్నారు.

షెడ్యూల్ మేరకు తరగతులు

టీడీపీ ప్రభుత్వంలో విద్యాశాఖపై పెత్తనం చేసిన అప్పటి కార్పొరేట్ పెద్దలు సార్వత్రిక పరీక్షలు(ఓపెన్) విద్యను వ్యాపారమయం చేశాయి. తరగతుల నిర్వహణ సవ్యంగా ఉండేది కాదు. పరీక్షలు సైతం చూచిరాతలనే ప్రచారం ఉండేది. కానీ ప్రస్తుతం రెగ్యులర్ కోర్సులకు దీటుగా సార్వత్రిక విద్యను సైతం పటిష్టం చేసేలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంది. కేంద్రాల్లో తరగతుల నిర్వహణకు కూడా నిర్దిష్టమైన షెడ్యూల్ ప్రకటించారు. ఏపీ ఓపెన్ స్కూల్ నుంచి స్టడీ సెంటర్లుగా గుర్తింపు ఉన్న ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వ సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఏడాదిలో తప్పనిసరిగా 30 కాంటాక్ట్ తరగతులు, ఇంటర్మీడియెట్ కోర్సు వారికి అదనంగా 20 ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేలా షెడ్యూల్ తయారు చేశారు.

ప్రాక్టికల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ



సైన్సు కోర్సుల ప్రాధాన్యం దృష్ట్యా ఇంటర్మీడియెట్ బైపీసీ, ఎంపీసీ గ్రూపులు తీసుకున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. కేంద్రాల నిర్వహణ ఎలా ఉందనేది నేరుగా పరిశీలన చేస్తాం. ప్రవేశాలు పొందిన విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలి. సరిపడా హాజరు శాతం లేకుంటే పరీక్షలకు అనుమతించం.

– డాక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి, ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్

కేంద్రాల నిర్వహణపై దృష్టి



సార్వత్రిక విధానంలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేలా ప్రభుత్వం శ్రద్ధ చూపుతుంది. ఓపెన్ విద్య ఆవశ్యకతను విస్తృతంగా ప్రచారం చేయటం వల్ల ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగాయి. మచిలీపట్నం, విజయవాడ, నందిగామ, తిరువూరులో పుస్తకాలు నిల్వ చేసి, కేంద్రాలకు సకాలంలో పంపించేలా శ్రద్ధ తీసుకుంటున్నాం. తరగతుల నిర్వహణపై దృష్టి సారించాం.

– ఎన్.బాబూరావు, కో–ఆర్డినేటర్, ఉమ్మడి కృష్ణా జిల్లా

గుండెల నిండా దేశభక్తి

- క్రమశిక్షణ, ఐక్యతాభావానికి ప్రతీక ఎన్‌సీసీ
- ఉమ్మడి జిల్లాలో 77 హైస్కూళ్లు, 27 కళాశాలల్లో ఎన్‌సీసీ విభాగాలు
- కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో శిక్షణ పొందుతున్న 12,200 మంది
- 'సీ' సర్టిఫికెట్ విద్యార్థులకు నేరుగా ఇంటర్వ్యూలు



కేబీఎన్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న ఆర్మీ విభాగ ఎన్‌సీసీ క్యాడెట్లు



ఫైరింగ్‌లో పాల్గొన్న హిందూ హైస్కూల్ విద్యార్థిని

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): క్రమశిక్షణ, కార్యదక్షత, దేశభక్తి, సమయపాలన అలవడటంతో పాటు సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) కీలకపాత్ర వహిస్తుంది. దేశంలో రెండో సైన్యంగా గుర్తింపు పొందింది. త్రివిధ దళాల మాదిరిగా ఎన్‌సీసీలోనూ సైనిక, వాయు, నేవీ విభాగాలు ఉంటాయి. విపత్తులు సంభవించినపుడు సహాయం అందించేలా ఎన్‌సీసీ క్యాడెట్లను తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఎన్‌సీసీ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని బాల్యంలోనే కల్పిస్తున్నారు. ధైర్యం, తెగువ, సాహసం వంటి లక్షణాలు ఎన్‌సీసీలో చేరడం వల్ల మరింత పెరుగుతాయి. పాఠశాలలు, కళాశాలల్లో ఎన్‌సీసీ ఎంపికలు ఇటీవలే ప్రారంభమయ్యాయి.

ఉమ్మడి జిల్లాలో 12,200 మంది శిక్షణ

ఉమ్మడి జిల్లా నుంచి రెండుగా మారిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 12,200 మంది విద్యార్థులు ఎన్‌సీసీ క్యాడెట్లుగా శిక్షణ పొందుతున్నారు. సాధారణంగా హైస్కూల్, కళాశాల స్థాయిల్లో ఎన్‌సీసీ విభాగాలను నిర్వహిస్తుంటారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌వింగ్ విభాగాలుగా ఎన్‌సీసీ కొనసాగుతుంది. అందులో భాగంగా రెండు జిల్లాల్లో సుమారు 77 ఉన్నత పాఠశాలల్లో, 27 కళాశాలల్లో ఈ విభాగాలు జూనియర్ డివిజన్, సీనియర్ డివిజన్లుగా కొనసాగుతున్నాయి. ప్రధానంగా అత్యధికంగా ఆర్మీ విభాగానికి చెందిన ఎన్‌సీసీ విభాగాలు 42 హైస్కూళ్లు, 19 కళాశాలల్లో ఉన్నాయి.

ఏమి నేర్పిస్తారంటే...

ఎన్‌సీసీ విభాగాలు పాఠశాల, కళాశాల స్థాయిలో రైఫిల్ డ్రిల్, మ్యాప్‌లను గుర్తించడం, దిక్సూచి వినియోగం, కవాతు చేయడం, తుపాకుల విడిభాగాలను పేర్చడం వంటి అంశాల్లో తర్ఫీదు ఇస్తారు. రక్తదాన శిబిరాల నిర్వహణ, నేత్ర, అవయవదానాలపై అవగాహన, నిరక్షరాస్యతతో పాటు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయడం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ వంటి అంశాలపై శిక్షణ ఉంటుంది. ప్రతిభావంతులకు విద్య, ఉద్యోగాలలో ప్రభుత్వం రిజర్వేషన్ల సౌకర్యం కల్పించింది. ఇక్కడ నేర్చుకునే క్రమశిక్షణ జీవితంలో ప్రతి విషయంలోనూ ఉపయోగపడుతుంది. కేంద్ర పోలీస్ బలగాల్లో, ఆర్మీలో చేరేందుకు అదనపు రిజర్వేషన్‌ను కల్పిస్తుంది. శారీరక దారుఢ్యం మెరుగుపడటమే కాకుండా దేశానికి సేవ చేసేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుంది.

ఏ, బీ, సీ సర్టిఫికెట్లు

హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తూ ఎన్‌సీసీ క్యాడెట్లుగా చేరే వారికి 'ఎ' సర్టిఫికెట్లను అందిస్తారు. దానికి పరీక్షను సైతం నిర్వహిస్తారు. అలాగే 'బి' సర్టిఫికెట్ కోసం డిగ్రీ మొదటి సంవత్సరంలో ఎన్‌సీసీలో చేరొచ్చు. మొదటి సంవత్సరం శిక్షణ అనంతరం రెండో సంవత్సరంలో 'బి' సర్టిఫికెట్ పరీక్ష ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారికి 'బి' సర్టిఫికెట్ ఇస్తారు. మొదటి సంవత్సరంలో 31 రోజులు, రెండో సంవత్సరంలో 34 రోజులు శిక్షణలో పాల్గొనాలి. డిగ్రీ రెండో ఏడాదిలో నిర్వహించే శిబిరంలో సైతం పాల్గొనాలి. 'బి' లేకుండా 'సి' సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోలేరు. 'బి'లో కవాతు, ఆయుధ పరీక్ష, రాతపరీక్షలు ఉంటాయి. ఆయుధ పరీక్షలో 0.22 రైఫిల్ నేర్పిస్తారు. 'సి' సర్టిఫికెట్ కోసం డిగ్రీ చివరి సంవత్సరంలో ఎన్‌సీసీలో చేరొచ్చు. జాతీయ సమగ్రత శిబిరంలో పాల్గొనడానికి చక్కటి అవకాశం. అందులో పాల్గొంటే... అదనంగా 25 మార్కులు కలుపుతారు. 'సి' సర్టిఫికెట్ వస్తే.. కేంద్ర బలగాల్లో చేరేందుకు రిజర్వేషన్ ఉంటుంది. కేంద్ర పోలీస్ సంస్థలైన బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీలో సర్టిఫికెట్ పాస్ అయిన వారికి అధికారిగా గానీ లేదా కానిస్టేబుల్‌గా గానీ చేరేందుకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుంది.

ఇటీవల ఫ్లయింగ్‌లో పాల్గొన్నా



ఇటీవల గన్నవరంలో జరిగిన ఫ్లయింగ్‌లో పాల్గొన్నా. ఎన్‌సీసీ క్యాడెట్‌గా ఫైరింగ్‌లో కూడా పాల్గొన్నా. విజయవాడ కొత్తపేట హిందూహైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతూ ఎన్‌సీసీ క్యాడెట్‌గా చాలా విషయాలను తెలుసుకున్నా. మా బంధువుల్లో కనీసం విమానంను దగ్గరగా చూసిన వారు కూడా లేరు. నేను గాలిలో ఎగిరాను.

–కె.వరలక్ష్మి, హిందూహైస్కూల్

చాలా విషయాలు నేర్చుకున్నా



ఆర్మీ విభాగ ఎన్‌సీసీ క్యాడెట్‌గా శిక్షణ తీసుకుంటున్నా. దీని ద్వారా చాలా విషయాలను తెలుసుకుంటున్నా. కేవలం సర్టిఫికెట్లు, రిజర్వేషన్ల కోసమే కాకుండా క్రమశిక్షణ, దేశభక్తి విషయాల్లో అత్యుత్తమంగా మమ్మల్ని తీర్చిదిద్దుతున్నారు. అనేక అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

–జి.తేజ, కేబీఎన్ కళాశాల

క్రీడలు జీవితంలో భాగం కావాలి



వాలీబాల్ ఆట ఆడి పోటీలను ప్రారంభించిన ఎంపీ బాలశౌరి

ఎంపీ బాలశౌరి

గుడివాడటౌన్: క్రీడలు, వ్యాయామం జీవితంలో ఒక భాగం కావాలని బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలు–2022 ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారన్నారు. క్రీడాకారుల్లో ధైర్యం, నమ్మకం ఉంటుందని, క్రీడల్లో రాణించిన వారు గర్వించదగిన స్థితికి చేరుకుంటారని ప్రతి క్రీడాకారుడు గుర్తుంచుకోవాలన్నారు. పీటీ ఉష, సింధు సైతం ఈ స్థాయి నుంచి ఉన్నత స్థితికి చేరుకున్నవారేనన్నారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఏపీ సీఎం స్పోర్ట్స్ ప్రైజ్ మనీ టోర్నమెంట్స్‌ను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలు కల్పిస్తోందన్నారు. రైల్వే, డిఫెన్స్ ఇతర వ్యవస్థల్లో రిజర్వేషన్ సౌకర్యంతో పాటు వారి స్పాన్సర్‌షిప్ పొందిన క్రీడాకారులు ఎందరో ఉన్నారన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడలను ఒక చాలెంజ్‌గా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను ప్రజాప్రతినిధులు ప్రారంభించి కొద్దిసేపు ఆడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ముస్లిం మైనార్టీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, తహసీల్దార్ కె.ఆంజనేయులు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ యు.శ్రీనివాసరావు, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పాల్గొన్నారు.

రైతులు సంఘటితంగా ఉద్యమించాలి

నందిగామ: రైతులను విస్మరించి కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర పాలకులు పెద్ద పీట వేస్తున్నారని, దాని వల్లే దేశంలో వ్యవసాయం కుంటుపడుతోందని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ తెలిపారు. రైతు కూలీ ఉద్యమ నేత కొప్పుల కోటయ్య ఐదో వర్ధంతి సభ స్థానిక ఓసీ క్లబ్ ఆవరణలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి రైతులను కాదని, పారిశ్రామికరణ పేరుతో బడా వ్యాపారులకు కొమ్ము కాస్తూ పచ్చని పొలాలను కాలుష్య కాసారాలుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో తిండి గింజలు కూడా కొరవడతాయని తెలిపారు. తొలుత కోటయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

జెడ్పీ పాఠశాల తనిఖీ చేసిన ప్రవీణ్ ప్రకాష్



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ప్రవీణ్ ప్రకాష్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శనివారం కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నూతన విద్యా విధానంలో భాగంగా జరుగుతున్న ఫార్మెటివ్–2 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. గతంలో పరీక్ష విధానం ప్రస్తుత పరీక్ష విధానంపై ఉపాధ్యాయుల అభిప్రాయం తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన, జరుగుతున్న నాడు–నేడు అభివృద్ధి పనులు పరిశీలించారు. మరుగుదొడ్లు, సదుపాయాలు, నీటి సరఫరా తనిఖీ చేశారు. నాడు నేడు పనులు పారదర్శకంగా జరపాలని ఆదేశించారు. విద్యావిధానం మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయుల డైరీలు వంటి పలు అంశాలు పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల విద్యా శిక్షణ సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి సి.రేణుక, డీవైఈవో గౌరీశంకర్, పాఠశాల హెచ్‌ఎం శేషగిరిరావు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న జంటభూతాలు

- యువతలోనూ హైపర్‌టెన్షన్, మధుమేహం
- జీవనశైలి వత్తిళ్లే కారణమంటున్న వైద్యులు
- ఆహారపు అలవాట్లు కూడా మరో కారణం
- అప్రమత్తం కాకుంటే ప్రమాదమే
- చిన్నవయస్సులో గుండె, కిడ్నీ జబ్బులు
- ప్రభుత్వాస్పత్రికి క్యూ కడుతున్న బాధితులు





లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రస్తుతం ఆధునిక జీవన విధానంలో ప్రజలను జంట భూతాలు పీడిస్తున్నాయి. నిండా నాలుగు పదులు దాటకుండానే చాలామంది వీటి బారిన పడి ఇల్లు, వళ్లు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజల జీవన శైలి, ఆహార అలవాట్లే దీనికి కారణమని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

- విద్యాధరపురానికి చెందిన 30 ఏళ్ల సురేష్ ఓ ప్రయివేటు సంస్థలో పనిచేస్తుంటాడు. ఇటీవల విధి నిర్వహణలో తీవ్ర వత్తిడికి గురవుతున్నాడు. ఒకరోజు ఎక్కువ నీరసంగా ఉండటంతో వైద్య పరీక్షలు చేయించుకోగా, అధిక రక్తపోటు ఉన్నట్లు తెలిసింది. అంతేకాదు కిడ్నీల సమస్య కూడా తలెత్తింది.
- నీటిపారుదల శాఖలో పనిచేసే 26 ఏళ్ల వెంకట్‌కు ఇటీవల ఆకలి ఎక్కువగా ఉండటం, చెమటలు పట్టడంతో వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. శరీరంలో అధిక షుగర్ లెవల్స్‌తో పాటు హెచ్‌బీఏ1సీ 11కు చేరింది. అదృష్టవశాత్తు ఇంకా అవయవాలపై ప్రభావం చూపలేదు.

ఇలా వీరిద్దరే కాదు మధుమేహం, రక్తపోటులకు గురై చికిత్సకోసం ప్రభుత్వాస్పత్రికి 30 నుంచి 40 ఏళ్ల మధ్యవారు నిత్యం 10 నుంచి 15 మంది వరకూ వస్తున్నారు. వీరిలో కొందరికి అప్పటికే అవయవాలపై ప్రభావం చూపడంతో ఆయా విభాగాలకు వెళ్లి చికిత్స పొందుతున్నారు. విజయవాడలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో గుండె, కిడ్నీ సమస్యలతో చికిత్స పొందుతున్న వారిలో 80 శాతం మందికి ఈ రెండు వ్యాధులే కారణమని వైద్యులు అంటున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన వారిలో 13 శాతం మంది మధుమేహులు, 11.5 శాతం మంది బీపీతో బాధపడుతున్నట్లు తేలింది.


జంట వ్యాధులకు కారణాలివే...

- కదలిక లేని జీవన విధానం (శరీరానికి వ్యాయామం లేక పోవడం)
- ఆధునిక జీవనశైలిలో వత్తిళ్లు పెరిగిపోవడం
- ఆహారపు అలవాట్లలో మార్పులు
- కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం,
- వంశపారంపర్యం(తల్లిదండ్రులకు షుగర్, బీపీలు ఉండటం)

అదుపునకు ఏమి చేయాలి

- ప్రతిరోజూ 45 నిమిషాలు, కనీసం వారంలో ఐదు రోజుల పాటు వ్యాయామం, వాకింగ్ లాంటివి తప్పక చేయాలి.
- విధి నిర్వహణలో, జీవితంలో ఎదుర్కొనే వత్తిళ్లను అధిగమించేందుకు యోగా చేయడం మంచిది.
- ఆహారంలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి, మాంసాహారం, జంక్‌ఫుడ్స్‌ను తగ్గిస్తే మంచిది.
- పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, తాజా పళ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తినాలి.
- శరీరంలో బీపీ, చక్కెర స్థాయిలు, కొలస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునేలా తరచూ పరీక్షలు చేయించుకోవాలి.
- ప్రతి మనిషి నెలకు 500 గ్రాములకు మించి వంట నూనెలు వాడరాదు. అధికంగా నూనెలు వినియోగించడం చాలా ప్రమాదకరం.
- ఒకే నూనె కాకుండా మార్చి మార్చి వాడటం మంచిది.

జీవనశైలిలో మార్పులతోనే...



అధిక రక్తపోటుతో తలెత్తే దుష్ఫలితాలతో ప్రభుత్వాస్పత్రికి వస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నారు. ముఖ్యంగా 30 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు వారు సైతం బీపీతో పక్షవాతం వంటి వాటికి గురై చికిత్సకోసం వస్తున్నారు. అదుపులో లేని మధుమేహం , రక్తపోటుకు జీవనశైలిలో మార్పులే కారణం. ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం, విధి నిర్వాహణలో వత్తిళ్లు కూడా కారణమే. వ్యాయామం అసలు ఉండటం లేదు. ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయాలి. త్వరగా డైజేషన్ అయ్యే అహారం, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువుగా ఉండే ఫాస్ట్‌ఫుడ్‌ను తీసుకోవడం కూడా రక్తపోటుకు కారణమే.

–డాక్టర్ ఎస్.దుర్గాప్రసాద్, ఫిజీషియన్, ప్రభుత్వాస్పత్రి

మధుమేహులు పెరుగుతున్నారు



యువతలో మధుమేహులు రోజు రోజుకు పెరుగుతున్నారు. శరీరంలో షుగర్ స్థాయిలో అదుపులో లేకున్నా, యువత మందులు సరిగా వాడక పోవడంతో దాని ప్రభావం కిడ్నీలు, గుండె, కన్ను వంటి అవయవాలపై పడుతుంది. తమ వద్దకు మధుమేహంలో కిడ్నీలు డ్యామేజ్ అయిన మధ్య వయస్సు వారిని చూస్తున్నాం. మధుమేహాన్ని అశ్రద్ధ చేయడం మంచిది కాదు. ప్రతిరోజూ వ్యాయామం, శ్రామిక జీవన విధానం, సమతుల్య ఆహారంతో పాటు, క్రమం తప్పకుండా మందులు వాడటం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు ప్రీ డయాబెటీస్ స్టేజ్‌లో ఉన్న వారు ముందస్తు జాగ్రత్తలతో మేలుకోవాలి.

–డాక్టర్ కొండా వేణుగోపాలరెడ్డి, మధుమేహ నిపుణులు

జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలి



కూచిపూడిలో జయహో బీసీ మహాసభ పోస్టర్లు విడుదల చేసిన మంత్రి మేరుగ నాగార్జున

కూచిపూడి(వేమూరు): విజయవాడలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లో వేమూరు నియోజక వర్గం బీసీ వర్గ నాయకులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. గత ప్రభుత్వం బీసీ సామాజిక వర్గం ప్రజలను ఉపయోగించు కోవడం తప్ప వారికి ఉపయోగపడలేదన్నారు. ఈ నెల 7వ తేదీన విజయవాడలో నిర్వహించే జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. వేమూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కదలి రావాలన్నారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కుర్రా లక్ష్మీ నారాయణ, పిచ్చియ్య శాస్త్రి, మురాల రాంబాబు, పడమటి శ్రీనివాసరావు, శివాజీ, తాడిబోయిన అంకమ్మరావు, తాడి బోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు పాడుచేసుకోవద్దు

వీసీ ఆచార్య పి.రాజశేఖర్



ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య పి.రాజశేఖర్, వేదికపై డీఐజీ బి.రాజకుమారి తదితరులు

ఏఎన్‌యూ: ర్యాగింగ్‌తో జీవితాలు బలి చేసుకోవద్దని విద్యార్థులకు వీసీ ఆచార్య పి.రాజశేఖర్ సూచించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శనివారం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, జండర్ డిస్క్రిమినేషన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ప్రసంగిస్తూ విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో విద్యను కొనసాగించాలన్నారు. ర్యాగింగ్ రహిత వర్సిటీగా ఏఎన్‌యూ ప్రత్యేకతను సొంతం చేసుకుందన్నారు. సీనియర్, జూనియర్ అనే భేదం లేకుండా విద్యార్థులందరూ యూనివర్సిటీలో కలిసి ఉంటారన్నారు. డీజీపీ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ డీఐజీ బి.రాజకుమారి, ఏపీఎస్‌ఆర్‌టీసీ ఈడీ టి.శోభామంజరి ప్రసంగిస్తూ ర్యాగింగ్‌కు పాల్పడినా, సహకరించినా జీవితం అంధకారంగా మారుతుందనేది విద్యార్థులు గుర్తించాలన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్, సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య గంగాధరరావు, ఆచార్య పాల్‌కుమార్, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య ప్రమీలారాణి, యూనివర్సిటీ అధికారులు ప్రదర్శించారు. యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో మార్టూరు ఎడ్లకు ప్రథమస్థానం



నారాకోడూరులో జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో పాల్గొన్న ఎడ్ల జతలు

చేబ్రోలు: నారాకోడూరు గ్రామంలో అఖిల భారతస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు శనివారం రెండో రోజు ఉత్సాహంగా జరిగాయి. రెండు పళ్ల ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీల్లో బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన వెంకట కృష్ణ ఎడ్ల జతకు ప్రథమ బహుమతి సాధించింది. పది నిమిషాల్లో 2885 అడుగుల దూరంను ఎడ్లు లాగాయి. ద్వితీయ స్థానంలో ప్రకాశం జిల్లా గంగన్నపాలెంకు చెందిన ఉమ్మారెడ్డి శ్రీ వల్లికి చెందిన యుఎస్ఆర్ బుల్స్, తృతీయ స్థానంలో బాపట్ల జిల్లా గణపవరంకు చెందిన జస్వంత్ నాయుడు జీఆర్‌కే బుల్స్‌లు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. మొదటి ఏడు స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు రూ.40వేల నుంచి రూ.5వేల వరకు నగదు బహుమతి, మెమెంటోలను అందజేయనున్నారు. నాలుగు పళ్ల ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీల్లో ప్రకాశం జిల్లా మద్దిరాల ప్రాంతానికి చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్ల జత 39,009 అడుగుల బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో పల్నాడు జిల్లా పిన్నెల్లి ప్రాంతానికి చెందిన నవీన్‌కుమార్ ఎడ్ల జత, తృతీయ స్థానంలో ప్రకాశం జిల్లా మారేడుగుంట పాలెంనకు చెందిన శ్రీనివాసరావు ఎడ్ల జత గెలుపొందాయి. పోటీల్లో సూరపనేని రాధాకృష్ణ, గుడా శ్రీనివాసరావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. నారాకోడూరుకు చెందిన ఒంగోలు జాతి పశుపోషకుల ప్రోత్సాహక కమిటీ సభ్యులు పెద్ది శివయ్య, జంపని సూర్యనారాయణ, చావలి ఏడుకొండలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పతకం ఖరీదు !

కర్రసాములో యోధుడు ఖరీదు సాంబయ్య

- ప్రాచీన యుద్ధకళకు ప్రాణం పోస్తూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణింపు
- ఏడాదిన్నరలోనే 39 పతకాలు సాధించిన వైనం



పెదకాకాని: మన భారతీయ సంస్కృతిలోని ప్రాచీన కళల్లో కర్రసాము ఒకటి. కర్రసామే శ్వాస ధ్యాసగా జీవిస్తూ పతకాల పంట పండిస్తున్నాడు ఖరీదు సాంబయ్య(చంటి). జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే కర్రసాము పోటీల్లో పాల్గొని అదరకొడుతున్నాడు. దేశవాళీ క్రీడ అయిన కర్రసాములో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం ఉండాలని ఆకాంక్షిస్తున్నాడు. ప్రాచీన యుద్ధకళ అంతరించిపోకుండా రక్షించుకుంటూ పది మందికీ నేర్పించాలని తపన పడుతున్నాడు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన ఖరీదు సాంబయ్య వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి నాగేంద్రమ్మ. బీఎస్సీ కంప్యూటర్స్ చదువుకున్న సాంబయ్య పలు ప్రైవేటు కళాశాలల్లో జూనియర్ లెక్చరర్‌గా పనిచేశారు. కర్రసాముపై ఉన్న మమకారంతో ఉపాధ్యాయవృత్తికి స్వస్తి చెప్పి ఉదయం గోరంట్ల శివార్లలో చెట్ల కింద, సాయంత్రం వెనిగండ్ల పంచాయతీ కార్యాలయం వద్ద పిల్లలకు కర్రసాము శిక్షణ ఇస్తున్నారు. భార్య రాధిక, 11 ఏళ్ల గీతామాధురి, 10 ఏళ్ల కావ్యశ్రీ సంతానం. ఏడాదిన్నర కాలంలోనే దేశ విదేశాలలో జరిగిన కర్రసాము పోటీల్లో పాల్గొని 32 గోల్డ్‌మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 3 కాంస్య పతకాలు సాధించాడు.

ఏడాదిన్నర కాలంలో సాధించిన కొన్ని విజయాలు..

- 2021 మార్చి 21 నెల్లూరు జిల్లాలో 6వ స్టేట్‌లెవల్ కర్రసాము పోటీలలో బ్రాంజ్‌మెడల్, సర్టిఫికెట్
- 2021 ఆగస్టు 10 కర్నూలు జిల్లాలో జరిగిన కిక్ బాక్సింగ్‌లో భాగమైన మొదటి ఆంధ్రప్రదేశ్ కర్రసాము పోటీలలో బ్రాంజ్‌మెడల్, సర్టిఫికెట్. నేషనల్ లెవల్‌లో జరిగే గోవా పోటీలకు అర్హత
- 2021 సెప్టెంబరు 5 నెల్లూరు జిల్లా సిలంబం స్టిక్ ఫెన్సింగ్ అసోసియేషన్ వారు –మేజర్ ధ్యాన్‌చంద్ సర్టిఫికెట్, యూనివర్సల్ ఎచీవర్స్ బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్, ట్రోఫీ
- 2021 సెప్టెంబరు 26 మద్రాస్ సిలంబం ఆఫ్ ఇండియా అసోసియేషన్ వారు వరల్డ్ రిఫరీగా సెలక్ట్ చేసి సర్టిఫికెట్, షీల్డ్‌తో సన్మానం
- 2021 నవంబరు 14 కృష్ణా జిల్లాలో జరిగిన మొదటి స్టేట్ ట్రెడిషనల్ లాఠీ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన కర్రసాము పోటీల్లో గోల్డ్‌మెడల్. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరిగే నేషనల్ ట్రెడిషనల్ లాఠీ స్పోర్ట్స్ పోటీలకు అర్హత
- 2021 డిసెంబరు 25 మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరిగిన 2వ నేషనల్ ట్రెడిషనల్ లాఠీ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ 2021 పోటీలలో గోల్డ్ మెడల్ మెడల్.
- 2022 ఫిబ్రవరి 13 ఎక్సలెంట్ వరల్డ్ రికార్డ్స్ వారు ఉత్తరాఖాండలోని హరిద్వార్‌లో ద్రోణాచార్యుడి అవార్డు
- 2022 మార్చి 27 వైఎంకే 2022 మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఫస్ట్ నేషనల్ ఓపెన్ కుంగ్‌ఫూ కరాటే చాంపియన్‌షిప్, కర్రసాము పోటీలలో గోల్డ్‌మెడల్
- 2022 మే 8 కాకినాడలో జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీలలో కర్ర, రెండు కర్రలు, ఫైటింగ్ విభాగాలలో మూడు గోల్డ్‌మెడల్స్
- 2022 మే 14 రాజస్థాన్ జైపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా కర్రసాము చాంపియన్‌షిప్ 2022 నేషనల్ లెవల్ పోటీలలో ఒక కర్ర, రెండు కర్రలు, ఫైటింగ్ విభాగాలలో మూడు గోల్డ్‌మెడల్స్. నేపాల్‌లోని ఖాట్మండ్‌లో జరిగే ఇంటర్‌నేషనల్ పోటీలకు ఎంపిక
- 2022 మే 28న ఖాట్మండ్‌లో జరిగిన ఇండో–నేపాల్ ఇంటర్ నేషనల్ గేమ్స్ వారు నిర్వహించిన కర్రసాము పోటీలలో ఒక కర్ర, రెండు కర్రలు, ఫైటింగ్ విభాగాలలో మూడు గోల్డ్‌మెడల్స్.
- 2022 జూన్ 26 రాజమండ్రిలో నిర్వహించిన ఫస్ట్ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ వారు నిర్వహించిన కర్రసాము ఆన్‌లైన్ పోటీలలో ఒక కర్ర, రెండు కర్రలు, ఫైటింగ్ విభాగాలలో మూడు గోల్డ్‌మెడల్స్.
- 2022 జులై 27 నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌లో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సౌత్ ఏషియన్ లాఠీ చాంపియన్ షిప్ కర్రసాము పోటీలలో ఒక కర్ర, రెండు కర్రలు, ఫైటింగ్ విభాగాలలో ఒక గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్
- 2022 సెప్టెంబర్ 2 ఉత్తరప్రదేశ్ నోయిడాలో జరిగిన నేషనల్ లెవల్ కర్రసాము పోటీలలో ఒక గోల్డ్, ఒక బ్రాంజ్ మెడల్.
- 2022 నవంబరు 13 తెలంగాణ యూసఫ్‌గూడలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ 2022 పోటీలకు 14 మంది శిష్యులతో పాల్గొనగా ఒక కర్ర, రెండు కర్రలు, సురులు, చైన్‌పంత్, జింక కొమ్ములు, ఫైటింగ్ విభాగాలలో 32 మెడల్స్ వచ్చాయి. వాటిలో గోల్డ్‌మెడల్స్ 18, సిల్వర్ మెడల్స్ 9, బ్రాంజ్ మెడల్స్ 5 రావడం తనకు ఓవరాల్ చాంపియన్‌షిప్ కప్ అందజేసి సన్మానించడం మరపురాని గొప్ప అనుభూతిగా ఆయన ఆనందాన్ని తెలియజేశారు.



వెనిగండ్లలో కర్రసాము శిక్షణ ఇస్తున్న ఖరీదు సాంబయ్య

పతకాల పంట...

కర్రసాముగా పిలుచుకునే ఈ క్రీడను తమిళనాడులో సిలంబం, కేరళలో కలరిపట్టు, మధ్యప్రదేశ్‌లో ట్రెడిషనల్ లాఠీ వంటి పేర్లతో పిలుస్తున్నారు. కర్రసాముపై ఉన్న ఆసక్తితో తాను నేర్చుకొని పతకాలు సాధించడంతో పాటు మరికొందరికి కర్రసాములో శిక్షణ ఇస్తూ పతకాలు పంట పండిస్తున్నాడు. సాంబయ్య మాస్టార్ 2022 నవంబరు 13న తెలంగాణలోని యూసఫ్‌గూడలో జరిగిన కర్రసాము పోటీలకు 14 మంది శిష్యులతో వెళ్లాడు. ఒక కర్ర, రెండు కర్రలు, సురులు, చైన్‌పంత్, జింక కొమ్ములు, ఫైటింగ్ విభాగాలలో మొత్తం 32 మెడల్స్ సాధించారు. వాటిలో 18 గోల్డ్‌మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్, 5 కాంస్యాలు గెలుపొందారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ కప్పు అందుకోవడంతో పాటు రిఫరీగా, న్యాయ నిర్ణేతగా సర్టిఫికెట్లు అందుకున్నారు.



ఖరీదు సాంబయ్య సాధించిన మెమెంటోలు, సర్టిఫికెట్‌లు, షీల్డ్స్, ఓవరాల్ చాంపియన్‌షిప్ కప్పు

దాతల సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి...

కర్రసాములో ఇప్పటివరకు నేను సాధించిన విజయాల్లో దాతల సహాయ సహకారాలు ఎన్నటికీ మరవలేను. ప్రస్తుతం గోరంట్లలో చెట్ల కింద, వెనిగండ్లలో తిరుమలరెడ్డి స్థలంలో కర్రసాము శిక్షణ ఇస్తున్నాను. మొదట్లో పిల్లలకు ఉచితంగానే నేర్పించా. అద్దె ఇల్లు కుటుంబ పోషణ భారంగా మారింది. దాతల సహకారంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే బ్యాచ్‌ల వారీగా బాల బాలికలకు, యువతీ యువకులకు ఉచితంగా కర్రసాము మెలకువలు నేర్పించి తీర్చిదిద్దుతా. కర్రసాములో మన రాష్ట్రానికి ప్రత్యేక స్థానం ఉండేలా కృషి చేస్తా. ఇటీవల జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డిని కలవగా శాప్ ద్వారా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పారు.

– ఖరీదు సాంబయ్య(చంటి), కర్రసాము శిక్షకుడు, గుంటూరు

క్లుప్తంగా

భార్యను నరికి చంపిన భర్త



రక్తపు మడుగులో మృతురాలు రమాదేవి

నిజాంపట్నం: భార్యపై దాడి చేసిన భర్త అతి కిరాతకంగా నరికి చంపిన సంఘటన ఆముదాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన నర్రా నాగరాజు ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. నాగరాజుకు, భార్య రమాదేవికి మధ్య నాలుగు రోజుల క్రితం ఇంట్లో ఘర్షణ జరగడంతో రమాదేవి(25) అదేగ్రామంలోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నాగరాజు శనివారం సాయంత్రం సమయంలో పుట్టింట్లో ఉన్న రమాదేవి దగ్గరకు వెళ్లి మెడనరికి పరారయ్యాడు. దీంతో రమాదేవి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. వీరికి ఒకకుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. రమాదేవి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి రేపల్లె రూరల్ సీఐ శివశంకర్, నిజాంపట్నం ఎస్‌ఐ రోశయ్యలు చేరుకుని వివరాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కౌన్సిల్ సమావేశం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో శనివారం స్థానిక గుంటూరు వైద్య కళాశాల ఆవరణంలోని సంఘ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. చాంద్‌బాషా మాట్లాడుతూ డిసెంబర్ 18న గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.ఆస్కార్‌రావు, ఎస్.రామ్‌కుమార్ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అన్ని కేడర్‌లకు చెందిన ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులంతా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీఎస్ శివారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్.పద్మావతి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీసామ్రాజ్యం, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కేశవరెడ్డి, సీహెచ్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ప్రమాణ స్వీకారం వీడియో చూస్తూ ఆపరేషన్

- ఫిట్స్‌తో ఎనిమిదేళ్లుగా బాధపడుతున్న రోగి
- అవేక్ ఆపరేషన్ చేయాల్సి రావడంతో తన కిష్టమైన ముఖ్యమంత్రి జగన్ వీడియో చూస్తూ చేయించుకున్న వైనం
- డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో ఉచితంగా ఆపరేషన్



సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ల్యాప్‌టాప్‌లో చూస్తూ ఆపరేషన్ చేయించుకున్న పెద్ద ఆంజనేయులు



ఆపరేషన్ చేయించుకున్న పెద్ద ఆంజనేయులుతో వైద్యులు భవనం హనుమశ్రీనివాసరెడ్డి, త్రినాథ్

గుంటూరుమెడికల్: ఎనిమిదేళ్లుగా ఫిట్స్‌తో బాధపడుతున్నాడు. గతంలో నెలకు రెండుసార్లు, వారానికి ఒకసారి మాత్రమే ఫిట్స్ వచ్చేవి. ఈ మధ్యకాలంలో రోజులోనే రెండు, మూడుసార్లు ఫిట్స్ వస్తున్నాయి. అయితే ఆపరేషన్ అంటే భయపడిపోయిన రోగికి తనతో మాట్లాడుతూ మెలకువగా ఉండి కూడా ఆపరేషన్ చేయించుకోవచ్చని అవేక్ సర్జరీలలో బాహుబలి సర్జన్‌గా గుర్తింపు తెచ్చుకున్న న్యూరోసర్జన్ భరోసా ఇచ్చారు. వెంటనే రోగి తనకు ఎంతో ఇష్టమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని చూపిస్తూ తనకు ఆపరేషన్ చేయాలని కోరాడు. రోగి మెలకువగా ఉండగానే రోగికి ఇష్టమైన సీఎం ప్రమాణస్వీకార వీడియోలను ల్యాప్‌టాప్‌లో చూపిస్తూ బాహుబలి సర్జన్ ఆపరేషన్ చేశారు. శనివారం గుంటూరు అరండల్‌పేటలోని శ్రీసాయి హాస్పటల్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమశ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

రూ.4లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా..

ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం ఇసుకత్రిపురవరం గ్రామానికి చెందిన 43 ఏళ్ల గోపనబోయిన పెద్ద ఆంజనేయులు రోజువారి కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సుమారు ఎనిమిది సంవత్సరాలుగా ఇతను ఫిట్స్ బాధపడుతున్నాడు. గతంలో నెలలో రెండు సార్లు లేదా వారంలో ఒకసారి మాత్రమే ఫిట్స్ వచ్చేవి. ఈ మధ్యకాలంలో రోజుకు మూడుసార్లు ఫిట్స్ వస్తూ బాగా ఇబ్బంది పడిపోతున్నాడు. ఫిట్స్‌తో పాటుగా బ్రెయిన్‌లో సుమారు ఏడు సెంటిమీటర్ల పరిమాణంలో ట్యూమర్ ఏర్పడింది. ట్యూమర్ వల్ల కాలు చేయి పటుత్వం కోల్పోయి వస్తువులేమీ చేతితో పట్టుకునే అవకాశం లేకుండా పోయింది. పలు ఆస్పత్రుల్లో మందులు వాడినా సమస్య తగ్గలేదు. గత నెలలో గుంటూరులోని తమ ఆస్పత్రికి రోగి వచ్చాడని డాక్టర్ భవనం హనుమశ్రీనివాసరెడ్డి చెప్పారు. అతడికి ఎమ్మారై స్కానింగ్, బ్రెయిన్ త్రీడీ మ్యాప్ టెక్నాలజీ చేసి బ్రెయిన్‌లో అతిసున్నిత భాగమైన ఫ్రాంటల్ ప్రీమోటార్ ఏరియా నుంచి మిడిల్ ఫ్రాంటల్ గైరస్ వరకు సుమారు ఏడు సెంటిమీటర్ల పరిమాణంలో ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. అతి సున్నితమైన భాగాల్లో ట్యూమర్ ఉండటం వల్ల మెలకువగా ఉండి(అవేక్ సర్జరీ) ఆపరేషన్ చేయించుకుంటే బాగా ఉపయోగముంటుందని రోగికి కౌన్సెలింగ్ చేశామని తెలిపారు. రోగి అవేక్ సర్జరీకి అంగీకరించటంతో అత్యాధునికమైన న్యూరో నావిగేషన్ బ్రెయిన్ త్రీడీ మ్యాపింగ్ అడ్వాన్స్‌డ్ మైక్రోస్కోప్ ఉపయోగించి నవంబర్ 25న ఆపరేషన్ చేశామన్నారు. ఆపరేషన్ చేసేందుకు రెండు గంటల సమయం పట్టిందని, ఆపరేషన్ చేస్తున్న సమయంలో రోగి కోరిక మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిల ప్రమాణ స్వీకార కార్యక్రమాలను చూపించి రోగితో మాట్లాడుతూ విజయవంతంగా ఆపరేషన్ చేశామని చెప్పారు. సుమారు రూ.4లక్షల ఖరీదు చేసే ఆపరేషన్‌ను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేశామన్నారు. ఆపరేషన్ ప్రక్రియలో తనతోపాటుగా న్యూరో ఎనస్థటిస్ట్ డాక్టర్ త్రినాథ్, పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ ఆకాష్, వైద్య సిబ్బంది రెడ్డి, నరేందర్ పాల్గొన్నట్లు వెల్లడించారు. సకాలంలో ఆపరేషన్ చేయని పక్షంలో రోగికి బ్రెయిన్‌లో ట్యూమర్ పెరిగిపోయి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడేదని తెలిపారు. అవేక్ సర్జరీ విజయవంతంగా చేసి రోగి ప్రాణాలు కాపాడిన వైద్యబృందాన్ని శ్రీసాయి హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వసంత కృష్ణప్రసాద్ అభినందించారు. తన ప్రాణాలు కాపాడిన వైద్యులకు పెద్ద ఆంజనేయులు, అతడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం లేకపోతే ఆపరేషన్ చేయించుకునే స్థోమత తమకు లేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరించాలి

వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, వేదికపై ఎమెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్

పట్నంబజారు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ చెప్పారు. ఈమేరకు బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో శనివారం వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్‌లు, అనుబంధ విభాగాల నేతలతో సమావేశం జరిగింది. సభకు పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుని చేపట్టనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం సమయంలో లాడ్జిసెంటర్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం, అదేవిధంగా మధ్యాహ్నం మూడు గంటలకు ఏసీ కళాశాలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగే సభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ భావజాలం అందింపుచ్చుకుని రాష్ట్రంలో విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, దేశ ప్రగతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలను విద్యార్థులు, యువతకు చాటిచెప్పేలా ఏసీ కళాశాలలో జరిగే సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ఆదర్శంగా తీసుకునే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించిన ఆదర్శప్రాయుడు అంబేడ్కర్ అని కీర్తించారు. తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమానంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలని రాజ్యాంగం ద్వారా పాలకులకు నిర్దేశించిన మహనీయుడు అంబేడ్కర్ అని అన్నారు. ఆయన జీవిత చరిత్ర ఎంతో మందికి ప్రేరణ కలిగించిందని, అటువంటి వ్యక్తి వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసే దిశగా వైఎస్సార్ సీపీ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నేతల నుంచి కార్యక్రమాన్ని ఏ విధంగా చేపట్టాలని సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కృష్ణబలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని, పార్టీ మహిళా విభాగం నేత షేక్ నూరిఫాతిమా, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ నేతలు జిల్లా, నగర కమిటీ నేతలు, కార్పొరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు చేదోడుగా నిలుద్దాం

మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున



విభిన్న ప్రతిభా వంతులకు మంజూరైన మూడు చక్రాల బళ్లను ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున

భట్టిప్రోలు: అంగవైకల్యంను శాపంగా ఎంచకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి చేదోడుగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం భట్టిప్రోలు మండల పరిషత్, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పట్ల మానవీయంగా స్పందించాలని పెద్ద మనస్సు చేసుకుని వారిని అక్కున చేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా మీకు మేమున్నాం అన్న భరోసాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఘనత ఏపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్‌కు స్వాగతం పలికారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకుని కేక్‌ను కూడా కట్ చేశారు. విభిన్న ప్రతిభావంతులైన 22 మందికి మంజూరైన విభిన్న తరహా మూడు చక్రాల బళ్లను మంత్రి నాగార్జున ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు. విభిన్న ప్రతిభావంతుల బాపట్ల జిల్లా నాయకుడు చల్లా రామయ్య, ఎంఈఓ పులి లాజర్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

శరవేగంగా రైల్వే డబ్లింగ్ పనులు

డీఆర్ఎం రామకృష్ణ



శావల్యాపురం రైల్వే స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్ఎం రామకృష్ణ

శావల్యాపురం: గుంటూరు నుంచి నంద్యాల వరకు 260 కిలోమీటర్ల ఉండగా 100 కిలోమీటర్ల మేర రైల్వే డబ్లింగ్ పనులు పూర్తయినట్లు గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్(డీఆర్ఎం) మంగళగిరి రామకృష్ణ అన్నారు. శనివారం సాధారణ తనిఖీల్లో భాగంగా పిడుగురాళ్ళ, నకరికల్లు, రొంపిచర్ల, శావల్యాపురం రైల్వే స్టేషన్లను డీఆర్ఎం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు నుంచి నంద్యాల వరకు నూరు శాతం డబ్లింగ్ పూర్తయితే, ఆయా రైల్వేస్టేషన్లలో టిక్కెట్ల ప్రామాణికంగా రోజుకు కనీసం 50 మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తే రైల్వే సర్వీసులు నిలుపుదలపై దృష్టి సారిస్తామన్నారు. సాతులూరు, చీకటీఈగలపాలెం, గుండ్లకమ్మ వరకు జరుగుతున్న రైల్వే డబ్లింగ్ పనులను పరిశీలించేందుకు వచ్చేవారంలో రైల్వే భద్రత అధికారి సందర్శించనున్నట్లు చెప్పారు. డబ్లింగ్ పనుల్లో మునమాక, సంతమాగులూరు, శావల్యాపురం రైల్వేస్టేషన్ల పరిధిలో ఫిబ్రవరిలో పూర్తి అవుతాయన్నారు. నడికూడి– శ్రీకాళహస్తి రైల్వే మార్గానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా పూర్తిగా చెల్లించపోవడం వలన పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. ప్రస్తుతం పిడుగురాళ్ల – శావల్యాపురం వరకు భూసేకరణ మినహా, మిగిలిన అన్నీ పనులకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వినియోగించామన్నారు. ప్రస్తుతానికి పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం వరకు గూడ్స్ రైళ్లు రాకపోకలు జరుగుతున్నాయని, విద్యుదీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పూర్తయిన తదుపరి ప్యాసింజరు రైళ్లు నడుపుతామన్నారు.

క్లుప్తంగా

నేడు వీఎంసీ ఎంప్లాయీస్ కో–ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

పటమట(విజయవాడతూర్పు): ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సంఘం పాలక వర్గ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. హనుమాన్‌పేటలోని జంధ్యాల దక్షిణామూర్తి నగరపాలక సంస్థ పాఠశాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయి. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 11 మంది డైరెక్టర్లకు జరుగుతున్న ఈ ఎన్నికకు నవంబర్ 18వ తేదీన ఎన్నికల అధికారి, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఎంజే ఏసుదాసు నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 25వతేదీన 38 మంది నామినేషన్లు వేస్తే అందులో 37 మందిని అభ్యర్థులుగా ప్రకటించి, ఆయన గుర్తులు కేటాయించారు. 1,536 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బరిలో మూడు ప్యానళ్ల నుంచి 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధానంగా ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌కు, ఈశ్వర్ ప్యానల్‌కు మధ్య పోటీ జరగనుందని వీఎంసీ వర్గాల సమాచారం.

పవిత్ర గ్రంథం భగవద్గీత

దుర్గగుడి ఈఓ భ్రమరాంబ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఏ సందేహానికి తావులేకుండా మానవజాతికి దివ్య మార్గాన్ని చూపిన పవిత్రగ్రంథం భగవద్గీత అని దుర్గగుడి ఈఓ డి. భ్రమరాంబ అన్నారు. మహాత్మాగాంధీరోడ్డులోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం గీతాజయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భ్రమరాంబ మాట్లాడుతూ భగవద్గీత పుట్టిన రోజున మార్గశిర శుద్ధ ఏకాదశినాడు గీతాజయంతి జరుపుకుంటామన్నారు. గీ అనే అక్షరం త్యాగాన్ని, త అనే అక్షరం తత్వాన్ని బోధిస్తుందన్నారు. ఈ ఆత్మను ఆయుధం లేవీ కూడా ఛేదింపజాలవన్నారు. అగ్ని దహింపజాలదన్నారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలను ప్రతి అధ్యాయంలోనూ ఆధ్యాత్మిక చింతన, తత్వబోధన, పఠనాశక్తి, త్యాగ నిరతి, మానవజాతికి దివ్య మార్గాన్ని బోధించే భగవానుని చేత నిర్దేశింపబడిన అమూల్యమైన గ్రంథంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.కల్పన, తెలుగు విభాగాధిపతి ఎ.నాగజ్యోతి, డైరెక్టర్ టి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

యువతకు స్వయం ఉపాధిలో శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో ఈ నెల ఐదో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఏ.పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీ కేర్ అసిస్టెంట్, అసిస్టెంట్ జ్యూట్ క్రాఫ్ట్ ప్రొడక్ట్ మేకర్, అసిస్టెంట్ ప్లంబింగ్ శానిటరీ వర్క్, అసిస్టెంట్ హ్యాండ్ ఎంబ్రాయిడరీ, హెల్పర్, వైర్ మెన్, టైలరింగ్ అండ్ కటింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఎయిర్ కండీషనర్ అండ్ రిఫ్రిజిరేటర్ రిపేర్, హోమ్ క్రాఫ్ట్, జ్యూస్ అండ్ జామ్ మేకింగ్, టెక్స్‌టైల్ ప్రింటింగ్, మెషిన్ ఎంబ్రాయిడరీల్లో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు విజయవాడ మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లోని తమ సంస్థ కార్యాలయంలో నేరుగా కాని 0866–2470420 నంబరులో కాని సంప్రదించాలని కోరారు.

మహాసభకు జాతీయ బీసీ సంఘం మద్దతు

కృష్ణలంక(విజయవాడతూర్పు): బీసీలంటే వెనుకబడిన వర్గాల కాదని, సమాజానికి వెన్నెముక వర్గాలని నమ్మి వారిక అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత బలోపేతం చేసే దిశగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన సందర్భంగా మరోసారి వాటి గురించి మరింత వివరంగా చర్చించుకునేందుకు ఈ నెల 7వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే వైఎస్సార్ జయహో బీసీ మహాసభకు జాతీయ బీసీ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. రాష్ట్రంలోని బీసీలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

నేడు ఘంటసాల శత జయంతి వేడుకలు

విజయవాడ కల్చరల్: రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో సినీ సంగీత దర్శకుడు, గాయకులు ఘంటసాల శతజయంతి వేడుకలను ఆదివారం నిర్వహించనున్నట్లు సృజనాత్మక సమితి సీఈఓ ఆర్ మల్లికార్జునరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే ప్రాంగంణలో ఉన్న ఘంటసాల విగ్రహానికి పుష్పాంజలి, సాయంత్రం కళావేదిక మీద శత వసంతాల ఘంటసాల పేరుతో స్వరార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మశ్రీ ఘంటసాల చైతన్యవేదిక ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని ఘంటసాల విగ్రహం వద్ద శతాబ్ది గాయకుడు ఘంటసాల పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ బాధ్యుడు బొబ్బిలి లీలా కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మంత్రి జోగిరమేష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొంటారని పేర్కొన్నారు.

టీడీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి



సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్

గుణదల(విజయవాడతూర్పు): నిత్యం ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న టీడీపీ నాయకులు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలన చూసి బుద్ధి తెచ్చుకోవాలని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 4వ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతలకు ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప మరో పని లేకుండా పోయిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నా తెలుగు తమ్ముళ్లకు కానరావడం లేదన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నా ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు మానడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని చూసి టీడీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై పోరాడేందుకు పాటుపడాలని కోరారు. ప్రతి పక్షాలు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, చిల్లర రాజకీయాలకు తెరతీసినా తమ పార్టీకి నష్టమేమీ లేదని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మొదలైందన్నారు. 4వ డివిజన్ పరిధిలోని దీప్తి భవన్ రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.9 లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే నాల్గవ డివజన్ పరిధిలోని అంతర్గత రోడ్లు అభివృద్ధి పూర్తయిందన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయంగా ఉంటూ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 4వ డివిజన్ ఇన్‌చార్జి గల్లా పద్మావతి, కాలనీ వాసులు వెంకటేశ్వరరావు, పాలడుగు శంకర్రావు, కృష్ణారెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

బీసీలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడతూర్పు): బీసీలకు పార్టీలో ప్రాధాన్యం కల్పిస్తూ పదవులనిచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని ఆయన కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో బీసీ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోన్ క్యాస్ట్ అని అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాలలో సైతం బీసీలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. బీసీలు సైతం ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న బీసీ మహా సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భట్రాజు కార్పొరేషన్ చైర్మన్ కూరపాటి గీతాంజలి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ, నాయకులు చలపాటి వెంకటేశ్వరరావు, దుర్గారావు, సుజాత, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, వాటి పరిధిలోని సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు శనివారం గవర్నర్‌పేటలోని ఐవీ ప్యాలెస్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్య శాఖలో అమలులో ఉన్న యాప్‌ల నిర్వాహణ, ముఖ ఆధారిత హాజరు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహణ, సాంక్రమిక, అసాంక్రమిక వ్యాధుల నియంత్రణ, క్షయ, లెప్రసీ వ్యాధులు, రీప్రొడక్టివ్ చైల్డ్ హెల్త్ వెబ్ పోర్టల్ నిర్వాహణ, ఎన్‌వీబీడీసీపీ కార్యక్రమం అమలు వంటి అంశాలపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్, లెప్రసీ కార్యక్రమం అధికారి డాక్టర్ జె ఉషారాణి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరసింహనాయక్, ఆర్‌బీఎస్‌కే సమన్వయ అధికారి డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి మోతీబాబు పాల్గొన్నారు.

బీసీ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా జంపాని



ఆర్.కృష్ణయ్య నుంచి నియమాక పత్రాన్ని అందుకుంటున్న సాయికుమార్

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం విజయవాడ అర్బన్ కమిటీ యువజన విభాగం నగర అధ్యక్షుడిగా తూర్పు నియోజకవర్గం ఏడో డివిజన్‌కు చెందిన జంపాని సాయికుమార్ నియమితులయ్యారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్‌ను నుంచి శనివారం విజయవాడ నగరంలోని హోటల్‌లో సాయికుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. 7న జరిగే బీసీ మహాసభను జయప్రదం చేస్తాం ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బీసీ కులాలకు అండగా ఉంటూ గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం విజయవాడ అర్బన్ కమిటీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన జంపాని సాయి కుమార్ పేర్కొన్నారు. ఈ నెల ఏడో తేదీ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న బీసీ మహా సభలో బీసీ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అర్హులను ఓటర్లుగా చేర్పించాలి



కొత్త ఓటరుకు ఓటు నమోదు పత్రాన్ని అందిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): బూత్‌లెవల్ అధికారి తప్పనిసరిగా 50 మందిని 18–19 ఏళ్ల వయస్సు వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని వీఎంసీ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం నగరంలోని గవర్నర్‌పేట సీవీఆర్ స్కూల్లో ఓటరు నమోదు సమ్మేళనం జరిగిది. ఈ సందర్భంగా ఆయన బూత్‌లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి పోలింగ్ స్టేషన్ నంబర్ తప్పని సరిగా చూపించాలని, ప్రతి బీఎల్‌ఓ పోలింగ్ కేంద్రంలోని ఓటర్ల రేషియోని తప్పినసరిగా తెలుసుకోవాలన్నారు. లొకేషన్ మ్యాప్ వారితోపాటు ఉండాలని జనవరి ఒకటి 2023 తేదీ నాటికి 18 ఏళ్లు నిండేవారికి కొత్త ఓటర్లుగా నమోదే చేయాలని పేర్కొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలో మనస్వినికి గోల్డ్ మెడల్



మనస్వినికి గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): గణపతి సచ్చిదానంద ఆశ్రమం వారు నిర్వహించిన జాతీయ స్థాయి భగవద్గీత పోటీల్లో తమ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న బొండలపాటి మనస్విని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించిందని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి చెప్పారు. నవంబర్‌లో జరిగిన భగవద్గీత కంఠస్థ తుది పోటీల్లో 18 అధ్యాయాల్లోని 700 శ్లోకాలకు సంబంధించి ఏ శ్లోకాన్ని అడిగినా చెప్పడంలో మనస్విని ప్రతిభ చూపిందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన విద్యార్థుల్లో మనస్విని మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ పోటిల్లో ప్రతిభ చూపిన వారికి శనివారం మైసూర్‌లో జరిగిన కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి నుంచి బొండలపాటి మనస్విని గోల్డ్ మెడల్‌తో పాటుగా ప్రశంసాపత్రాన్ని అందుకుందని తెలిపారు.

చట్టాలను సక్రమంగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సేఫ్ సభ్యులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): మహిళలు, బాలికలపై హింస నిర్మూలనకు చేసిన చట్టాలను సక్రమంగా అమలు చేసేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు నవంబర్ 25 నుంచి ఈ నెల 10వ తేదీ వరకు మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింసను నిర్మూలించాలని, వివిధ కళాశాలల్లో, విద్యాలయాల్లో కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు. ఈ పక్షం రోజుల్లో ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టామన్నారు. సామాజిక కార్యకర్త పి.ఎ.దేవి, సేఫ్ కార్యదర్శి జి.వాణి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ ఏ నీరజ, ఎం.శేషారత్నం, రత్నలక్ష్మీ, వసుంధర, ఉషా, రత్నకుమారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా నలంద ఫ్యాషన్ ఐకాన్ పోటీలు



పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నలంద విద్యా నికేతన్ కోకరిక్యులర్ యాక్టివిటీస్‌లో భాగంగా శనివారం ఫ్యాషన్ ఐకాన్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగాయి. ఈ పోటీల్లో 9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. దీక్ష, మైత్రి, సహన, తేజస్ విభాగాల విద్యార్థులు చేసిన రెట్రో థీమ్, బాలీవుడ్, టాలీవుడ్ నటీనటుల పాత్రలు, సంప్రదాయ, ఆధునిక దుస్తులతో విద్యార్థుల ప్రదర్శించిన హావభావాలు చూపరులను ఆకట్టుకున్నాయి. న్యాయ నిర్ణేతలుగా ఫ్యాషన్ డిజైనర్ సాహిల్, నేషనల్ లెవల్ ఫ్యాషన్ షో ఆర్గనైజర్ స్మిత వ్యవహరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్‌ను పెంపొందించేందుకు, స్టేజ్ ఫియర్ లేకుండా ప్రతిభను ప్రదర్శించేందుకు, సృజనాత్మకతను పెంపొందించేందుకు సీసీఏ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. మిస్ అండ్ మిస్టర్ నలంద, వివిధ కేటగిరిలకు చెందిన వివి ద్యార్థులకు బహుమతులు అందజేశారు. మిస్ నలందగా సీహెచ్ మోహన మనస్విని(9వ తరగతి) వై మంజూష(10వ తరగతి) నిలిచారు. మిస్టర్ నలందగా పి లాభేష్ జైన్, బి.తీర్థక్ ఎంపికయ్యారు.

మర్యాదపూర్వక కలయిక



ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఆ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన పీఎస్ ప్రద్యుమ్నను ఆ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ పాపారావు, ఉపాధ్యక్షులు జి యల్లయ్య, భగవతి అప్పారావు, చిట్టిపోతుల లక్ష్మీనరసులు, ఇతర కార్యవర్గసభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి మరోమారు కలవాలని సూచించినట్లు వారు తెలిపారు.

అధ్యాపకులు అప్‌డేట్ కావాలి



ఒప్పంద పత్రాల మార్పిడి చేసుకుంటున్న ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నిత్యం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించేందుకు అధ్యాపకులు కూడా అప్‌డేట్ అవుతుండాలని సాధ్యశో టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు ప్రకాష్ కాజా చెప్పారు. విద్యార్థులకు పాఠ్య ప్రణాళికలు రూపొందిచడం, విద్యార్థులతో పరిశోధనలు చేయించడం, నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులతో పాటుగా అధ్యాపకులకు బోధించేందుకు తమ సంస్థ సిద్ధార్థ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాల డీన్ రాజేష్ సీ జంపాల, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ ఎం .రమేష్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టీఎస్.రవికిరణ్ ఆ సంస్థతో చేసుకున్న ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకున్నారు. అనంతరం ప్రకాష్ కాజా విద్యార్థులతో మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో డిమాండ్ ఉన్న కోర్సుల గురించి అవగాహన కల్పించారు.

రహదార్లను అందంగా తీర్చిదిద్దండి



బెంజిసర్కిల్ వద్ద జాతీయ రహదారిని పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): నగరంలో రోడ్లని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన రాజ్‌భవన్ ప్రాంతంలో, బందరురోడ్డు వెంబడి శనివారం పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం రాష్ట్రపతి ద్రౌపతిముర్ము నగర పర్యటన సందర్భంగా నగరంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రపతి సందర్శించే రహదారులు అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బెంజి సర్కిల్ దగ్గర ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుద్ధ్య నిర్వహణ విధానాన్ని, సైడ్ డ్రైయిన్స్‌లో మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన జాతీయ రహదారి రామవరప్పాడు రింగు నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ వరకు కారిడార్ నిర్మాణం జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో అధికారులతో కలసి పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

సీఎన్‌జీ ఆటోలో గ్యాస్‌లీకై అగ్నిప్రమాదం

ఆటో దగ్ధం



మంటల్లో కాలిపోతున్న ఆటో



సంఘటనా స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ షాహీనా సుల్తానా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ సెంట్రల్): సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లో ఓ సీఎన్‌జీ గ్యాస్ ఆటోలో గ్యాస్ లీకై శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పటమట పంటకాలువ రోడ్డుకు చెందిన పులప వెంకటరమణ గత 12 ఏళ్ల నుంచి ఆటోను కొనుగోలు చేసి నడుపుకుంటున్నాడు. శనివారం వాంబే కాలనీలోని మెకానిక్ షెడ్‌లో గ్యాస్ ట్యాంక్‌ను క్లీన్ చేయించుకుని సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని గ్యాస్ కంపెనీలో గ్యాస్ కొట్టించుకున్నాడు. అక్కడి నుంచి బయటకు వచ్చే క్రమంలో ఆటోలోని గ్యాస్ ట్యాంక్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సింగ్‌నగర్ సీఐ ఎస్‌వీవీఎస్ లక్ష్మీనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కాసేపటికి అగ్నిమాపక శాఖ సిబ్బంది రంగంలోకి దిగి మంటలు అదుపుచేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికే ఆటో పూర్తిగా దగ్ధమైంది. ఆటోలోని గ్యాస్ ట్యాంక్ లీకేజీ వల్ల అగ్నిప్రమాదం చోటుచేసుకుందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. అగ్ని ప్రమాదం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నార్త్‌జోన్ ఏసీపీ రవికాంత్, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు.

అదిరేటి స్టెప్పులు మేమేస్తే..



చిన్నారులతోపాటుగా వారి తల్లిదండ్రులు డ్యాన్సలు



అలరించిన చిన్నారుల నృత్యం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): అదిరేటి స్టెప్పులు మేమేస్తే.. అంటూ చిన్నారులతో పాటుగా వారి తల్లులు వివిధ సినిమా పాటలకు స్టెప్పులు వేసి అదరగొట్టారు. శనివారం ఇన్ టూ ప్లే స్కూల్ ఐదవ వార్షికోత్సవం సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. వారంతా ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు కాని నృత్యాలతో తామేమీ తక్కువ కాదంటూ దేశభక్తి గీతాలు, సంస్కృత శ్లోకాలు ఆలపించడంతో పాటుగా పలు తెలుగు, హిందీ, ఇంగ్లిష్ పాటలకు నృత్యాలు చేసి అలరించారు. కొన్ని పాటలకు వారి తల్లులు కూడా ఒకే విధమైన డ్రెస్సులు ధరించి నృత్యాలు చేసి అదరగొట్టారు. హైకోర్టు న్యాయవాది చలసాని అజయ్‌కుమార్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ అనిత అతిథులుగా హాజరై మాట్లాడారు. జీవితంలో బాల్యం అనేది చాలా కీలక దశ అన్నారు. ఆ దశలో పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, టీవీలకు వదిలివేయకుండా నిత్యం పెద్దలు వారితో గడపాలన్నారు. ఇన్ టూ ప్లే స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్స్ చేకూరి రాజా, నూతక్కి శ్రీలక్ష్మి మాట్లాడుతూ బట్టీ పట్టే విధానంతో కాకుండా ఆట పాటలతో తమ స్కూల్‌లో విద్యా బోధన సాగుతుందన్నారు.

నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ పర్యటన నేపథ్యంలో ఆదివారం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె. రాణా శనివారం పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నగరంలోకి భారీ, గూడ్స్ వాహనాలను అనుమతించబోమని తెలిపారు. మచిలీపట్నం నుంచి విజయవాడకు వచ్చే భారీ, మధ్యతరహా వాహనాలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కంకిపాడు వద్ద నిలిపివేస్తామన్నారు.

- విశాఖపట్నం–హైదరాబాద్ రాకపోకలు సాగించే వాహనాలు హనుమాన్‌జంక్షన్, నూజివీడు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మార్గాన్ని అనుసరించాలి. ఈ రహదారి ఆంక్షలు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటాయి.
- విశాఖపట్నం–చెన్నైకు రాకపోకలు సాగించే వాహనాలు హనుమాన్‌జంక్షన్, అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల, చీరాల, త్రోవగుంట మార్గాన్ని అనుసరించాలి. ఈ ఆంక్షలు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అమలులో ఉంటాయి.
- గుంటూరు – విశాఖపట్నంకు బుడంపాడు, పొన్నూరు, రేపల్లె, అవనిగడ్డ, హనుమాన్‌జంక్షన్ మీదుగారాకపోకలు సాగించాలి. ఈ ఆంక్షలు ఉదయం ఏడు నుంచి 10.30 గంటల వరకు అమలులో ఉంటాయి.
- చెన్నై–హైదరాబాద్ మార్గంలో ప్రయాణించే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడకుడి, నార్కెట్‌పల్లి మీదుగా రాకపోకలు సాగించాలి. ఈ ఆంక్షలు ఉదయం ఏడు నుంచి 10.30 గంటల వరకు అమలులో ఉంటాయి.



పీలే పరిస్థితి విషమం

ఫుట్‌బాల్ ఆల్‌టైమ్ గ్రేట్ పీలే ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గత కొంత కాలంగా ఆయన కొలొన్ క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్నారు. అయితే దీనికి సంబంధించిన కిమోథెరపీకి పీలే శరీరం సహకరించడం లేదు. దాంతో ఆయనను 'ఎండ్ ఆఫ్ లైఫ్ కేర్'లో ఉంచి చికిత్స ఇస్తున్నారు. ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో పీలే ఇబ్బందిపడు తున్నట్లు సమాచారం. పీలే ఆరోగ్యం గురించి బయటకు వెల్లడైన సమయంలో దోహాలో నెదర్లాండ్స్, అమెరికా మధ్య ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.

జ్ఞానదత్తు పరాజయం



ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ (అండర్-15) విభాగంలో తెలంగాణ ఆటగాడు తలశిల జ్ఞానదత్తుకు సెమీ ఫైనల్లో చుక్కెదురైంది. చుంగ్ సియాంగ్ యు (చైనీస్ తైపీ) 21-16, 19-21, 21-13 స్కోరుతో జ్ఞానదత్తుపై విజయం సాధించాడు. అండర్-17 బాలికల సింగిల్స్‌లో భారత షట్లర్ ఉన్నతి హుడా ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీస్‌లో ఉన్నతి 21-8, 21-17తో మియోన్ యొకుచి (జపాన్)ను చిత్తు చేసింది.

క్వార్టర్ ఫైనల్లో నెదర్లాండ్స్

- 3-1తో అమెరికాపై ఘనవిజయం
- అదరగొట్టిన డంఫ్రైస్
- 'ఫిఫా' ప్రపంచకప్

అమెరికాకు తొలి నాకౌట్ దెబ్బ పడింది. నెదర్లాండ్స్ మొదటి క్వార్టర్స్ బెర్తు సాధించింది. ప్రపంచకప్‌లో లీగ్ దశ వెను వెంటనే మొదలైన నాకౌట్ పోరులో మూడు సార్లు రన్నరప్ నెదర్లాండ్స్ 3-1తో అమెరికాపై ఘనవిజయం సాధించింది. డచ్ డిఫెండర్లు ప్రత్యర్థి స్ట్రయికర్లను నిలువరించగా... ఫార్వర్డ్ ఆటగాళ్లు గోల్స్ చేయడంలో సఫలమయ్యారు.



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డంఫ్రైస్

దోహా: 'ఫిఫా' ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో నెదర్లాండ్స్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో డచ్ టీమ్ 3-1 గోల్స్ తేడాతో అమెరికాపై జయభేరి మోగించింది. నెదర్లాండ్స్ ఆటగాడు డెంజెల్ డంఫ్రైస్ అసాధారణ ఆటతీరు కనబరిచాడు. డచ్ విజయంలో కీలక భూమిక పోషించాడు. తొలి రెండు గోల్స్‌కు మెరుపు పాస్‌లు అందించిన డెంజెల్... ఆట ముగింపు దశలో స్వయంగా తనే గోల్ చేయడంతో నెదర్లాండ్స్ ఆధిక్యానికి ఎదురేలేకుండా పోయింది. డచ్ తరఫున మెంఫిస్ డిపే (10వ ని.), డెలీ బ్లైండ్ (ఇంజ్యూరి టైమ్ 45+1వ ని.), డంఫ్రైస్ (81వ ని.) గోల్ చేశారు. అమెరికా జట్టులో హాజి రైట్ (76వ ని.) గోల్ సాధించాడు. ఆట ఆరంభంలో అమెరికా స్ట్రయికర్లే నెదర్లాండ్స్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేశారు. రెండో నిమిషం నుంచే అమెరికా గోల్ ప్రయత్నాలు చేసినప్పటికీ ఫినిషింగ్ లోపాలతో ఏ ఒక్కటి సఫలం కాలేదు. అయితే ఆట పదో నిమిషంలో కళ్లు చెదిరే గోల్‌కు డంఫ్రైస్ కారణమయ్యాడు. ప్రత్యర్థి డి ఏరియాకు సమీపంలో కుడివైపు నుంచి డంఫ్రైస్ దూసుకొస్తూ ఇచ్చిన క్రాస్‌పాస్‌ను మెంఫిస్ డిపే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంతే మెరుపువేగంతో గోల్‌కీపర్‌కు అవకాశం లేకుండా గోల్‌పోస్ట్‌లోకి పంపించాడు. మళ్లీ తొలి అర్ధభాగం స్టాపేజ్ (ఇంజ్యూరి టైమ్)లో అదే రకమైన క్రాస్ పాస్‌ను డెలీ బ్లైండ్‌కు ఇవ్వగా అతను కూడా చాకచక్యంగా బంతిని లక్ష్యం చేర్చడంలో సఫలమయ్యాడు. ద్వితీయార్ధంలో అమెరికా బృందంలో 67వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్ అయిన హాజి రైట్ (76వ ని.) వచ్చిన 9 నిమిషాలకే అమెరికాకు గోల్ చేసి పెట్టాడు. డచ్ ఆధిక్యం 2-1కు తగ్గిన కాసేపటికే డంఫ్రైస్ మళ్లీ గర్జించాడు. ఈసారి తానే ఏకంగా గోల్‌పోస్ట్‌పై గురి పెట్టడంతో 81వ నిమిషంలో నెదర్లాండ్స్ ఖాతాలో మూడో గోల్ చేరింది. మ్యాచ్‌లో డచ్‌ను నడిపించిన డెంజెల్ డంఫ్రైస్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. అర్జెంటీనా-ఆస్ట్రేలియా మ్యాచ్ విజేతతో నెదర్లాండ్స్ క్వార్టర్ ఫైనల్లో తలపడుతుంది.

ప్రపంచకప్‌లో నేడు (ప్రిక్వార్టర్ ఫైనల్స్)
ఫ్రాన్స్ x పోలాండ్
రాత్రి గం. 8:30 నుంచి
ఇంగ్లండ్ x సెనెగల్
అర్ధరాత్రి గం. 12:30 నుంచి

కొత్త సమరానికి సిద్ధం

- నేడు బంగ్లాదేశ్‌తో తొలి వన్డే
- జట్టుతో చేరిన రోహిత్, కోహ్లి
- ఉ.గం.11.30నుంచి సోనీ లివ్‌లో ప్రత్యక్ష ప్రసారం



వన్డే సిరీస్ ట్రోఫీతో కెప్టెన్లు రోహిత్, లిటన్ దాస్

మిర్పూర్: వన్డే వరల్డ్‌కప్‌కు దాదాపు ఏడాది ముందు నుంచి భారత జట్టు సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల న్యూజిలాండ్‌తో సిరీస్ ఆడినా కీలక ఆటగాళ్లంతా విశ్రాంతి తీసుకున్నారు. అయితే ఇప్పుడు పూర్తి స్థాయి జట్టుతో మన టీమ్ మైదానంలో దిగబోతోంది. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లిల రాకతో టీమిండియా మరింత పటిష్టంగా మారింది. బంగ్లాదేశ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా నేడు ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

భారత జట్టు చివరిసారిగా 2015లో బంగ్లా గడ్డపై వన్డే మ్యాచ్ ఆడింది. నాడు 1-2తో సిరీస్ కోల్పోయింది. అయితే 1998నుంచి బంగ్లాదేశ్ చేతిలో 5 మ్యాచ్‌లలో మాత్రమే భారత్ ఓడింది. తాజా ఫామ్, జట్టు బలాబలాలను చూస్తే భారత్‌దే పైచేయిగా కనిపిస్తోంది. మూడు ఫార్మాట్‌లలో చూస్తే బంగ్లాదేశ్ కాస్త మెరుగ్గా, నిలకడగా ఆడుతోంది వన్డేల్లోనే. కాబట్టి ఆ జట్టుకు కూడా విజయంపై అంచనాలు ఉన్నాయి. 2016 తర్వాత స్వదేశంలో బంగ్లాదేశ్ వన్డే సిరీస్ ఓడిపోలేదు. షేర్ ఎ బంగ్లా స్టేడియంలో పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. ఆదివారం వర్షసూచన కూడా లేదు కాబట్టి పూర్తి మ్యాచ్ జరగడం ఖాయం.

భుజం గాయంతో బాధపడుతున్న పేసర్ మొహమ్మద్ షమీ చివరి నిమిషంలో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో ఉమ్రాన్ మలిక్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. బంగ్లా కూడా గాయాల కారణంగా ఇద్దరు ప్రధాన ఆటగాళ్లు తమీమ్ ఇక్బాల్, తస్కీన్ అహ్మద్ సేవలను కోల్పోయింది. ఈ ఏడాది చక్కటి ఫామ్‌లో ఉన్న లిటన్ దాస్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. సీనియర్లు షకీబ్, ముష్ఫికర్, మహ్ముదుల్లా బ్యాటింగ్‌పై జట్టు ఆధారపడుతోంది.

తుది జట్లు (అంచనా):

భారత్: రోహిత్ (కెప్టెన్), ధావన్, కోహ్లి, శ్రేయస్, రాహుల్, పంత్, సుందర్, అక్షర్, శార్దుల్, దీపక్ చహర్, సిరాజ్.

బంగ్లాదేశ్: లిటన్ దాస్ (కెప్టెన్), అనాముల్, షకీబ్, ముష్ఫికర్, మహ్ముదుల్లా, అఫీఫ్, యాసిర్, మెహదీ హసన్, హసన్, ముస్తఫిజుర్, ఇబాదత్.

నాకౌట్‌కు స్విట్జర్లాండ్

సెర్బియాపై 3-2తో విజయం



మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ ఆటగాడు గ్రానిట్ హాకా మెడ పట్టుకున్న సెర్బియా గోల్ కీపర్ వన్జా మిలింకోవిక్

దోహా: 'ఫిఫా' ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో గట్టి ప్రత్యర్థుల మధ్య జరిగిన హోరాహోరీ సమరంలో స్విట్జర్లాండ్ 3-2తో సెర్బియాపై విజయం సాధించింది. గ్రూపులో రెండో విజయంతో ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. ప్రపంచ 15వ ర్యాంకర్ స్విస్ తరఫున హెర్డన్ షాకిరి (20వ ని.), బ్రీల్ ఎంబొలో (44వ ని.), రెమో ఫ్రెలెర్ (48వ ని.) తలా ఒక గోల్ చేశారు. 21వ ర్యాంకులో ఉన్న సెర్బియా జట్టులో అలెక్సాండర్ మిత్రోవిచ్ (26వ ని.), దుసాన్ వ్లాహోవిచ్ (35వ ని.) గోల్ చేశారు. ఒకే సమయంలో జరిగిన ఈ ఆఖరి దశ పోటీల్లో అవతల కామెరూన్ గెలుపొందడంతో ముందుకెళ్లాలంటే స్విట్జర్లాండ్‌కు గెలుపు తప్పనిసరి. ఈ దశలో జట్టు అంచనాలకు అనుగుణంగా రాణించింది. సెర్బియా కూడా అంత తేలిగ్గా తలవంచలేదు. ఇరు జట్లు నువ్వానేనా అన్నట్లు తలపడటంతో తొలి అర్ధభాగం 2-2తో సమంగా నిలిచింది. అయితే ద్వితీయార్ధం మొదలైన మూడో నిమిషంలోనే రెమో గోల్‌తో స్విస్ జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖరి దాకా ఈ ఆధిక్యాన్ని కాపాడుకోవడంతో ముందంజ వేసింది.

బ్రెజిల్‌కు కామెరూన్ షాక్

1-0తో గెలుపు



గోల్ చేసిన అబుబాకర్ సంబరం

దోహా: ఆఫ్రికన్ టీమ్ కామెరూన్ సంతృప్తిగా వరల్డ్ కప్‌నుంచి నిష్క్రమించింది. వరల్డ్‌కప్ చరిత్రలో అత్యధిక సార్లు (5) విజేతగా నిలిచిన బ్రెజిల్‌ను కామెరూన్ 1-0తో ఓడించింది. గ్రూప్ 'జి'లో వరుస రెండు విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరిన బ్రెజిల్‌కు ఈ ఫలితం పెద్దగా నష్టం లేకపోయినప్పటికీ ప్రపంచ నంబర్‌వన్ జట్టుకు 43వ ర్యాంకులో ఉన్న కామెరూన్ షాకివ్వడమే విశేషం. నిర్ణీత సమయంలో ఒక్క గోల్ కూడా నమోదు కాకపోవడంతో మ్యాచ్ 0-0తో డ్రాగా ముగియాల్సింది. ఈ తరుణంలో ఇంజ్యూరి టైమ్ (90+2వ నిమిషం)లో తలపై ఎత్తులో దూసుకొచ్చిన పాస్‌ను విన్సెంట్ అబుబాకర్ సులువుగా హెడర్ గోల్ చేశాడు. చిత్రంగా బ్రెజిల్ గోల్‌కీపర్ ఎడెర్సన్ ప్రేక్షకుడయ్యాడు... తప్ప కాళ్లతో చేతులతో ఆపే ప్రయత్నం చేయకపోవడం... అసలేమాత్రం చలించకుండా చూస్తుండిపోవడం బ్రెజిల్ శిబిరాన్నే, కాదు ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచింది. ఆటలో 56 శాతం బంతిని తమ ఆధీనంలోనే ఉంచుకున్న బ్రెజిల్ 19 సార్లు దాడులకు పదునుపెట్టినా గోల్ చేయలేకపోయింది. 31 శాతం మాత్రమే బంతిపై పట్టుసాధించిన కామెరూన్ 7 సార్లు గోల్‌కు ప్రయత్నించి ఒకసారి సఫలమైంది.

బ్రాత్‌వైట్ శతకం



పెర్త్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో వెస్టిండీస్ పట్టుదలను కనబరుస్తోంది. 498 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (166 బంతుల్లో 101 నాటౌట్; 11 ఫోర్లు) అద్భుత సెంచరీతో జట్టును నడిపించాడు. చివరి రోజు విజయం కోసం విండీస్ మరో 306 పరుగులు చేయాల్సి ఉంది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 29/1తో ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌ను 2 వికెట్లకు 182 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ చేసిన మార్నస్ లబుషేన్ (110 బంతుల్లో 104 నాటౌట్; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఈ సారి సెంచరీతో సత్తా చాటడం విశేషం.

బాబర్ ఆజమ్ సెంచరీ

రావల్పిండి: పాకిస్తాన్, ఇంగ్లండ్ తొలి టెస్టులో మూడో రోజూ పరుగుల వరద పారింది. శనివారం ఆట ముగిసే సమయానికి పాక్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 499 పరుగులు చేసింది. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేయడం విశేషం. ఓవర్‌నైట్ బ్యాటర్లు ఇమామ్ ఉల్ హక్ (207 బంతుల్లో 121; 15 ఫోర్లు, 2 సిక్స్‌లు), అబ్దుల్లా షఫీక్ (203 బంతుల్లో 114; 13 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకాలు పూర్తి చేసుకోగా... కెప్టెన్ బాబర్ ఆజమ్ (168 బంతుల్లో 136; 19 ఫోర్లు, 1 సిక్స్) కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లండ్ బౌలర్లలో విల్ జాక్స్‌కు 3, లీచ్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్రస్తుతం పాకిస్తాన్ మరో 158 పరుగులు వెనుకబడి ఉంది.

మళ్లీ ఓడిన టైటాన్స్

సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్‌కు మరో పరాజయం ఎదురైంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 52-24 పాయింట్ల తేడాతో టైటాన్స్ జట్టును చిత్తు చేసింది. ఆడిన 20 మ్యాచ్‌లలో టైటాన్స్ 18 మ్యాచ్‌లు ఓడింది.

హైదరాబాద్ ఘనవిజయం

చెన్నై: ఐఎస్ఎల్‌లో భాగంగా శనివారం జరిగిన పోరులో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ 3-1 గోల్స్ తేడాతో చెన్నైయిన్ ఎఫ్‌సీని ఓడించింది. హైదరాబాద్ తరఫున హాలి (66వ నిమిషం), సనా (75వ ని.), సీజే బోర్జా (86వ ని.) గోల్స్ సాధించగా... స్లిస్కోవిక్ (79వ ని.) చెన్నైకి గోల్ అందించాడు.

ఆస్ట్రేలియాదే సిరీస్

అడిలైడ్: భారత్‌తో జరుగుతున్న ఐదు టెస్టు మ్యాచ్‌ల హాకీ సిరీస్‌ను ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1తో సొంతం చేసుకుంది. శనివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 5-1 గోల్స్ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఆసీస్ ఆటగాళ్లలో జెరెమీ హేవార్డ్ (29వ నిమిషం, 41వ ని.), జేక్ వెటాన్ (30వ ని.), టామ్ విక్హామ్ (34వ ని.), మాట్ డాసన్ (54వ ని.) గోల్స్ సాధించారు. భారత్ తరఫున దిల్‌ప్రీత్ సింగ్ (25వ ని.) ఏకైక గోల్ నమోదు చేశాడు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు ఆస్ట్రేలియా నెగ్గగా భారత్ మూడో మ్యాచ్‌లో విజయం సాధించింది. సిరీస్‌లో చివరిదైన ఐదో మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.



● నాగార్జున ● ప్రభాస్ ● కార్తీ

ఎంత దూరం వచ్చారంటే...

ప్రయాణంలో ఎంత దూరం చేరుకున్నామో మైల్ స్టోన్ చెబుతుంది. అందుకే మైల్ స్టోన్ చాలా స్పెషల్. ఇక సినిమా స్టార్స్‌కి అయితే కెరీర్ పరంగా ఎంత దూరం వచ్చారో సినిమా నంబర్స్ చెబుతాయి. 25.. 50.. 75.. 100... ఈ నంబర్స్ స్టార్స్ కెరీర్‌కి చాలా స్పెషల్. ఒకటో సినిమా నుంచి ఇరవైఅయిదవ సినిమాకి చేరుకోవడం ఓ మైల్‌స్టోన్. ఆ తర్వాత 50.. 75.. 100.. ఇలా ఒక్కో మైల్ స్టోన్ దాటుతున్నప్పుడు వారికి దక్కే ఆనందం అంతా ఇంతా కాదు. పైగా ఆ సినిమాలు స్పెషల్‌గా ఉండాలని కూడా కోరుకుంటారు. ప్రస్తుతం 25, 75, 100 చిత్రాల మైల్ స్టోన్ మూవీస్ చేస్తున్న స్టార్స్‌పై ఓ లుక్ వేయండి.



● సత్యదేవ్

కెరీర్‌లో వందో సినిమాను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు హీరో నాగార్జున. ఆల్రెడీ నాగార్జున కొన్ని కథలు విన్నారు. మరికొన్ని కథలు వినడానికి రెడీ అవుతున్నారు. కాగా తన గత చిత్రం 'ది ఘోస్ట్' ప్రీ రిలీజ్ ఫంక్షన్ వేదికగా తాను, అఖిల్ కలిసి ఓ మల్టీస్టారర్ సినిమా చేయనున్నట్లు ప్రకటించారు నాగార్జున. ఇదే ఆయన కెరీర్‌లో వందో సినిమాగా ఉండబోతుందని ఫిల్మ్‌నగర్ టాక్. అలాగే తమిళ దర్శకుడు మోహన్‌రాజా, బెజవాడ ప్రసన్న కుమార్‌ల పేర్లు తెరపైకి వచ్చాయి. నాగార్జున వందో చిత్రంపై అధికారిక ప్రకటన వచ్చేవరకు ఇంకెందరి దర్శకుల పేర్లు వస్తాయో? ఫైనల్‌గా ఎవరు ఖరారవుతారో చూడాలి.

మరోవైపు ప్రభాస్ కెరీర్‌లో రూపొందనున్న 25వ చిత్రం ఖరారైపోయింది. 'స్పిరిట్' టైటిల్‌తో రూపొందనున్న ఈ సినిమాకు 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ 'సలార్', 'ప్రాజెక్ట్ కె' చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటు సందీప్‌రెడ్డి వంగా కూడా రణబీర్ కపూర్‌తో 'యానిమల్' సినిమా చేస్తున్నారు. సో.. 'స్పిరిట్' చిత్రం రెగ్యులర్ షూటింగ్ 2024లో ఆరంభం అయ్యే అవకాశం ఉంది. ఇక తమిళ హీరో కార్తీకి తెలుగులో కూడా మంచి పాపులారిటీ ఉంది. కార్తీ హీరోగా చేసిన సినిమాలు తెలుగులోనూ రిలీజ్ అవుతుంటాయి. ప్రస్తుతం కార్తీ కెరీర్‌లో 25వ చిత్రం 'జపాన్' తెరకెక్కుతోంది. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్. ఈ సినిమాలో కార్తీ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఇంకో వైపు హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకుల మెప్పు పొందిన సత్యదేవ్ 25వ సినిమాగా 'కృష్ణమ్మ'లో నటిస్తున్నారు. వీవీ గోపాలకృష్ణ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఓ నిర్మాత. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు. ఇక పదిహేనేళ్లుగా ఏ మాత్రం స్టార్‌డమ్ తగ్గకుండా కొనసాగుతున్న నయనతార 75 చిత్రాల మైల్‌స్టోన్‌ను చేరుకున్నారు. ఈ సినిమాతో నీలేష్ కృష్ణ దర్శకుడిగా పరిచయం కానున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుంది. వీరే కాదు..75 చిత్రాల మైలురాయికి రవితేజ, 25 చిత్రాల మైలురాయికి అల్లు అర్జున్, నాగశౌర్య.. ఇలా మైల్‌స్టోన్ చిత్రాలకు దగ్గరగా ఉన్న స్టార్స్ ఇంకొందరు ఉన్నారు.



● నయనతార

పండగకి రెడీ



● బాలకృష్ణ

వచ్చే సంక్రాంతి బరిలో బాలకృష్ణ సినిమా నిలవనుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా రూపొందుతున్న 'వీర సింహా రెడ్డి' పండగకి విడుదల కానుంది. జనవరి 12న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు చిత్రనిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ శనివారం అధికారికంగా ప్రకటించారు. అలాగే సినిమాలోని బాలకృష్ణ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ''ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన లభించింది.. 'జై బాలయ్య..' పాట యూట్యూబ్‌లో సంచలనం సృష్టించింది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'వీరసింహా రెడ్డి' సంక్రాంతికి రానుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. బాలకృష్ణ సరసన శ్రుతీహాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమెరా: రిషి పంజాబీ.

నామినేషన్‌కి ఆస్కారం!



● రాజమౌళి

'ఆర్ఆర్ఆర్' సినిమా ఆస్కార్ నామినేషన్ ఎంట్రీ రేసులో ఉన్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్, రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రాజమౌళి దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. కాగా ఈ చిత్రం ఎన్నో అవార్డులు రివార్డులు పొందింది. తాజాగా రాజమౌళికి 'న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్' బెస్ట్ డైరెక్టర్ అవార్డు దక్కింది. గతంలో న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ వారు ప్రకటించిన 22మందిలో దాదాపు 16మందికి ఆస్కార్ నామినేషన్స్ వచ్చాయట. అందుకే 'ఆర్ఆర్ఆర్'కి నామినేషన్ ఆస్కారం ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇక 'ఫర్ యువర్ కన్సిడరేషన్' (సాధ్యం ఉన్న విభాగాల్లో) అంటూ ఈ చిత్రాన్ని ఆస్కార్ రేసుకి పంపింది ఈ చిత్రం యూనిట్. వచ్చే ఏడాది జనవరిలో నామినేషన్స్ ప్రకటన రానుంది, మార్చిలో అవార్డుల వేడుక జరగనుంది. ఇక ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో భారతదేశం తరఫున గుజరాతీ ఫిల్మ్ 'ఛెల్లో షో'ను ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.

స్ఫూర్తి... సందేశం



● వీవీ వినాయక్, రోహిత్, కె.దశరథ్

రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటించిన చిత్రం 'లవ్ యూ రామ్'. దర్శకుడు దశరథ్ కథ అందించిన ఈ సినిమాకు డీవై చౌదరి దర్శకత్వం వహించారు. దశరథ్, డీవై చౌదరి నిర్మించిన ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన దర్శకుడు వీవీ వినాయక్ మాట్లాడుతూ – ''దశరథ్ నాకు మంచి మిత్రుడు. 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న డీవై చౌదరి దర్శకత్వంలో వస్తున్న ఈ తొలి సినిమా విజయం సాధించాలి'' అన్నారు. ''నా పాతికేళ్ల మిత్రుడు చౌదరితో కలిసి ఈ సినిమా చేయడం హ్యాపీ'' అన్నారు కె. దశరథ్. ''ఈ తరానికి కావాల్సిన సందేశం, స్ఫూర్తి ఈ సినిమాలో ఉన్నాయి'' అన్నారు డీవై చౌదరి. ''ఈ సినిమా నాకు స్పెషల్'' అన్నారు రోహిత్. ఈ చిత్రానికి సహనిర్మాతలు: సుధాకర్ బొర్రా, డి. నాగేశ్వర్ రావు.

ఇది.. ఈ తరానికి గీతాంజలి
- సత్యదేవ్



● సత్యదేవ్, మేఘా

సత్యదేవ్, తమన్నా జంటగా, మేఘా ఆకాశ్ కీలక పాత్రలో రూపొందిన చిత్రం 'గుర్తుందా శీతాకాలం'. నాగశేఖర్ దర్శకత్వంలో చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ నిర్మించారు. చినబాబు, ఎం. సుబ్బారెడ్డి సమర్పణలో ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సత్యదేవ్ మాట్లాడుతూ – ''నాలుగు ప్రేమకథలతో జీవితంలోని నాలుగు దశల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. ఈ తరానికి 'గీతాంజలి' లాంటి సినిమా లేదు. మా ఈ 'గుర్తుందా శీతాకాలం'ని ఈ తరానికి అన్నట్లుగా నాగశేఖర్ తెరకెక్కించారు'' అన్నారు. ''ఎక్కడికి వెళ్లినా ఈ సినిమా టైటిల్ గురించి అడుగుతున్నారు. టైటిల్ క్రెడిట్ సత్యదేవ్‌కే దక్కుతుంది'' అని నాగశేఖర్ అన్నారు.

తప్పించుకోలేవు!



● మారుతి, ఆది

'విధి రాత నుంచి విష్ణుమూర్తి కూడా తప్పించుకోలేక పోయాడన్నది ఎంత నిజమో నా నుంచి నువ్వు తప్పించుకోలేవన్నది కూడా అంతే నిజం', 'ఇప్పుడు రెండు ప్రాణాలు పోతాయి' అనే డైలాగ్స్‌తో 'టాప్‌గేర్' సినిమా టీజర్ విడుదలైంది. ఆది సాయికుమార్, రియా సుమన్ జంటగా కె. శశికాంత్ దర్శకత్వంలో కేవీ శ్రీధర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేసి, చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు దర్శకుడు మారుతి. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: గిరిధర్ మామిడిపల్లి.

అభిమానులే నా ధైర్యం
- సోహైల్



● సోహైల్, మోక్ష

'బిగ్ బాస్' ఫేమ్ సయ్యద్ సోహైల్, మోక్ష జంటగా నటిస్తున్న చిత్రం 'లక్కీ లక్ష్మణ్'. ఎ.ఆర్. అభి దర్శకత్వంలో హరిత గోగినేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ వేడుకలో సోహైల్ మాట్లాడుతూ– ''సక్సెస్ ఉన్నా లేకపోయినా అభిమానులు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. వారే నా ధైర్యం. ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసేలా 'లక్కీ లక్ష్మణ్' ఉంటుంది'' అన్నారు. ''సినిమాలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి'' అన్నారు అభిరామ్. ''మా సినిమా బాగా రావడానికి ఏం చేయాలో అవన్నీ చేశాం. ఇక ప్రేక్షకులదే బాధ్యత. సినిమా బావుందంటే చాలు'' అన్నారు హరిత.

వీరగున్నమ్మ పోరాటం



● మహీరా

భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940 ఏప్రిల్ 1న జరిగిన యథార్థ ఘటన ఆధారంగా రూపొందిన చిత్రం 'విప్లవసేనాని వీరగున్నమ్మ'. ఆదిత్య భరద్వాజ్, మహీరా హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాను గూన అప్పారావు స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఈ నెల మూడో వారంలో ఈ చిత్రం విడుదల కానుంది. ''శ్రీకాకుళం జిల్లా మందస ప్రాంతంలో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తీశాం. పోరాటం జరిగిన ప్రాంతంలోనే షూటింగ్ జరిపాం'' అన్నారు గూన అప్పారావు. ఈ చిత్రానికి సంగీతం: వందేమాతరం శ్రీనివాస్, చిన్నికృష్ణ.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తిరుమలలో రోజూ 80 వేలమందికి వైకుంఠద్వార దర్శనం

జనవరి 2న వైకుంఠ ఏకాదశి

- 11వ తేదీ వరకు వైకుంఠద్వార దర్శనం
- జనవరి 2 నుంచి 11 వరకు ప్రివిలైజ్డ్ దర్శనాలు రద్దు
- వైకుంఠ ఏకాదశికి స్వయంగా వచ్చే ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే దర్శన టికెట్లు
- ఫిబ్రవరి 23 నుంచి బాలాలయ నిర్మాణం
- ఈ నెల 17 నుంచి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై
- సామాన్య భక్తుల కోసమే బ్రేక్ దర్శన సమయం మార్పు
- టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో ధర్మారెడ్డి

తిరుమల: ఎక్కువమంది సామాన్య భక్తులకు శ్రీవారి వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు చర్యలు చేపట్టినట్లు టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి చెప్పారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు అన్నిరకాల ప్రివిలైజ్డ్ దర్శనాలు రద్దు చేశామని, ఆర్జితసేవల్ని ఏకాంతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న వైకుంఠ ద్వాదశి పర్వదినాలని, రెండేళ్లుగా అనుసరిస్తున్నట్లే జనవరి 11 వరకు పదిరోజులు.. రోజుకు దాదాపు 80 వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామని తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం రాత్రి నుంచి కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ఉదయం త్వరగా స్వామి దర్శనం కల్పించేందుకుగాను బ్రేక్ దర్శన సమయాన్ని ఉదయం 8 గంటలకు మార్చినట్లు తెలిపారు. తిరుమలలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలోను, వైకుంఠ ఏకాదశి దర్శనం ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమీక్షలోను ఆయన మాట్లాడారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ.. జనవరి 2న తిరుప్పావై, ధనుర్మాస కైంకర్యాల అనంతరం అనంతరం ఉదయం 5 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. శ్రీవాణి, ఎస్ఈడీ టిక్కెట్లు, ఎస్ఎస్‌డీ టోకెన్లున్న భక్తులకు మహాలఘు దర్శనం కల్పిస్తామన్నారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే..

- రోజుకు 25 వేలు చొప్పున 10 రోజులకు కలిపి 2.50 లక్షల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఆన్‌లైన్‌లో.. 2023 జనవరి కోటాలోనే విడుదల చేస్తాం. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోపాటు తిరుపతిలోని తొమ్మిది కేంద్రాల్లో రోజుకు 50 వేల చొప్పున మొత్తం ఐదులక్షల ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీచేస్తాం. ఈ టోకెన్లు పొందాలంటే ఆధార్ కార్డ్ చూపించాలి. రోజుకు 2 వేల చొప్పున శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తాం. రోజూ 2 వేలమంది దాతలు తమ దర్శన కోటాను కూడా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. వైకుంఠ ఏకాదశికి స్వయంగా వచ్చే ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే దర్శన టికెట్లు కేటాయిస్తాం. సిఫార్సు లేఖలు తీసుకోము.
- నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి దృష్ట్యా ఈనెల 29 నుంచి జనవరి 3 వరకు వసతి అడ్వాన్స్ బుకింగ్ రద్దుచేశాం. సీఆర్వోలో మాత్రమే గదులు కేటాయిస్తాం.
- వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలలో అఖండ విష్ణు సహస్రనామ పారాయణం, స్వర్ణరథోత్సవం, వైకుంఠ ద్వాదశి రోజు స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటిలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్ స్నపనం, చక్రస్నానం జరుగుతాయి.
- ఈనెల 17వ తేదీ నుంచి తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు.

తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం

తిరుమలలో బ్రేక్‌దర్శన సమయం మార్చడంతో వేచి ఉండాల్సిన పనిలేకుండా శ్రీవారిని భక్తులు తక్కువ సమయంలోనే దర్శించుకుంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు 64,586 మంది స్వామిని దర్శించుకోగా.. 27,501 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామికి హుండీ కానుకల రూపంలో భక్తులు రూ.3.90 కోట్లు సమర్పించారు. శ్రీవారి దర్శన టోకెన్లు లేని భక్తులకు 3 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతోంది.

- శ్రీవారి ఆలయ ఆనందనిలయం బంగారు తాపడం పనుల కోసం ఫిబ్రవరి 23 నుంచి బాలాలయ నిర్మాణం ప్రారంభిస్తాం.
- 2023వ సంవత్సరం టీటీడీ క్యాలెండర్లు, డైరీలు తిరుమల, తిరుపతితోపాటు విజయవాడ, వైజాగ్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబైల్లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో భక్తులకు అందుబాటులో ఉన్నాయి.
- నవంబర్‌లో శ్రీవారిని 22.77 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ.127.31 కోట్లు వచ్చాయి. 1.03 కోట్ల లడ్డూలను విక్రయించారు. 43.13 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. 8.91 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు.
- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలోను, సమీక్ష సమావేశంలోను జేఈవోలు సదా భార్గవి,వీరబ్రహ్మం, సీవీఎస్‌వో నరసింహకిషోర్, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, డీఎఫ్‌వో శ్రీనివాస్, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థులకు 'పది' పరీక్షల్లో మినహాయింపులు!

- ఒక లాంగ్వేజ్, మూడు గ్రూప్ సబ్జెక్ట్‌ల్లో మాత్రమే పరీక్షలు
- ఒక్కో సబ్జెక్ట్‌లో 10 మార్కులు సాధిస్తే పాస్
- కొన్ని కేటగిరీలవాళ్లకు 20 మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించినట్టే

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపులు కల్పించింది. పరీక్ష ఫీజు నుంచి పరీక్ష పేపర్ల మూల్యాంకనం వరకు వీరికి పలు ప్రత్యేక మినహాయింపులు కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వీరిని 22 కేటగిరీలుగా విభజించింది. వైకల్యం తీవ్రతను బట్టి విద్యార్థులకు మినహాయింపులు వర్తిస్తాయి. 2022–23లో సాధారణ విద్యార్థులకు ఆరు పేపర్లలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు నాలుగు సబ్జెక్టుల్లో పరీక్ష రాస్తే సరిపోతుంది. ఒక లాంగ్వేజ్ పేపర్, మూడు గ్రూప్ సబ్జెక్టులలో పరీక్ష రాయాలి. కొన్ని కేటగిరీల విద్యార్థులకు ఒక్కో సబ్జెక్ట్‌లో 10 మార్కులు, కొన్ని కేటగిరీల వారికి ఒక్కో సబ్జెక్టులో 20 మార్కులు వస్తే ఉత్తీర్ణులైనట్టు పరిగణిస్తారు. ఈ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించనవసరం లేదు. అలాగే పరీక్ష సమయాన్ని బట్టి ఒక్కో గంటకు 20 నిమిషాల విరామం ఇస్తారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థులకు సైతం పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించారు.

ఈ వైకల్యం ఉన్నవారికే..

శారీరక వైకల్యం, కుష్టువ్యాధి, మెదడు పక్షవాతం, మరుగుజ్జుతనం, కండరాల బలహీనత, యాసిడ్ దాడి బాధితులు, అంధత్వం, వినికిడి లోపం, భాషా వైకల్యం, రాయడంలో, లెక్కలు చేయడంలో సమస్యలు, ఆటిజం, మానసిక అనారోగ్యం, దీర్ఘకాలిక నరాల సమస్యలు, పార్కిన్సన్ బాధితులు తదితర వైకల్యాలు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక మినహాయింపులు వర్తిస్తాయి.

కొరవడిన అవగాహన..

తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన లేకపోవడం వల్ల ప్రత్యేక అవసరాల విద్యార్థులు తమకు ప్రభుత్వం కల్పించిన అవకాశాలు పొందలేకపోతున్నారు. పరీక్షలకు నామినల్ రోల్స్ పంపే సమయంలోనే ప్రత్యేక అవసరాలు గల వారిని గుర్తించి వివరాలను ప్రధానోపాధ్యాయులు పదో తరగతి బోర్డుకు పంపాల్సి ఉంటుంది. పంపకపోతే వారిని సాధారణ విద్యార్థులుగానే పరిగణిస్తారు.

ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి..



ప్రత్యేక అవసరాల ఉన్న విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అవరోధాలు లేకుండా వచ్చేలా ఏర్పాట్లు చేయాలి. వాష్‌రూమ్, ఇతర అవసరాల కోసం తల్లిదండ్రులను అనుమతించాలి. స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బీఈడీ చేసిన ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించాలి. మూల్యాంకనం కూడా వారితోనే చేయిస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

– జె.కుమార్ మధు, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ (ఐఈఆర్‌పీ)

క్లుప్తంగా

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు


లొంగిపోయిన మావోయిస్టులకు నగదు సాయం అందిస్తున్న ఎస్పీ

ఎటపాక (అల్లూరి సీతారామరాజు జిల్లా): చింతూరు పోలీస్ సబ్‌డివిజన్ పరిధి ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎటపాక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్పీ సతీష్‌కుమార్ విలేకరులకు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కుంట మండలం బెజ్జి పంచాయతీ కుర్తీ గ్రామానికి చెందిన కొవ్వాసి పొజ్జె పీఎల్‌జీఏ బెటాలియన్‌లో రెండో ప్లాటూన్ బి సెక్షన్‌లో డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తోంది. ఈమె 2005 నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ పలు దాడి ఘటనల్లో పాల్గొంది. అలాగే మడివి శంకర్ అలియాస్ సోమిడాల్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా చింతగుప్ప పీఎస్ పరిధిలోని పడిమేరు గ్రామానికి చెందిన వాడు. 2013లో మావోయిస్టు పార్టీలో చేరి సౌత్‌బస్తర్ సీఎస్ఎం బదిలీ అయి కమాండర్‌కు గార్డ్‌గా పనిచేస్తున్నాడు. మడివి శంకర్ కూడా పలు దాడి ఘటనల్లో పాల్గొన్నాడు. వీరు చేసిన దాడుల్లో పెద్ద ఎత్తున పోలీసులు మృత్యువాత పడ్డారు. కాగా, వీరిద్దరూ మావోయిస్టు సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలో కలిసేందుకు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. వీరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు. తక్షణ సాయంగా కొంత నగదు అందజేశారు. సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌ధర్, ఓఎస్డీ కృష్ణకాంత్, చింతూరు ఏఎస్పీ మహేశ్వరరెడ్డి, ఎటపాక, చింతూరు సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

చిరంజీవి స్ఫూర్తిప్రదాత

- బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ వోవెన్




బంజారాహిల్స్ (హైదరాబాద్): బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్న మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ వోవెన్ పేర్కొన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో శని వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రక్తదానం చేస్తూ పలువురు ప్రాణాలు కాపాడుతున్న 1,500 మంది రక్తదాతలకు రూ.7 లక్షల విలువ చేసే బీమా కార్డులతోపాటు బ్లడ్ డోనర్స్ గుర్తింపు కార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న చిరంజీవి అందరి హృదయాల్లో ఎప్పటికీ చిరంజీవిగానే మిగిలిపోతారన్నారు. ప్రతిష్టాత్మకమైన 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ద ఇయర్'-2022 అవార్డును గెలుచుకున్న చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. బ్రిటన్ ప్రభుత్వంతో తెలుగు సినీ పరిశ్రమ గొప్ప సంబంధాలు నెలకొల్పేందుకు చిరంజీవితో కలిసి పనిచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించడం గొప్ప గౌరవమని, ఎంతోమంది రక్తదాతలకు ఇది మరింత స్ఫూర్తినిస్తుందని చిరంజీవి చెప్పారు. రక్తం దొరకక తన దూరపు బంధువు ఒకరు చనిపోయినప్పుడు పడ్డ ఆవేదన నుంచే బ్లడ్ బ్యాంకు ఆలోచన వచ్చిందని వివరించారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సీఈవో డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాలే వెన్నెముక

'వెనుకబడిన వర్గాల(బీసీల)ను సమాజానికి వెన్నెముకలా తీర్చిదిద్దడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం' అని 2019 ఫిబ్రవరి 17న ఏలూరులో నిర్వహించిన బీసీ గర్జనలో చెప్పిన మాటలను ఈ మూడున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్ ఆచరించి చూపారు. ఈ వర్గాల పిల్లల ఉన్నత చదువులకు అండగా నిలిచారు. వారి కుటుంబాలు పేదరికం నుంచి బయట పడేందుకు వినూత్న మార్గాల్లో కృషి చేశారు. ఫలితంగా బీసీలు అన్ని రంగాల్లో ప్రగతిపథం దిశగా వడివడిగా అడుగులు ముందుకు వేస్తున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే బీసీలకు అధికంగా మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్

- 25 మంది సభ్యులతో కూడిన మంత్రివర్గంలో ఏకంగా పది మంది బీసీలకు స్థానం
- విద్య, రెవెన్యూ, వైద్యారోగ్యం, పంచాయతీరాజ్–గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖలు అప్పగింత
- శాసనసభ స్పీకర్‌గా బీసీకే అవకాశం.. 8 రాజ్యసభ స్థానాల్లో నాలుగు బీసీలకే
- సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో పేదల ఖాతాల్లో రూ.1.77 లక్షల కోట్లు జమ
- ఇందులో రూ.85,915 కోట్లు బీసీ వర్గాల ప్రజలకే
- బీసీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం
- అడుగడుగునా ఆ వర్గాలను అవమానించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు
- ఇచ్చిన హామీల కంటే అధికంగా మేలు చేస్తున్న సీఎం వెంటే నడుస్తున్న బీసీలు
- స్థానిక, మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ఘన విజయాలే ఇందుకు నిదర్శనం
- కుప్పం టీడీపీ కోట కూలడానికీ ఇదే కారణం అంటున్న రాజకీయ విశ్లేషకులు



సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా చేయూత, రాజ్యాధికారంలో సింహ భాగం వాటా.. విద్యా దీవెన, వసతి దీవెనలతో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజల(బీసీ)ను సమాజానికి వెన్నెముకగా మార్చే దిశగా మూడున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నారని సామాజిక వేత్తలు ప్రశంసిస్తున్నారు. దేశంలో సామాజిక న్యాయం నినాదంతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు సైతం ఇవ్వని రీతిలో సీఎం వైఎస్ జగన్ రాజ్యాధికారంలో బీసీ వర్గాలకు సింహభాగం వాటా ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో మూడున్నరేళ్లలో రూ.1,77,585.51 కోట్లను పేదల ఖాతాల్లో జమ చేస్తే.. ఇందులో బీసీ వర్గాలకు చెందిన ప్రజలకు మాత్రమే రూ.85,915.06 కోట్లు ఇచ్చారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టి అమ్మ ఒడి, విద్యా కానుక ఇచ్చి పిల్లలను బడులకు పంపేలా చేస్తున్నారని గుర్తు చేస్తున్నారు. ఈ చర్యలన్నీ బీసీలను సమాజానికి వెన్నెముకగా మార్చడానికి బాటలు వేస్తాయని స్పష్టం చేస్తున్నారు. – సాక్షి, అమరావతి

పరిపాలనలో భాగస్వామ్యం సింహభాగం

1. ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి 17న ఏలూరులో వైఎస్సార్‌సీపీ బీసీ గర్జన నిర్వహించింది. ఈ సమావేశంలో తాము అధికారంలోకి వస్తే బీసీ వర్గాలకు చేసే మేలుపై బీసీ డిక్లరేషన్ రూపంలో వైఎస్ జగన్ విడుదల చేశారు. అధికారంలోకి వచ్చాక బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా ఆ వర్గాలకు ప్రయోజనం చేకూర్చారు.
2. 2019 ఎన్నికల్లో 50 శాతం ఓట్లు.. 151 శాసనసభ స్థానాలు.. 22 లోక్‌సభ స్థానాలతో వైఎస్సార్‌సీపీ చారిత్రక విజయాన్ని సాధించింది. 2019 మే 30న వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019 జూన్ 8న ఏర్పాటు చేసిన మంత్రివర్గాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 11న పునర్ వ్యవస్థీకరించారు. 25 మంది సభ్యులు ఉన్న మంత్రివర్గంలో ఏకంగా పది మంది బీసీలకు స్థానం కల్పించారు. ఆ వర్గానికి చెందిన బూడి ముత్యాలనాయుడును డిప్యూటీ సీఎంగా నియమించారు. విద్య, రెవెన్యూ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యం వంటి కీలక శాఖలను ఆ వర్గాల వారికే అప్పగించారు.
3. శాసనసభ స్పీకర్‌గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాంను నియమించారు. శాసనమండలిలో వైఎస్సార్‌సీపీకి 32 మంది సభ్యులు ఉంటే అందులో సింహభాగం బీసీలే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనిమిది రాజ్యసభ స్థానాలకు గాను, నలుగురు బీసీలను రాజ్యసభకు పంపారు.
4. స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంపై చంద్రబాబు టీడీపీ నేతలను హైకోర్టును ఆశ్రయించేలా పురిగొల్పారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో బీసీలకు రిజర్వేషన్ 24 శాతానికి తగ్గిపోయింది. రిజర్వేషన్లు తగ్గినా అంతకంటే ఎక్కువ మంది బీసీలకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చిన సీఎం.. దాన్ని ఆచరించి చూపి, పదవులు ఇచ్చారు.
5. పరిషత్ ఎన్నికల్లో 13 జిల్లా పరిషత్‌లను వైఎస్సార్‌సీపీ చేజిక్కించుకుంటే, అందులో తొమ్మిది జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవులను (70 శాతం) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కేటాయించారు. ఇందులో సింహభాగం బీసీలకే అవకాశం కల్పించారు.
6. మండల పరిషత్ ఎన్నికల్లో 648 మండలాలకు గాను వైఎస్సార్‌సీపీ 635 మండల పరిషత్ అధ్యక్ష పదవులను దక్కించుకుంది. ఇందులో 67 శాతం పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకే ఇచ్చారు. ఇందులో కూడా గరిష్ఠంగా బీసీలకే పదవులు దక్కాయి.
7. 13 కార్పొరేషన్‌లలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేస్తే.. ఏడు చోట్ల మేయర్ పదవులు బీసీలకు ఇచ్చారు. మొత్తంగా మేయర్ పదవుల్లో 92 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికే ఇచ్చారు. ఇందులో బీసీలకు సింహభాగం ఇచ్చారు.
8. 87 మున్సిపాలిటీల్లో 84 మున్సిపాలిటీలను వైఎస్సార్‌సీపీ చేజిక్కించుకుంటే.. వాటి చైర్‌పర్సన్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 73 శాతం ఇచ్చారు. ఇందులో బీసీలకు అధిక భాగం పదవులు ఇచ్చారు.

చట్టం చేసి మరీ నామినేటెడ్ పదవులు

- దేశ చరిత్రలో ఎక్కడా లేని రీతిలో రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ చేసేలా సీఎం వైఎస్ జగన్ ఏకంగా చట్టం తెచ్చారు.
- రాష్ట్రంలో 196 వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవుల్లో 76 అంటే 39 శాతం బీసీలకు ఇచ్చారు.
- వివిధ ప్రభుత్వ కార్పొరేషన్‌లలో 137 చైర్మన్ పదవుల్లో 53 బీసీలకు ఇచ్చారు. బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారు. 137 కార్పొరేషన్‌లకు సంబంధించి మొత్తం 484 డైరెక్టర్ పదవుల్లో 201 పదవులు బీసీలకు (42 శాతం) ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ వెంటే బీసీలు

టీడీపీకి బీసీలే వెన్నెముక.. బీసీలు లేనిదే టీడీపీ లేదంటూ హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఆ వర్గాల వారి ఓట్లతో అధికారంలోకి వచ్చాక బీసీలకే వెన్నుపోటు పొడిచారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు మంత్రివర్గంలో కేవలం బీసీ వర్గాల నుంచి ఆరుగురికే అవకాశం కల్పించారు. అదే సమయంలో 11 మంది ఓసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. 2014–19 మధ్య రాజ్యసభకు ఒక్క బీసీని కూడా చంద్రబాబు పంపలేదు. తమ హక్కులను పరిరక్షించాలని అడిగిన నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తరిస్తానని.. తమ సమస్యలు పరిష్కరించాలని అర్థించిన మత్స్యకారులను తాట తీస్తానంటూ బెదిరించారు. తమ ఓట్లతో అధికారంలోకి వచ్చి.. అడుగడుగునా తమ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన చంద్రబాబుపై బీసీలు ఆగ్రహంతో ఉన్నారని ఆ వర్గాల నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభలో ప్రైవేటు బిల్లును వైఎస్సార్‌సీపీ ప్రవేశపెట్టడం.. అధికారంలోకి వచ్చాక బీసీల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుండటంతో ఆ వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీ వెంటే నడుస్తున్నారని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. దీనికి నిదర్శనమే పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్.. తిరుపతి లోక్‌సభ, బద్వేలు, ఆత్మకూరు ఉప ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ చారిత్రక విజయాలు సాధించడమని చెబుతున్నారు. బీసీల జనాభా అధికంగా ఉన్న కుప్పం కోట కూలడానికి సైతం ఇదే కారణమని విశ్లేషిస్తున్నారు.

బీసీల వెనుకబాటుకు ప్రధాన కారకుడు బాబే

- బీసీలంతా తలెత్తుకు తిరిగేలా సీఎం జగన్ పాలన
- అన్నింటా బీసీలకు అండగా సీఎం
- మంత్రులు జోగి, చెల్లుబోయిన, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- జయహో బీసీ మహాసభపై వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం

సాక్షి, అమరావతి: బీసీల వెనుకబాటుకు ప్రధాన కారకుడు చంద్రబాబేనని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. తన స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చంద్రబాబు బీసీలను వాడుకుని వదిలేశారని ధ్వజమెత్తారు. బీసీలు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నారని నిప్పులు చెరిగారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించనున్న జయహో బీసీ మహాసభపై చర్చించడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి నేతృత్వంలో శనివారం సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు.. జోగి రమేష్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. వెనుకపడ్డ బీసీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు. పేదరికంతో ఉన్నత చదువులకు దూరమవుతున్నవారికి విద్య అనే ఆయుధాన్ని అందించారన్నారు. ఈ నెల 7న జయహో బీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. 84 వేలమంది బీసీలు ఒకే వేదికపైకి రాబోతున్నారని చెప్పారు. చంద్రబాబు ప్రవర్తన చూసి 'ఛీ.. మాకు ఇదేం ఖర్మ బాబూ' అని బీసీలంతా అనుకుంటున్నారని తెలిపారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం వైఎస్ జగన్‌కే సాధ్యమని చెప్పారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో వెనుకబాటుకు గురైన బీసీలను ముందు వరుసలో నిలబెట్టారన్నారు. ఏ రాష్ట్రంలో చేయని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలను బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. బీసీలంతా తలెత్తుకు తిరిగేలా జగన్ పాలన సాగుతోందన్నారు. దీంతో టీడీపీకి వెన్నులో వణుకుపుడుతోందన్నారు. బీసీలను చంద్రబాబు అన్నివిధాలా ముంచారని ధ్వజమెత్తారు. జయహో బీసీ సభలో తమ ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇంకా ఏం చేయబోతున్నామో కూడా చర్చిస్తామన్నారు.


తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో సమావేశమైన ఎంపీలు విజయసాయిరెడ్డి, కృష్ణయ్య, మంత్రులు జోగి రమేశ్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తదితరులు

వెనుకబడిన వర్గాలే వెన్నెముక:

- ఎంపీ ఆర్.కృష్ణయ్య

వెనుకబడిన వర్గాలే వెన్నెముక అనే నినాదంతో జయహో బీసీ సభను నిర్వహిస్తున్నామని ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మహాసభకు పంచాయతీ వార్డు సభ్యుల నుంచి ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్న బీసీలంతా హాజరవుతారన్నారు. 7వ తేదీన ఉదయం 10 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని తెలిపారు. 12 గంటలకు సీఎం జగన్ హాజరై ప్రసంగిస్తారన్నారు. ప్రభుత్వంలో, పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్క బీసీ ఈ సభకు రావాలని కోరారు. పార్టీలకతీతంగా బీసీ సోదరులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క రాజ్యసభలోనే వైఎస్సార్‌సీపీ నుంచి 50 శాతం మంది బీసీ సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో బీసీల రిజర్వేషన్ కోసం బిల్లు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. వేరే పార్టీలు అయితే ఇలా చేస్తే ఓట్లు ఎక్కడ పోతాయో అని ఆలోచిస్తాయని.. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భయపడలేదని కొనియాడారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా అత్యున్నత స్థానం కల్పించిన పార్టీ వైఎస్సార్‌సీపీయేనని తేల్చిచెప్పారు.

- నగదు ఉపసంహరణ, జమకు ఉపయోగించే ఏటీఎంల తరహాలోనే డెబిట్, క్రెడిట్ కార్డులతో బంగారం విత్‌డ్రా చేసుకునేందుకు వీలుగా దేశంలోనే తొలిసారిగా గోల్డ్ ఏటీఎం అందుబాటులోకి వచ్చింది. గోల్డ్ సిక్కా ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేటలోని అశోకా రఘుపతి చాంబర్స్‌లో గల ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటైన ఈ ఏటీఎంను శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు.





తెల్లారింది లేవండోయ్!

పగలంతా వేటాడి అలసిన పెలికాన్ పక్షులు సాయంత్రానికే చిటారు కొమ్మలకు చేరిపోయాయి. రాత్రివేళ రెక్కల్ని దరిచేర్చి.. చలి దుప్పట్లో దూరిపోయాయి. తూరుపు తెలవారుతుండగా లేలేత సూర్యకాంతిలో బద్ధకాన్ని ఇలా వదిలించుకున్నాయి. గుంటూరు జిల్లా ఉప్పలపాడు పక్షుల కేంద్రంలో మంచులో తడిసి ముద్దయిన వలస పక్షులు వేకువజామున ఇలా దర్శనమిచ్చాయి.
– వి. రూబెన్ బెసాలియేల్, సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.